జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 17 ఫిబ్రవరి 2025 | సంపుటి : 17 | సంచిక : 290 | పేజీలు : 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , పుష్య మాసము , దక్షిణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:42 AM , సూర్యాస్తమయం : 06:09 PM. దిన ఆనందాది యోగము : శుభ యోగము, ఫలితము: కార్య జయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## పోంజీ స్కామ్ కేసులో ఇద్దరి అరెస్ట్

పెట్టుబడుల పేరిట 6,979 మంది నుంచి రూ.1,700 కోట్లు వసూలు

ఫాల్కన్ క్యాపిటల్ ప్రొటెక్షన్ ఫోర్స్ సంస్థ కుంభకోణం

గత నెల 15న బోర్డు తిప్పేసిన సంస్థ

2

## నదీ జలాలను ఏపీ తన్నుకుపోతుంటే రేవంత్ సర్కారులో చలనం లేదు

ఏపీ రోజుకు 10 వేల క్యూసెక్కుల నీటిని తీసుకుపోతోందన్న కేటీఆర్

మూడు నెలలుగా తరలించుకుపోతోందని ఆరోపణ

కాంగ్రెస్ సర్కారు అడ్డుకోవడంలేదని ఆగ్రహం

2



## ఢిల్లీ కొత్త సీఎంపై నిరీక్షణకు తెర

- బీజేపీ లెజిస్లేటివ్ పార్టీ సమావేశం ఫిక్స్
- ఢిల్లీ కొత్త సీఎం ఖరారు నేడే!
- రేసులో ముందున్న యువనేత
- ఇప్పటికే చర్చోపచర్చలు సాగిస్తోన్న హైకమాండ్

2

### ఇప్పటి అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లేందుకు

# సుముఖంగా లేరు

- రాజకీయ నాయకులను గైడ్ చేసే విధానం అప్పట్లో ఉండేది
- ఇప్పుడు ఎందుకు అలా లేదో తెలియడం లేదు
- రాజకీయ నాయకులకు అవగాహన కల్పించే సెక్రటేరియట్ రూల్స్ ఉన్నాయి
- కొత్తగా సెలెక్ట్ అయిన కొందరు ఐపీఎస్‌లు తప్పుడు మార్గంలో నడుస్తున్నారు
- ఐఏఎస్, ఐపీఎస్‌లపై సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు



ప్రజా జ్యోతి హైదరాబాద్

రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఎం.గోపాలకృష్ణ రచించిన 'లైఫ్ ఆఫ్ కర్మయోగి' పుస్తకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఆరు దశాబ్దాల జ్ఞాపకాలను పుస్తక రూపంలో తీసుకుని రావడం బిగ్ టాస్క్ అన్నారు. కొత్తగా ఐఏఎస్‌గా వచ్చే వాళ్లకు గోపాలకృష్ణ పుస్తకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. చాలా మందికి కొంత మంది సీనియర్ ఐఏఎస్‌ల గురించి ఇప్పటికి తెలీదు.. శేషన్ ఐఏఎస్.. ఎన్నికల కమిషన్ ఉందని తట్టి లేపిన గొప్ప వ్యక్తి. రాజకీయ నాయకులను గైడ్ చేసే విధానం అప్పట్లో ఉండేది. ఇప్పుడు ఎందుకు అలా లేదో తెలియడం లేదు. రాజకీయ నాయకులకు అవగాహన కల్పించే సెక్రటేరియట్ రూల్స్ ఉన్నాయి. కొత్తగా సెలెక్ట్ అయిన కొందరు ఐపీఎస్‌లు తప్పుడు మార్గంలో నడుస్తున్నారు." అంటూ రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. "కొత్త ఐపీఎస్‌లు యూనిఫామ్ వేసుకొని సివిల్ పంచాయితీలు చూసుకోవడం దురదుష్టకరం. ఏసీ రూమ్ నుంచి - మిగతా2లో




## అలాంటి టెండర్లన్నీ రద్దు

రెండేళ్లయినా పనులు ప్రారంభించకపోతే?

కమిషనర్ ఉత్తర్వుతో ఇంజినీర్ల హడల్

జీహెచ్ఎంసీలో రెండేళ్లయినా ప్రారంభించని పనులు

కమిషనర్ తాజా ఉత్తర్వుతో ఇంజినీర్ల హడల్

ప్రజా జ్యోతి హైదరాబాద్

నిధులు పూర్తి స్థాయిలో సద్వినియోగం అయ్యేలా కమిషనర్ ఇలంబర్తి ఈ నెల 3న ఉత్తర్వులు జారీ చేశారు. ఈ విషయం ఇంజినీరింగ్ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఉత్తర్వు ప్రకారం టెండరు ప్రక్రియ పూర్తయిన రెండేళ్లకు కూడా మొదలుకాని పనులు వాటంతట అవే రద్దయిపోతాయి. ఇంజినీర్ల మద్దతుతో కొందరు గుత్తేదారులు ఏళ్ల తరబడి పనులు ప్రారంభించకుండా ఇబ్బంది పెడుతుంటారు. అలాంటి వారిపై ఈ నిర్ణయం చెంపపెట్టులాంటిది. కనీసం 80 శాతం ప్రజలకు చేరాలి : ప్రభుత్వం ఖర్చు పెడుతున్న - మిగతా2లో



## భారత్‌కు అమెరికా భారీ షాక్!

- భారత్‌తో పాటు ప్రపంచంలోని పలు దేశాలకు అందించే మిలియన్ డాలర్ల నిధుల్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటన
- అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియన్సీ శాఖ ప్రపంచ కుబేరుడు ఎలోన్ మస్క్ నిర్వహణలో ఉంది

2

### గుడ్డెద్దు చేనులో పడినట్లుగా

# కాంగ్రెస్ పాలన ఉంది

బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీపై కిషన్‌రెడ్డి షాకింగ్ కామెంట్స్

సీఎం రేవంత్ రెడ్డి మాటలతోనే పబ్బం గడుపుతున్నారు

బయ్యారం ఐరన్ ఓర్‌లో క్వాలిటీ లేదు

బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీపై తాము ఎలాంటి హామీ ఇవ్వలేదు




ప్రజా జ్యోతి హైదరాబాద్

ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ కులమేంటీ..? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తోందని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు ప్రభుత్వాలు ఒకేతాను ముక్కలని ఆరోపించారు. ఆదివారం వరంగల్‌లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పర్యటించారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. గుడ్డెద్దు చేనులో పడినట్లుగా కాంగ్రెస్ పాలన ఉందని ఆక్షేపించారు. సీఎం రేవంత్ రెడ్డి మాటలతోనే పబ్బం గడుపుతున్నారని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలో దయనీయ పరిస్థితి నెలకొందని అన్నారు. కులగణనకు బీజేపీ మద్దతు - మిగతా2లో

## రండి.. ఏపీలో పెట్టుబడులు పెట్టండి


మా సీఎం చంద్రబాబు నూతన పాలసీని తీసుకొచ్చారు

దేశ, విదేశ పారిశ్రామిక వేత్తలతో మంత్రి సవిత




ప్రజా జ్యోతి న్యూఢిల్లీ

ఢిల్లీలో జరుగుతున్న అంతర్జాతీయ భారత్ టెక్స్-2025 కార్యక్రమంలో పాల్గొనడానికి వెళ్లిన రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆదివారం పలువురు దేశ, విదేశ పారిశ్రామిక వేత్తలను కలిశారు. చేనేత వస్త్రాలకు మరింత మార్కెట్ సదుపాయం కల్పించాలన్న లక్ష్యంతో పాటు పెట్టుబడుల కోసం కేంద్ర ప్రభుత్వం భారత్ టెక్స్-2025 ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేసిన విషయం విధితమే. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భారత మండపంలో ప్రధాన నరేంద్ర మోడి పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సవిత పలువురు పారిశ్రామిక వేత్తలను కలిశారు. రాష్ట్రంలో చేనేత రంగ అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు తీసుకుంటున్న చర్యలు గురించి వివరించారు. ఇటీవలే నూతన టెక్స్ టైల్స్ - మిగతా2లో



## కూలిన బతుకులు!


- 42 మంది కార్మికులను చిదిమేసిన బంగారు గని
- ఆఫ్రికా దేశం మాలిలో దుర్ఘటన
- ఒక్కసారిగా విరిగిపడిన కొండచరియలు
- తప్పించుకునేలోపే మృత్యువాత పడిన కార్మికులు

2

### ప్రతి ఎన్నిక

# పరీక్షవంటిదే

- ఎమ్మెల్సీ ఎన్నికలపై సీఎం చంద్రబాబు సమీక్ష
- కూటమి నేతలకు ఏం చెప్పారంటే..
- కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించేలా కృషి చేయాలి
- 2024 అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన స్ట్రైక్ రేట్ రిపీట్ అవ్వాలి
- కూటమి అభ్యర్థులు విజయం సాధించేలా ప్రతిఒక్కరూ కష్టపడాలి



ప్రజా జ్యోతి అమరావతి:

ఫిబ్రవరి 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించేలా కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన స్ట్రైక్ రేట్ రిపీట్ అవ్వాలని కూటమి నేతలకు ముఖ్యమంత్రి సూచించారు. ప్రతి ఎన్నిక పరీక్షవంటిదేనని, కూటమి అభ్యర్థులు విజయం సాధించేలా ప్రతిఒక్కరూ కష్టపడాలని సూచించారు. 2024 ఎన్నికల్లో 93 శాతం స్ట్రైక్ రేట్‌తో కూటమిని రాష్ట్ర ప్రజలు గెలిపించారని, ఆ దిశగా ఇప్పుడూ ముందుకెళ్లాలని కోరారు. ఉమ్మడి గుంటూరు-కృష్ణా, ఉభయ గోదావరి జిల్లాల మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కూటమి నేతలతో సీఎం చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై నేతలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. "ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం కోసం మూడు పార్టీల అభ్యర్థులూ కలిసికట్టుగా పనిచేయాలి. క్షేత్రస్థాయిలో సమన్వయం చేసుకోవాలి. - మిగతా2లో

# అలాంటి టెండర్లన్నీ రద్దు

-మొదటిపేజీ తరువాయి
డబ్బులో కనీసం 80 శాతం ప్రజలకు చేరాలన్న లక్ష్యంతో సంస్కరణలు చేపట్టినట్లు కమిషనర్ ఇలంబర్తి చెబుతున్నారు. ఆయన ఆదేశాలతో విజిలెన్స్ అధికారులు ఇప్పటికే తనిఖీలు చేపడుతున్నారు.

**పరిశీలించాకే బిల్లుల ఆమోదం**
పనులు మూడో ఏడాదికి కూడా పూర్తవ్వకపోతే ఆ తర్వాతి బిల్లులు జోనల్ స్థాయి కమిటీ పరిశీలించాకే ఆమోదం పొందుతాయి. దానికి ముందు కమిటీలోని అధికారులు చేసిన పనులను తనిఖీ చేస్తారు. కమిటీకి అఖిల భారత సర్వీసు స్థాయి అధికారి ఛైర్మన్‌గా, ముఖ్య ఇంజినీరు కన్వీనరుగా, జోనల్ కమిషనర్లు, వేర్వేరు స్థాయిల్లోని ఇంజినీర్లు, ఇతర అధికారులు సభ్యులుగా ఉంటారు.

**కమిటీలతో ప్రయోజనం ఇలా**
జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న రోడ్లు, వరద కాలువల నిర్మాణం,




పూడిక తీత, పార్కుల నిర్వహణ పనుల్లో ఎక్కువ అవకతవకలు జరుగుతున్నాయి. 2017-18, 2018-19, 2019-20 సంవత్సరాల్లో జరిగిన ఆయా నిర్వహణ పనులకు సంబంధించిన బిల్లులు ఇప్పుడు ఆమోదానికి వచ్చాయి. ఆ బిల్లులు ఇప్పుడు రావడం ఏంటని కమిషనర్ ఇలంబర్తి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. దానిపై ప్రాథమిక విచారణ చేపట్టారు.

**విజిలెన్స్ విచారణకు ఆదేశం**
90 బిల్లులపై విజిలెన్స్ విచారణకు ఆదేశించారు. 2020-21, 2021-22, 2022-23 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన 538 బిల్లుల్లో సర్కిళ్ల వారీగా 10శాతాన్ని తనిఖీ చేయాలని స్పష్టం చేశారు. పని మొదలు పెట్టిన రోజు నుంచి ఏయే అధికారి వద్ద బిల్లులు ఎన్ని రోజులపాటు నిలిచాయి, పూర్తి వివరాలు ఫైనాన్స్ విభాగం జారీ చేసే ఈఆర్‌పీలో కనిపించేట్లు సాఫ్ట్‌వేర్‌లో మార్పు చేయించారు. తాజాగా మూడేళ్ల వరకు మొదలవని పనులను రద్దు చేయడం వంటి నిర్ణయాలతో కొత్త నిబంధనలను అమల్లోకి తీసుకొచ్చారు.

## భారీ స్కామ్.. కోట్లు కొట్టేసిన కేటుగాళ్లు.. వీళ్ల ప్లాన్ తెలిస్తే షాక్ అవుతారు..

నగరంలో మరో భారీ స్కామ్ వెలుగు చూసింది. ఫాల్కన్ ఇన్వాయిస్ డిస్కౌంటింగ్ పేరుతో కేటుగాళ్లు భారీ మోసానికి తెరతీశారు. అమాయకులకు అధిక లాభాలు ఆశ చూపి ఏకంగా రూ.850 కోట్లు కొట్టేశారు. హైదరాబాద్‌లో క్యాపిటల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో 2021లో కొంతమంది కంపెనీ పెట్టారు. చిన్న తరహా పెట్టుబడుల పేరుతో పోంజి స్కీమ్ ను తీసుకువచ్చారు. ఏజెంట్లను నియమించుకుని అమాయకులకు వల పన్నారు. తక్కువ మొత్తంలో పెట్టుబడి పెడితే ఎక్కువ లాభాలు వస్తాయంటూ నమ్మించారు. ప్రముఖ కంపెనీలతో సంబంధాలు ఉన్నాయంటూ ప్రజలను బురిడీ కొట్టించారు. మొబైల్ అప్లికేషన్ ప్రారంభించి వసూళ్లకు పాల్పడ్డారు. కేవలం 45 నుంచి 180 రోజుల్లోనే 11 నుంచి 22 శాతం రిటన్స్ వస్తాయని చెప్పడంతో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టారు. వారి మాటలు నమ్మిన 6,979 మంది ఏకంగా రూ.1,700 కోట్ల డిపాజిట్లు చేశారు. ఒక్కొక్కరి వద్ద రూ.25 వేల నుంచి రూ.9 లక్షల వరకూ పెట్టుబడుల పేరుతో వసూలు చేశారు కేటుగాళ్లు. అందినకాడికి దోచుకున్న తర్వాత ఈ ఏడాది జనవరి 15 క్యాపిటల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ బోర్డు తిప్పేసింది. దీంతో బాధితులంతా సైబరాబాద్ పోలీసులను ఆశ్రయించారు. తమ నగదును ఎలాగైనా తిరిగి ఇప్పించాలని వేడుకున్నారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సంస్థ వైస్ ప్రెసిడెండ్ పవన్ కుమార్ ఓదెల, డైరెక్టర్ కావ్య నల్లూరిని అరెస్ట్ చేశారు. పట్టుపడిన ఇద్దరూ అమర్ దీప్ కుమార్, అర్యాన్ సింగ్, యుగంధర్ సింగ్ అనే ప్రధాన నిందితులతో కలిసి వసూళ్లకు పాల్పడినట్లు విచారణలో గుర్తించారు. వీరంతా సేకరించిన రూ.1,700 కోట్లలో రూ.850 కోట్లు తిరిగి చెల్లించారని, మిగతా రూ.850 కోట్లకు కుచ్చుటోపీ పెట్టారని వెల్లడించారు. ఆ నగదును 14 షెల్ కంపెనీలకు దారి మళ్లించారని తెలిపారు.

## కిషన్‌రెడ్డితో కాంగ్రెస్ ఎమ్మెల్యే భేటీ..అందుకేనా..!

**హన్మకొండజిల్లా:** తెలంగాణ రాజకీయల్లో కీలక పరిణామం? చోటు చేసుకుంది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కాంగ్రెస్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి కలిశారు. కిషన్‌రెడ్డి ఆదివారం(ఫిబ్రవరి16) హన్మకొండ పర్యటనకు వచ్చినపుడు ఎమ్మెల్యే ఆయనను కలిసి చర్చించడంతో పాటు అభివృద్ధి పనులపై వినతి పత్రం సమర్పించారు.ల వేయిస్తంభాల గుడిని అభివృద్ధి చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని, కుడా ఆధ్వర్యంలో చేపట్టే పనులకు అనుమతులు, నిధులు కేటాయించాలని కిషన్‌రెడ్డిని ఎమ్మెల్యే కోరారు. ఎలాంటి రాజకీయ బేషమ్యాలకు పోకుండా హన్మకొండ అభివృద్దే తన ధ్యేయం అని ఎమ్మెల్యే చెప్పారు. అభివృద్ధి కోసమే కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని కలిశానని ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి చెప్పారు. తెలంగాణ రాజకీయాల్లో ఇది కొత్త ఒరవడిని సృష్టిస్తుందన్నారు.

## ఇప్పటి అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లేందుకు సుముఖంగా లేరు.



-మొదటిపేజీ తరువాయి
బయటికి రావడానికి ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు ఇష్టపడటం లేదు. జనంలోకి రండి అంటే రావడం లేదు. అధికారుల ఆలోచన విధానంంలో మార్పు రావాలి. నిబద్ధత ఉన్న ఆఫీసర్లు ఎక్కడ ఉన్నా పోస్టింగ్‌లు వస్తాయి" అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## గుడ్డెద్దు చేనులో పడినట్లుగా కాంగ్రెస్ పాలన ఉంది

-మొదటిపేజీ తరువాయి
ఇస్తుందని స్పష్టం చేశారు. 42శాతం రిజర్వేషన్లపై మొదట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులసంఘాలతో చర్చించాలని డిమాండ్ చేశారు. అప్పుడు తమ నిర్ణయం చెబుతామని కిషన్‌రెడ్డి అన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. బయ్యారం ఐరన్ ఓర్‌లో క్వాలిటీ లేదని చెప్పారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరిపై తాము ఎలాంటి హామీ ఇవ్వలేదని అన్నారు. రేవంత్ ప్రభుత్వం వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికి ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి లేని విషయాలను కల్పించుకుని మాట్లాడుతున్నారని విమర్శించారు. వారానికి ఒకసారి ఢిల్లీకి వెళ్లి సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పెద్దల దగ్గర హాజరువేయించుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై ఇష్టం వచ్చినట్లుగా రేవంత్‌రెడ్డి మాట్లాడితే.. చూస్తు ఊరుకోమని హెచ్చరించారు. రేవంత్ దృష్టి మరల్చినంత మాత్రాన ఇచ్చిన హామీలను తెలంగాణ ప్రజలు మరచిపోరని కిషన్‌రెడ్డి చెప్పారు.

**రేవంత్ ప్రభుత్వంపై వ్యతిరేకత..**
కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రజల్లో తిరగలేని పరిస్థితి రాబోతోందని కిషన్‌రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు వ్యతిరేకంగా ఉన్నారని చెప్పారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఇలాగే వ్యతిరేకత వచ్చిందని.. అందుకే కాంగ్రెస్ విజయం సాధించిందని తెలిపారు. ఇప్పుడు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను విస్మరించిందని మండిపడ్డారు. అన్నివర్గాల ప్రజలు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఉన్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు పదేళ్లు పట్టింది కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అతి తక్కువ సమయంలోనే వ్యతిరేకత మూటగట్టుకుందని చెప్పుకొచ్చారు. నాడు ప్రతిపక్షమే ఉండకూడదని కేసీఆర్ భావించారని అన్నారు. ఏకంగా లెజిస్లేటివ్ కౌన్సిల్ మూలాన్నే దెబ్బతీశారని కిషన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కూలిన బతుకులు!

ఓ బంగారు గని కుప్పకూలిన ఘటన ఆఫ్రికా దేశం మాలిలో చోటుచేసుకుంది. ఈ దుర్ఘటనలో 42 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. మాలి దేశంలోని తూర్పు ప్రాంతంలో ఉన్న ఈ గని కొందరు చైనా జాతీయులు నిర్వహణలో ఉంది. ఒక్కసారిగా కొండచరియలు విరిగిపడడంతో కార్మికులు తప్పించుకోలేకపోయారు. కొన్ని రోజుల వ్యవధిలోనే మాలి దేశంలో జరిగిన రెండో ప్రమాదం ఇది. గత నెల 29న కౌలికోరో ప్రాంతంలో ఉన్న ఓ బంగారు గని కూలిపోయిన ఘటనలోనూ ప్రాణనష్టం జరిగింది.
మాలి దేశం ఆఫ్రికాలోని మూడో అతి పెద్ద బంగారం ఉత్పత్తిదారుగా ఉంది. ఇక్కడి జనాభాలో 10 శాతం కంటే ఎక్కువమంది గనులపై ఆధారపడి మనుగడ సాగిస్తున్నారు. గతేడాది కూడా మాలిలో ఓ బంగారు గని కుప్పకూలి 70 మంది మృత్యువాతపడ్డారు. ఇక్కడి గనుల్లో చాలా వరకు అనుమతులు లేనివే ఉంటాయని తెలుస్తోంది.

## మహాకుంభమేళాపై లాలూ ప్రసాద్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ:** మహాకుంభమేళాపై ఆర్జేడీ అధినేత లాలూప్రసాద్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 'మహాకుంభమేళాకు అసలేమైనా అర్థం..పర్థం ఉందా..?అది ఓ అర్థం లేని వ్యవహారం' అని లాలూ అన్నారు. న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌లో జరిగిన తొక్కిసలాటలో 18 మంది దుర్మరణం చెందడం దురదృష్టకరమని వ్యాఖ్యానించే సందర్భంలో లాలూ మహా కుంభమేళాపై ఈ వ్యాఖ్యలు చేశారు. రైల్వేశాఖ విఫలమవడం వల్లే న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాట జరిగిందన్నారు. రైల్వే మంత్రి దీనికి పూర్తిగా బాధ్యత వహించాల్సిం దేనన్నారు.అయితే మహాకుంభమేళాపై లాలూ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ నేతలు విరుచుకుపడుతున్నారు. ఈ వ్యాఖ్యలు హిందువులపై ఆర్జేడీ వైఖరిని స్పష్టం చేస్తున్నాయని బీహార్ బీజేపీ చీఫ్ మనోజ్‌శర్మ అన్నారు. బిహార్ ఎన్నికలు వస్తున్న వేళ ఓ వర్గం వారిని బుజ్జగించేందుకే లాలూ మహాకుంభమేళాను టార్గెట్ చేశారని శర్మ మండిపడ్డారు.


## ఢిల్లీ కొత్త సీఎంపై నిరీక్షణకు తెర

న్యూఢిల్లీ:ఢిల్లీ కొత్త సీఎం ఎవరన్నదానిపై సస్పెన్స్‌కు తెరపడనుంది. సీఎం పేరును సోమవారం(ఫిబ్రవరి17) జరిగే బీజేపీ కీలక నేతల భేటీలో ఖరారు చేయనున్నట్లు తెలుస్తోంది. ఢిల్లీ సీఎంగా ఎవరిని నిర్ణయించాలన్నదానిపై బీజేపీ హైకమాండ్ ఇప్పటికే చర్చోపచర్చలు సాగిస్తోంది. దీనిపై పార్టీ ఇప్పటికే ఓ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. అయితే సీఎం ఎవరన్నది బయటికి పొక్కకుండా బీజేపీ నేతలు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.ఈ విషయంపై ఎవరూ నోరు విప్పకుండా అధిష్టానం స్పష్టమైన ఆదేశాలిచ్చినట్లు చెబుతున్నారు.ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కేజ్రీవాల్‌పై విజయం సాధించిన పర్వేష్‌వర్మకే ఢిల్లీ సీఎంగా ఎక్కువ అవకాశాలున్నాయన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. పర్వేష్‌వర్మతో పాటు ఢిల్లీ మాజీ ప్రతిపక్షనేత విజేందర్‌గుప్తా, ఢిల్లీ బీజేపీ మాజీ చీఫ్ సతీష్ ఉపాధ్యాయ,ఢిల్లీ బీజేపీ జనరల్ సెక్రటరీ ఆశిష్ సూద్,ఆర్ఎస్ఎస్ నేత జితేంద్ర మహాజన్ పేర్లు సీఎం రేసులో పరిశీలనలో ఉన్నాయి. కాగా, ఫిబ్రవరి 5న జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్‌ఆద్మీపార్టీపై బీజేపీ విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ గెలుపుతో 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో బీజేపీ అధికారం చేపట్టనుంది. కాగా, ఢిల్లీ సీఎం ఎవరనే సస్పెన్స్‌కు మరో 2-3 రోజుల్లో తెరపడే అవకాశం ఉందని బీజేపీ ఎంపీ యోగేంద్ర చందోలియా శనివారంనాడు తెలిపారు. ఒకటి రెండ్రోజుల్లో కీలకమైన పార్లమెంటరీ సమావేశం జరుగుతుందని, అనంతరం దీనిపై స్పష్టత వస్తుందని తెలిపారు. దాదాపు 27 ఏళ్ల నిరీక్షణకు తెరపడి ఫిబ్రవరి 5న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయకేతనం ఎగురవేసింది. 70 అసెంబ్లీ స్థానాల్లో 48 స్థానాలను బీజేపీ గెలుచుకోగా, గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో తిరుగులేని హవా సాగించిన ఆమ్ ఆద్మీ పార్టీ కేవలం 22 స్థానాలకే పరిమితమైంది. ఆ పార్టీ ఛీఫ్ అరవింద్ కేజ్రీవాల్‌తో పాటు పలువురు కీలక నేతలు ఓటమి చవిచూడగా, మాజీ ముఖ్యమంత్రి అతిషి మాత్రం తన సీటును నిలబెట్టుకున్నారు.

## బెంగళూరులో దారుణం.. టోల్‌గేట్ వద్ద అరాచకం!

**బెంగళూరు:** కర్ణాటకలోని బెంగళూరులో దారుణ ఘటన చోటుచేసుకుంది. టోల్‌గేట్ వద్ద ఓ వ్యక్తిని కారు కొంత దూరం లాకెళ్లి పడేశారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇక, ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు పోలీసులు తెలిపారు. వివరాల ప్రకారం.. కర్ణాటకలోని నెలమంగళలో షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. టోల్‌బూత్ వద్ద ఇద్దరు వ్యక్తుల మధ్య వాగ్వాదం జరిగింది. టోల్‌గేట్ వద్ద ఓ కారును మరో కారు ఓవర్ టేక్ చేయడంతో సదరు కారులో? వ్యక్తి.. ముందుకు వచ్చి కారులో ఉన్న వ్యక్తిని ప్రశ్నించారు. దీంతో, టోల్‌బూత్‌లో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. ఈ నేపథ్యంలో ముందు కారులో డ్రైవింగ్ చేస్తున్న వ్యక్తి ఆవేశంతో రగిలిపోయాడు. ఈ క్రమంలోనే కారు స్టార్ చేసి.. వాగ్వాదానికి దిగిన వ్యక్తి కాలర్ పట్టుకుని కారును ముందుకు నడిపాడు. ఆ తర్వాత కారు ఆ వ్యక్తిని దాదాపు 50 మీటర్ల దూరం కారు ఈడ్చుకెళ్లింది. కొంత దూరం వెళ్లాక అతడిని వదిలిపెట్టడంతో ఆయన కిందపడిపోయాడు. కారు డ్రైవర్ మాత్రం ఆగకుండా వెళ్లిపోయాడు. ఇక, దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు.

## భారత్‌కు అమెరికా భారీ షాక్!



భారత ప్రధాని నరేంద్రమోదీ అమెరికా పర్యటన అలా ముగించి ఇలా వచ్చారో లేదో.. భారత్‌కు ట్రంప్ భారీ షాకిచ్చారు. భారత్, బంగ్లాదేశ్‌తో పాటు ప్రపంచంలోని పలు దేశాలకు అందించే మిలియన్ డాలర్ల నిధుల్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ శాఖ బాధ్యతలను ప్రపంచ కుబేరుడు ఎలోన్ మస్క్ నిర్వహిస్తున్నారు. ఎలోన్ మస్క్ సూచన మేరకు ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రధాని మోదీ గతవారం అమెరికాలో పర్యటించారు. పర్యటన సమయంలో ఇద్దరు నేతలు అమెరికా-భారత్ సంబంధాలను బలోపేతం చేసేలా ముఖ్యమైన ప్రకటనలు చేశారు. ఈ తరుణంలో ట్రంప్ నేతృత్వంలోని ప్రభుత్వం భారత్‌లో ఓటర్ల సంఖ్యను పెంచడానికి కేటాయించే 21 మిలియన్ల డాలర్లను, బంగ్లాదేశ్ రాజకీయాల్ని బలోపేతం చేసేందుకు ఉద్దేశించిన 29 మిలియన్ల డాలర్ల మొత్తాన్ని తగ్గించాలని అమెరికా నిర్ణయించినట్లు ఎలోన్ మస్క్ ప్రభుత్వ సామర్థ్య విభాగం డోజ్ ఆదివారం ప్రకటించింది. ఇదే విషయాన్ని డోజ్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేసింది. కాగా, డొనాల్డ్ ట్రంప్‌ని ప్రధాని మోదీని కలిసిన కొద్ది రోజులకే ఈ ప్రకటన రావడం గమనార్హం. మరోవైపు బంగ్లాదేశ్‌లో, రాజకీయ స్థిరత్వాన్ని పెంపొందించడానికి, ప్రజాస్వామ్య పాలనను మెరుగుపరచడానికి రూపొందించిన కార్యక్రమంలో భాగంగా అమెరికా ఆదేశానికి 29 మిలియన్ డాలర్లను కేటాయిస్తుండేది. తాజాగా ఆ నిధుల కేటాయింపుల్ని ట్రంప్ ప్రభుత్వం రద్దు చేసింది. హింసాత్మక నిరసనల మధ్య షేక్ హసీనా నేతృత్వంలోని ప్రభుత్వాన్ని సైన్యం గద్దె దించడంతో దేశం రాజకీయ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. హసీనా భారత్‌కు వచ్చిన తర్వాత మొహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం ఇప్పుడు దేశాన్ని పాలిస్తున్నప్పటికీ, రాజకీయ అస్థిరత కొనసాగుతోంది. అమెరికా ప్రభుత్వం తన విదేశాంగ విధాన వ్యూహాల్లో భాగంగా వివిధ దేశాలలో ప్రజాస్వామ్యం, పాలన కార్యక్రమాలకు తరచుగా నిధులు సమకూరుస్తుంది. అలా భారత్‌లో ఓటింగ్ శాతం పెరగడానికి డబ్బు ఖర్చు చేస్తుంది. తద్వారా ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకుం టుంది. భారత్‌లాంటి ప్రజాస్వామ్య దేశాల్ని ప్రోత్సహించడం ద్వారా చైనా వంటి దేశాల ప్రభావాన్ని ఎదుర్కొనే అవకాశం ఉంటుంది.

## రండి.. ఏపీలో పెట్టుబడులు పెట్టండి

-మొదటిపేజీ తరువాయి
పాలసీని తీసుకొచ్చినట్లు వివరించారు. పెట్టుబడులు పెట్టడానికి ఏపీ అనువైన ప్రాంతమని, పరిశ్రమల స్థాపనకు తక్షణ అనుమతులు, రాయితీలు ఇవ్వడంతో పాటు భూ కేటాయింపులు, ఇతర మౌలిక వసతుల కల్పనకు చంద్రబాబు ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. రాష్ట్రంలో చేనేత రంగంలో పెట్టుబడులకు ముందుకు రావాలని పారిశ్రామిక వేత్తలకు మంత్రి ఆహ్వానించారు. ఏపీలో టెక్స్ టైల్స్ రంగానికి అవసరమైన నైపుణ్యంతో కూడిన మానవ వనరులు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రపంచంలోనే మేలైన పట్టు, చేనేత వస్త్రాలు తమ రాష్ట్రంలో ఉత్పత్తవుతున్నాయన్నారు. చేనేత వస్త్రాల ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పనలో భాగంగా రాష్ట్రంతో పాటు దేశంలోని పలు నగరాల్లో చేనేత ఎగ్జిబిషన్లు, ఎక్స్ పో లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేతన్నలకు ఆర్థిక భరోసా కలిగిస్తూ...వారికి 365 రోజుల పని కల్పించే లక్ష్యంతో టెక్స్ టైల్స్ పార్కులు, వీవర్ శాలలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. నూలు కొనుగోలుపై 15 శాతం మేర రాయితీ అందిస్తున్నామన్నారు. ప్రజల్లో చేనేత వస్త్రాల వినియోగంపై పెరుగుతున్న మక్కువను దృష్టిలో పెట్టుకుని ఈ కామర్స్ ద్వారా విక్రయాలు ప్రారంభించామన్నారు. అమెజాన్, మింత్రా, ఫ్లికార్ట్, జియో మార్ట్ వంటి ఏడు ఆన్ లైన్ ప్లాట్ ఫారమ్ ల్లో 20 ఆప్కో షో రూమ్ ల ద్వారా చేనేత వస్త్రాలను నేరుగా కస్టమర్ల ఇళ్లకే డోర్ డెలివరీ చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. చేనేత సహకార సంఘాలు చెల్లిస్తున్న జీఎస్టీ రీయింబర్స్ మెంట్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. చేనేత కార్మికులకు 200 యూనిట్ల, మర మగ్గాల కార్మికులకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్తు ఇవ్వనున్నామన్నారు. నేతన్నలకు 90 శాతం సబ్సిడీతో ఆధునిక పరికరాలు, యంత్రాలు అందజేయబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సవిత వెంట రాష్ట్ర చేనేత,జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, ఆప్కో ఎండీ పావనమూర్తి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి ఎన్నిక పరీక్షవంటిదే

-మొదటిపేజీ తరువాయి
ఓటర్లను చైతన్యపరచాలి. 2024 ఎన్నికల్లో 93 శాతం స్ట్రైక్ రేట్‌తో కూటమికి ప్రజలు తీర్పునిచ్చారు. అలాంటి గెలుపు కోసం కృషి చేయాలి. ఎమ్మెల్సీ ఎన్నికలకు ఇంకా 10 రోజులు మాత్రమే సమయం ఉంది. మూడు పార్టీల నేతలు నిత్యం సమన్వయంతో ఉండాలి. నేతలు కూటమి ధర్మాన్ని పాటిస్తూ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించకుండా విజయం కోసం పని చేయాలి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వచ్చే మెజారిటీ సార్వత్రిక ఎన్నికల్లో వచ్చిన దాని కంటే మెరుగ్గా ఉండాలి. ఆంధ్రప్రదేశ్ ప్రజలు మనకు పట్టం కట్టారు. వారి నమ్మకాన్ని నిలబెట్టేందుకు ప్రతిరోజూ పని చేస్తున్నాం. వ్యవస్థలను గాడిలో పెట్టి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించాం. పాలనలో స్పష్టమైన మార్పు తీసుకొచ్చాం. బ్రాండ్ ఏపీతో పెట్టుబడులు సాధించి యువతకు ఉద్యోగాలు కల్పించే ప్రయత్నం చేస్తున్నాం. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పెట్టుబడిదారుల్లో నమ్మకం కల్పించాం. దాదాపు రూ.7 లక్షల కోట్ల పెట్టుబడులకు పైగా ఒప్పందాలు కుదుర్చుకున్నాం. దీని ద్వారా 4 లక్షలకు పైగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా రాష్ట్రమంతటా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నాం. ప్రతి నెలా 64 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్నాం. 16,347 టీచర్ పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వబోతున్నాం. గత ప్రభుత్వం విద్యార్థులకు బకాయిపెట్టిన ఫీజురీయింబర్స్‌మెంట్‌లో రూ.780 కోట్లు చెల్లించాం. ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రతినెలా ఒకటో తేదీనే డబ్బులు చెల్లిస్తున్నాం. విద్యావంతులైన మహిళలకు వర్క్ ఫ్రమ్ హోమ్ ద్వారా ఆదాయ మార్గాల కల్పనకు ఆలోచనలు చేస్తున్నాం. ఇవన్నీ 8 నెలల్లోనే కూటమి ప్రభుత్వం చేపట్టింది. చేసిన మంచి కార్యక్రమాలు, అభివృద్ధిని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత కూటమి నేతలపై ఉందని" చెప్పారు.

## ప్రయాగ్ రాజ్‌కు మంత్రి నారా లోకేశ్.. షెడ్యూల్ ఇదే..

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ ఉత్తర్ ప్రదేశ్ లో పర్యటించనున్నారు. రేపు (సోమవారం) మహాకుంభమేళాకు మంత్రి లోకేశ్ వెళ్లనున్నారు. ఈ మేరకు షెడ్యూల్ ఖరారు అయ్యింది. సోమవారం ఉదయం ఏడు గంటలకు హైదరాబాద్ బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి ప్రయాగ్ రాజ్‌కు మంత్రి లోకేశ్ చేరుకుంటారు. అనంతరం రోడ్డుమార్గాన పవిత్ర సంగమం వద్ద వెళ్లనున్నారు. అక్కడ కుంభమేళాలో పాల్గొన్ని మంత్రి లోకేశ్ పుణ్యస్నానాలు ఆచరించనున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం మధ్యాహ్నం మూడు గంటలకు ప్రయాగ్ రాజ్ విమానాశ్రయం నుంచి వారణాసికి బయలుదేరుతారు. వారణాసి చేరుకున్న తర్వాత అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం తిరిగి రాత్రి 8 గంటలకు వారణాసి నుంచి విజయవాడకు విమానంలో బయలుదేరుతారు. గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్న తర్వాత రోడ్డుమార్గాన ఉండవల్లి నివాసానికి చేరుకుంటారు.

## వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజబాబు మృతిపై వైఎస్ జగన్ దిగ్భ్రాంతి

**తాడేపల్లి:** ద్వారకాతిరుమల మండలంలోని సీహెచ్ పోతేపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెలికాని రాజమోహన్‌రావు(రాజబాబు) మృతిపై ఆ పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు, సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన నాయకుడిని కోల్పోవడం బాధాకరమన్నారు. రాజబాబు మరణం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా రాజబాబుతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. రాజబాబు శనివారం రాత్రి మృతి చెందారు. ఇటీవల బాత్‌రూమ్‌లో కాలుజారి పడిపోవడంతో ఆయన ఎడమ కాలికి తీవ్ర గాయమైంది. కొద్దిరోజుల పాటు లక్ష్మీపురంలోని విర్డ్ ఆస్పత్రిలో చికిత్స పొందిన ఆయన, శస్త్రచికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని సిటీ న్యూరో ఆస్పత్రిలో చేరారు. అక్కడ వైద్యులు వారం రోజుల క్రితం ఆయన కాలికి శస్త్రచికిత్స చేశారు. ఈ నెల 12న ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అవ్వాల్సి ఉండగా, అదే రోజు ఉదయం 11.30 గంటల సమయంలో ఆయనకు బ్రెయిన్ స్ట్రోక్ వచ్చింది. అప్పటి నుంచి వైద్యులు ఆయనకు వెంటిలేటర్ సాయంతో వైద్యం చేస్తూ వచ్చారు. పరిస్థితి విషమించడంతో తుదిశ్వాస విడిచారు. రాజబాబు మృతి చెందడంతో మండలంలోని పార్టీ శ్రేణులు, ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## కేసీఆర్ పాలనలోనే ఆర్థిక వ్యవస్థ కొల్లగొట్టారు

సిద్దిపేట జిల్లా: పార్లమెంటు ఎన్నికల్లో మూడో సారి నరేంద్ర మోదీకి ప్రజలు అధికారం కట్టబెట్టారని, ప్రతిపక్షాల తీరు పార్లమెంటూ విచిత్రంగా ఉందని ప్రజానీకం అంతా ఒకటే భావనతో అన్నారని మల్కాజ్ గిరి బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. ఆదివారం సిద్దిపేట జిల్లా, గజ్వేల్ పట్టణంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. దేశం సుభిక్షంగా ఉండాలన్నా, ఆర్థికంగా, బలంగా ఉండాలన్నా, ప్రపంచంలో దేశం సగౌరవంగా ఉండాలంటే మోదీ ప్రధానిగా ఉండాలనేది ప్రజలకు తెలుసునని అన్నారు. ఇటీవల జరిగిన తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ కు 44 శాతం వస్తే.. బీజేపీకి 30 శాతం ఓట్లు వచ్చాయన్నారు. ఇప్పుడు తెలంగాణలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజలు మోదీని ఆశీర్వదించే విధంగా కనిపిస్తోందని ఈటల రాజేందర్ అన్నారు. ఉపాధ్యాయులకు అండగా కొట్లాడిన పార్టీ బీజేపీ అని, టీచర్ల విషయంలో, మధ్యతరగతి వారి విషయంలో బీజేపీ కృషిచేసిందని పేర్కొన్నారు. నిరుద్యోగ సమస్య దేశంలో నే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా తాండవిస్తోందని, ప్రపంచం లో 11 వ ఆర్థిక వ్యవస్థలో ఉన్న భారత్ మోదీ కృషితో 5 వ స్థానానికి వచ్చిందన్నారు. నిరుద్యోగ సమస్యను సంపూర్ణంగా నిర్మూలించే విధంగా బీజేపీ ప్రభుత్వం బడ్జెట్‌లో రూ. 4 లక్షల కోట్లు పెట్టిందన్నారు. కేంద్ర ప్రభుత్వ పరంగా నిరుద్యోగ యువతకు మేలు జరుగుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రపంచాన్నే శాసించే అమెరికా అధ్యక్షుడు, అమెరికాలో మోదీని సన్మానించిన విషయం చూసామన్నారు. కేసీఆర్ పాలనను ప్రజలు అసాహ్యించుకోడానికి 9 సంవత్సరాలు పడితే.. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రజలు అసాహ్యించుకోడానికి 9 నెలలు పట్టిందన్నారు.

**కేసీఆర్ పాలనలోనే ఆర్థిక వ్యవస్థ కొల్లగొట్టారు.**
కేసీఆర్ పాలనలోనే ఆర్థిక వ్యవస్థ కొల్లగొట్టారని, కాంగ్రెస్ పార్టీని కానీ కేసీఆర్‌ను కానీ ప్రజలు నమ్మే విధంగా లేరని ఈటల రాజేందర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే బీఆర్ఎస్ అభివృద్ధి చేసిందని, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసింది కేసీఆర్ అని ఆయన

## నేడుకేసీఆర్ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం




**బోథ్, ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి) :** బి ఆర్ ఎస్ అధినేత తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన సందర్భంగా నేరడిగొండ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నివాసం వద్ద సోమవారం రక్తదాన శిబిరం నిర్వహించ నున్నట్లు ఆదివారం ఒక ప్రకటనలో బిఆర్ఎస్ శ్రేణులు పేర్కొన్నాయి. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ శ్రేణులు మాట్లాడుతూ ఈ రక్త దాన శిబిరంలో నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రాణదాతలు కావాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత స్వచ్ఛందంగా తరలి రావాలని కోరారు. అలాగే అన్ని దానాల కెల్లా రక్తదానం చాలా గొప్పదని తెలిపారు. రండి తరలి రండి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని, ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ





**బోథ్, ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి) :** సోనాల మండలంలోని సాకేర గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మీరాబాయి ఇటీవల మృతి చెందారు. దీంతో విషయం తెలుసుకున్న అదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ ఆదివారం సాకేర గ్రామంలోని మృతురాలి కుటుంబ సభ్యులను పలకరించి పరామర్శించారు. ఈ క్రమంలో మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అలాగే ధైర్యంగా ఉండాలని భరోసని చ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోరే రవీందర్, మాజీ ఎంపీటీసీ మిట్కరి రాజేశ్వర్, బిజెపి సీనియర్ నాయకులు జాదవ్ గోపాల్ , జాదవ్ రామారావు, బాశెట్టి రమేష్, కసిరి చిన్న పోతన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 16(ప్రజాజ్యోతి) :** వాసవి క్లబ్ తాండూరు ఆధ్వర్యంలో ఆదివారము రోజు కాగజ్ నగర్ లో గల శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి సారె పోయడం జరిగినది వాసవి క్లబ్ తాండూర్ ఆధ్వర్యంలో మన అమ్మకు మన సారే కార్యక్రమం నిర్వహించి అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు వాసవి క్లబ్ తాండూర్ అధ్యక్షుడు వాసవియన్ మైలారపు మధుసూదన్ కార్యదర్శి వాసవియాన్ మణికృష్ణ కోశాధికారి వాసవియన్ రాచకొండ మహేష్ ల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాసవి క్లబ్ జిల్లా కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ వాసవియన్ గోల్డెన్ స్టార్ కె సి జి ఎఫ్ కేషెట్టి సంతోష్ కుమార్ హాజరైనారు ఈ కార్యక్రమములో కాగజ్ నగర్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కేశెట్టి శంకరయ్య రాష్ట్ర నాయకులు చిలువేరి సత్యనారాయణ కోంకుముట్టి సత్యనారాయణ బుద్దే రాజేంద్రప్రసాద్ రాచకొండ సంతోష్ మేడి ఇందిరా కేశెట్టి సువర్ణ మైలారపు అక్షయ కాసం సునీత బోనగిరి కవిత స్పందన వనజాక్షి వనజ స్వాతి మౌనిక ఆలయ పూజారి కె ఎల్ ప్రసాద్ మహిళ మణులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఎమ్మెల్సీల గెలుపుతోనే... గ్రాడ్యుయేట్, టీచర్స్ సమస్యల పరిష్కారం

### రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి పిలుపు





**బెల్లంపల్లి, ఫిబ్రవరి 16(ప్రజాజ్యోతి):** ఈ నెల 27 న జరగనున్న శాసన మండలి ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమరయ్య ను భారీ మెజారిటీతో గెలిపించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సిర్పూర్ నియోజకవర్గ ఇన్చార్జి కొయ్యల ఏమాజి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం రోజున కాగజ్ నగర్ రూరల్ , కౌటల, చింతల మనేపల్లి మండలాల కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఏమాజి మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అంజిరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మాల్క కొమరయ్య బీజేపీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారని అన్నారు. శాసన మండలి లో ప్రజల గొంతుక వినిపించాలంటే వీరిని గెలిపించాలని కోరారు. డిగ్రీలు పూర్తి చేసుకొని ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న గ్రాడ్యుయేట్ ల సమస్యలు పరిష్కారం కావాలంటే బిజెపి ఎంఎల్ సి అభ్యర్థి అంజిరెడ్డి నీ గెలిపించలని కోరారు. ఉపాధ్యాయులు అనేక సంవత్సరాలుగా సమస్యల్లో ఉన్నారని బిజెపి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమరయ్య ను గెలిపిస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు. దేశంలో మోదీ నాయకత్వాన్ని బలపర్చడానికి బిజెపిని గెలిపించాలని అన్నారు. సమావేశానికి మండల అధ్యక్షులు పుల్ల అశోక్, విజయ్ కుమార్, దొకె రాము అధ్యక్షత వహించగా, జిల్లా కార్యదర్శి రాజేందర్ గౌడ్, మాజీ జడ్పీటీసీ ఎల్ములే మల్లయ్య, మాజీ ఎంపిపి తిరుపతి గౌడ్, కృష్ణ, నానాజీ, లచయ్య, మంచిర్యాల జిల్లా కార్యదర్శి గోవర్ధన్, సీనియర్ నాయకులు కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్నిదాలకంటే-అన్నదానం గొప్పది







**బెల్లంపల్లి, ఫిబ్రవరి 16(ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లి పట్టణం ఆదివారం రోజున పల్లె టూరి బస్టాండ్ ప్రాంతంలో అమ్మ ఒడి ఎన్ జి ఒ అన్నదాత ప్రాజెక్ట్ మరియు టెక్నో డాన్స్ అకాడమీ ఆద్వర్యంలో అన్నమో రామచంద్ర అని అలమటించే ఎందరో...ఆకలి తీరుస్తూ అమ్మ ఒడి శాశత దాతలు పైడాకుల శ్రీధర్ 500/-, గొడుగుల మహేష్ 500/-, గొర్ల శ్రీనివాస్ 1500/-, సిద్దమల్ల రఘు గారు 500/-, చింతకుంట్ల రాజేందర్ 500/-, ఎన్నం జగధీష్ 500/-, గొడిసెల తిరుపతి 500/-, సబ్బని నరేష్ 500/- మరాఠి నవీన్ 500/-, రాజేష్ టీ స్టాల్ 500/-, భూపతి నగేష్ 500/-, బి సాయినాథ్ 500/- విరందరి పూర్తి సహకారంతో అన్నదాన కార్యక్రమము యాచకులకు, నిరుపేదలకు, దినసరి అడ్డ కూలీలకు,బాటసారులకు సుమారు 200 మందికి అన్నదానం చేయడం జరిగింది. అమ్మ ఒడి అన్నదాత ప్రాజేక్ట్ వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్ మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ అమ్మఒడి అన్నదాత ప్రాజెక్టులో భాగంగా 314వ వారల సందర్భంగా అన్నదాన కార్యక్రమం విజయవంతంగా సాగింది ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారు దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ,మెదరి రవి, సిద్దమల్ల రఘు,యం డి యుసుఫ్,చెందుపట్ల లింగమూర్తి పాల్గొన్నారు.

## షమీం అక్తర్ నివేదిక తప్పుల తడక దీనిని సవరించాలి దళిత సంఘాల డిమాండ్





**వాంకిడి, ఫిబ్రవరి 16( ప్రజా జ్యోతి ) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని ఎస్సీ వర్గీకరణ కోసం రాష్ట్రంలో పర్యటించిన షమీం అక్తర్ ఏకసభ్య కమిటీ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించిన రిపోర్టు తప్పులు తడకగా ఉందని దానిని సవరించాలని దళిత సంఘాలు డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు ఈ సందర్భంగా భారతీయ బౌద్ధమసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ మాట్లాడుతూ కమిషన్ సిద్ధం చేసిన నివేదికలో చాలా తప్పులు దొర్లాయని ఏకపక్ష నిర్ణయంతో మాల,మహర్లకు, తీరని అన్యాయం జరిగిందని ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. కమిషన్ ఆదిలాబాద్ కు వచ్చిన సందర్భంగా మాదిగలకు అధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు మా దృష్టికి వచ్చిందని మహార్, మాల సంఘాల నాయకులు ఇచ్చిన వినతులను పూర్తిగా స్వీకరించాలేదని అన్నారు.ఫిబ్రవరి 4న రాష్ట్ర అసంబ్లిలో బిల్లును ఆమోదిస్తూ సోషల్ జస్టిస్ డే గా నిర్ణయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని ఈ సందర్భంగా పెర్గొన్నారు. ఈ సందర్భంగా షమిం అక్తర్ నివేదిక నకలు కాపీలను దహనం చేశారు.అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి దుర్గం సునీల్,ఉపాధ్యక్షులు దుర్గం హంసారాజ్ ,సమాజ అధ్యక్షులు విలాస్,అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఉప్రే రోషన్, విజయ్,అరుణ్, దుర్గం దీపక్, డిలాజీ,మారుతి, ఇంద్రజిత్, రమేష్, నాగ్సేన్,ప్రదీప్,తిరుపతి,నూతన్,విఠల్,సందీప్,తదితరులు

## ఈ నెల 16 నుండి ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గతంలో అర్హత కలిగి ఉండి దరఖాస్తు చేసుకోని అభ్యర్థులు దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 16 నుండి 28వ తేదీ వరకు మరొకసారి అవకాశం కల్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థుల నుండి 3 పద్దతులలో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. మొదటి పద్దతిలో టోల్ ఫ్రీ నం.040-21111111 నంబర్లో కుటుంబ పెద్ద ఉదయం 9 నుండి సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చని, ఆధార్ నంబర్, ఫోన్ నంబర్ వివరాలను పరిశీలించి ప్రాథమిక తనిఖీ నిర్వహించడం జరుగుతుందని, ఒకవేళ వివరాలు లేనట్లయితే పైఅధికారులకు దరఖాస్తు పంపించడం జరుగుతుందని తెలిపారు. 2వ పద్దతిలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం, మున్సిపల్ కార్యాలయాలలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవచ్చని, 3వ పద్దతిలో ఆన్లైన్లో https: //seeepcsurve y.cgg. gov.in వెబ్సైట్ ద్వారా సర్వే ఫారాన్ని డౌన్లోడ్ చేసుకొని, పూరించి సమీపంలోని ప్రజాపాలన సేవా కేంద్రాలలో సమర్పించవచ్చని తెలిపారు. సంబంధిత అధికారులు రోజువారిగా దరఖాస్తుల ప్రక్రియ పరిశీలించడం జరుగుతుందని, జిల్లా అదనపు కలెక్టర్ జిల్లా స్థాయిలో నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని తెలిపారు. మున్సిపాలిటీలు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాలలో అర్హత గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని, ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు



**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):**రామకృష్ణాపూర్ పట్టణంలో 22 వార్డులో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ తల్లికి పెద్ద ఎత్తున బోనాలు నిర్వహించారు.ఈ సందర్భంగా గౌడ కులస్తులు ప్రతి గడప నుండి మహిళలు బోనం ఎత్తుకొని డప్పు చప్పులు, శివసత్తుల పూనకాల మధ్య పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోచమ్మ తల్లి దీవెనలతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరారు. అనంతరం పట్టణ సంఘ సభ్యుడు గండి కుమార్, భూమయ్య గౌడ్, తోడేటి శ్రీనివాస్ లు మాట్లాడుతూ ఈనెల 18వ తారీకున రామకృష్ణాపూర్ విట్టల్ నగర్ తాటి వనం వద్ద అంగరంగ వైభవంగా నిర్వహించే ఎల్లమ్మ తల్లి బోనాల జాతరకు గౌడ కుల సభ్యులు ప్రతి ఇంటి నుండి బోనాలతో అధిక సంఖ్యలో పాల్గొని జాతరను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ కుల సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ & పీజీ కళాశాలలో పేరెంట్స్ కమిటీ మీటింగ్




### విద్యార్థుల తల్లిదండ్రులంతా తప్పక హాజరు కావాలి

### ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ పిలుపు

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 16(ప్రజాజ్యోతి):** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో సోమవారం ఉదయం 11 గంటలకు విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్, పేరెంట్స్ కమిటీ కోఆర్డినేటర్ గజెల్లి మోహన్ తెలిపారు. కళాశాల అకాడమిక్ యాక్టివిటీస్ లో భాగంగా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరాల బిఏ, బీకాం, బీఎస్సి విద్యార్థుల విద్యాభివృద్ధికి ఈ సమావేశం ఎంతగానో దోహదపడుతుందని వివరించారు. చదువులో విద్యార్థుల పురోగతి కోసం ఇటు కళాశాలలో.. అటు ఇంటివద్ద తీసుకోవలసిన చర్యల గురించి చర్చించనున్నట్లు పేర్కొన్నారు. అలాగే విద్యార్థులు స్కాలర్షిప్ కు కచ్చితంగా దరఖాస్తు చేసుకునే లాగా తల్లిదండ్రులు చూసుకోవాలని చెప్పారు. కావున ఈ విషయాన్ని గమనించి విద్యార్థుల తల్లిదండ్రులు తప్పకుండా పేరెంట్స్ కమిటీ మీటింగ్కు హాజరుకావాలని కోరారు. విద్యార్థులు ఈ విషయం గురించి తమ తల్లిదండ్రులకు అవగాహన కల్పించి సోమవారం కళాశాలకు తీసుకుని రావాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ సూచించారు. వివరాలకు 9959269975 నంబర్ లో సంప్రదించగలరని తెలిపారు.

## తరాలు మారిన మారదాయే ఖిరిడీ పంచాయితీ రోడ్ల పరిస్థితి




### నాయకుల మాటలు నీటి మూటలేన ?

**కొమురం భీం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి :** కొమురం భీం జిల్లా కేంద్రంలోని వాంకిడి మండలం కిరిడీ గ్రామ ప్రజల ప్రయాణానికి అవసరమైన మా ఊరు రోడ్డు మట్టి రోడ్లు నేటికీ కూడా మారకపాయే తరాలు మారిన కిరిడి గ్రామ పంచాయితీ రోడ్డు మారదాయే ఏండ్లు గడుస్తున్న మండల కేంద్రానికి వెళ్లాలంటే మట్టి రోడ్లు తప్ప మంచి రోడ్డు లేకపాయే ఇక్కడ నివసిస్తున్న ప్రజల అవసరాల నిమిత్తం బీటీ రోడ్డు నిర్మించాల్సిన ప్రభుత్వాలు నిర్మించకపోవడం నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యం కిరిడీ గ్రామపంచాయతీ రోడ్లు పరిస్థితి ఎందుకింత నిర్లక్ష్యం ఇక్కడి అమాయక ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారుల విపల్యం ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం రోడ్ల పరిస్థితి దారుణం నాయకులు ఎన్నికల సమయంలో హామీలు ఇవ్వడమే తప్ప నేటికీ కూడా ఖిరిడీ గ్రామపంచాయతీకి బీటీ రోడ్డు వేయక పాయె ఇక్కడ నిత్యం గ్రామ ప్రజలు పండించిన పంటలను మండల కేంద్రానికి జిల్లా కేంద్రానికి పక్కనే ఉన్న మహారాష్ట్రకు రోజు నిత్యం కూరగాయలు వివిధ రకాల పండించిన పంటలను మార్కెట్ కు తీసుకెళ్తూ సరి అయిన రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్న వైనం తక్షణమే నూతన ప్రభుత్వం ఖిరిడి గ్రామపంచాయతీకి బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని సిపిఎం పార్టీ కొమరం భీం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మరియు కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

# హరితహారం మొక్కలు అగ్గిపాలు

**నిప్పుపెట్టడంతో కాలిపోయిన చెట్లు.**

**లోపించిన పర్యవేక్షణ.**

**రాయి కోడ్ లో చెట్ల కాలిపోయిన వైనం.**





**నర్వ ఫిబ్రవరి - 16 ( ప్రజా జ్యోతి ) :** రాష్ట్రంలో పచ్చదనం పెంపొందించేందుకు గత ప్రభుత్వం శ్రీకారం చుట్టిన హరిత హారం పథకం అభాసుపాలవుతోంది.జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా జిల్లాలో పెద్ద ఎత్తున మొక్కలు నాటారు.

ఉపాధి హామీ పచ్చదనం పెంపులో కీలకంగా మారాల్సిన, అధికారుల పర్యవేక్షణ లోపంతో ఈ కార్యక్రమం నిర్వీర్యమవుతోంది.నాటిన చెట్లు కొంత మంది రైతుల నిర్లక్ష్యం కారణంగా రోడ్ల వెంట ఉన్న పెద్ద చెట్లు,వృక్షాలు కాలి బూడిద అవుతున్నాయి.మండలంలోని రాయి కోడ్ గ్రామం లో రహదారికి ఇరువైపులా రూ.లక్షలు వెచ్చించి చెట్లును పెంచారు.కొంత మంది రైతులు పొలాలను చదును చేసుకొనుట లో భాగంగా పొలాల్లో నిప్పు పెట్టడంతో మంటలు రోడ్డు అంచుల వరకు చేరి ఎన్నో చెట్లు కాలిపోయాయి.దీంతో రూ.లక్షల నిధులు వృథా అయ్యాయి.

**లక్ష్యం నీరుగారుతోంది..?** మక్తల్ నియోజకవర్గం నర్వ మండల లోని రాయి కోడ్,పాతర్చేడు,రాజుపల్లి,రాంపూర్,లంకాల్,యాంకి, ఉందే కోడ్,జంగం రెడ్డి పల్లి,పెద్ద కడుమూర్,సీపూర్,కల్వాల్ తదితర గ్రామాలకు వెళ్లే రోడ్ల వెంట గ్రామాల్లో వందల సంఖ్యలో చెట్లు పెంచారు.సరైన ప్రణాళికలు లేకపోవడంతో రోడ్ల వెంట విద్యుత్తు తీగల కింద నాటారు.ఏపుగా పెరగగానే విద్యుత్తు సమస్య తలెత్తుతుందని కొమ్మలు,చెట్లను నరికివేస్తున్నారు.ఈదురుగాలులు ,వర్షాలకు చెట్లు విరిగి విద్యుత్తు తీగలపై పడుతున్నాయని వాటిని నరికి వేస్తున్నారు.

**ప్రత్యేకాధికారులు దృష్టిపెడితేనా?** సర్పంచుల పదవీ కాలం ముగిసి ప్రత్యేకాధికారుల పాలన రావడంతో వారు పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి.మండల వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది.ఇప్పటికైనా అధికారులు దృష్టిసారించి మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ప్రతిభా పరీక్షలు విద్యార్థి జ్ఞానాభివృద్ధికి దోహదం



**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 16 ప్రజా (జ్యోతి ప్రతినిధి) :** ప్రతిభా పరీక్షలు విద్యార్థి జ్ఞానాభివృద్ధికి దోహదం చేస్తాయని నాగర్ కర్నూల్ జిల్లా గెజిటెడ్ హెడ్మాస్టర్ల సంఘం అధ్యక్షులు జె. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. టీపీటీఎఫ్ జిల్లా కమిటీ, అచ్చంపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని ఆదర్శ పాఠశాల ఆవరణలో పదవతరగతి విద్యార్థులకు నిర్వహించిన ప్రతిభా పోటీ పరీక్ష కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతిభా పరీక్షలు విద్యార్థులకు ఎంతో ఉపయోగం అని పేర్కొన్నారు . పట్టణం కేంద్రంలోని ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్, కస్తూర్బా పాఠశాలల నుండి 350 పైగా విద్యార్థులు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు బషీర్ అహ్మద్, బుచ్చయ్య, విష్ణుమూర్తి, ప్రధానోపాధ్యాయులు బాలస్వామి, టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు భాస్కర్, ఉపాధ్యక్షులు ఉషన్న, పర్వతాలు కార్యదర్శి అజాహార్, డివిజన్ కమిటీ నేతలు కుర్మయ్య, నిఖిల్, రాజు, ప్రశాంత్, రమేష్, జేమ్లా, లింగామయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## సహస్ర ఫిజియో రిహబ్ ఆధ్వర్యంలో ఉచిత ఆర్థోపెడిక్ ఎముకలు కీళ్లు వైద్య శిబిరం



**ప్రజాజ్యోతి ఎల్బీనగర్ ప్రతినిధి :** మనసురాబాద్ డివిజన్ పరిధిలోని సహారా ఎక్స్ రోడ్డు, సమీపంలోని "సహస్ర ఫిజియో, రిహబ్" ఇనిస్ట్యూట్స్ అఫ్ అడ్వాన్సుడ్ ఫిజియోథెరపీ, రిహ బిటేషన్ ఫిట్ నేస్ ఆధ్వర్యంలో ఉచిత ఆర్థోపెటిక్ వైద్య శిబిరాన్ని స్థానిక మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కొప్పుల నరసింహారెడ్డి మాట్లాడుతూ పరిసర కాలనీల ప్రజలందరికీ గత 18 సంవత్సరముల నుండి డాక్టర్ ఆస లక్ష్మి నరసింహులు ఎంపీటీ ఆర్థోపెటిక్ అందుబాటులో ఉంటూ ఎన్నోరకాల సేవలందిస్తున్న వీరికి నా అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ సందర్భంగా అన్నారు శిబిరంలో ఆర్థోపెడిక్ డాక్టర్ సలహాలు, సూచనలు, మందులు, ల్యాబ్ పరీక్షలు, ఆరోగ్య పరీక్షలు ఉచితంగా చేయబడును అని అన్నారు. ప్రతి సంవత్సరం పేద, మధ్యతరగతి ప్రజలకు అనుకూలంగా ఈ వైద్య శిబిరాలు నిర్వహించడం ఎంతో గర్వకారణం అని వారు అన్నారు. వివిధ కాలనీల వాసులందరూ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు . ఈ సందర్భంగా డాక్టర్ ఆస లక్ష్మీ నరసింహులు మాట్లాడుతూ ఆరోగ్య శిబిరానికి దాదాపు 65 మంది వైద్య సేవలను పొందారని తెలిపారు. ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుండి 9 గంటల వరకు డాక్టర్ ప్రదీప్ ఎంఎస్ ఆర్థోపెడిక్ అందుబాటులో ఉంటారని వారు తెలిపారు. కీళ్ల నొప్పులు నడుము నొప్పులు మోకాళ్ళ నొప్పులు మెరుగుపరచడానికి ఆచరాత్మక పద్ధతులు కలిగి ఉంటుందని వ్యాయామ చికిత్స ఇందులో కండరాలు బలోపేతం చేయడానికి మెరుగుపరచడానికి పనితీరును పునర్దించడానికి నిర్దిష్టమైనటువంటి వ్యామలు ఉంటాయని ఈ సందర్భంగా అన్నారు మేము నిర్వహించిన ఉచిత ఆర్థోపెడిక్ వైద్య శిబిరాన్ని వినియోగించుకున్న ప్రతి ఒక్కరికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ ప్రదీప్ డాక్టర్ భార్గవి, డాక్టర్అబ్దుల్లా, డాక్టర్అశ్విని, కృతి, సిబ్బంది, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## దైవ చింతనతో మానసిక ప్రశాంతత



**మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తలసాని కృష్ణారెడ్డి**

**అంగరంగ వైభవంగా శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట**

**కల్వకుర్తి,ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి):** దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు తలసాని కృష్ణారెడ్డి అన్నారు ఆదివారం కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామంలో శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి దేవాలయం దగ్గర శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయస్వామి విగ్ర ప్రతిష్ట కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలయ్య మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి తో కలిసి



ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది అనంతరం నిర్వహణ కమిటీ సభ్యులు వారికి ప్రత్యేక దర్శనం కల్పించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో పూజ కార్యక్రమాలు నిర్వహించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో విజయ డైరీ చైర్మన్ కంకల శ్రీశైలం, మాజీ వార్డు సభ్యులు డొక్కా లింగం, గౌసుద్దీన్, గొడుగు చంద్రశేఖర్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు భాస్కర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, తాండ్ర తిరుపతయ్య, ఆవ ఐలేను, మల్లారెడ్డి, గొడుగు లక్ష్మయ్య,గంజి రమేష్, ఆంజనేయులు, వెంకటయ్య, యువజన నాయకులు వట్టపు కిషోర్, మార్చల్ల శ్రీనివాసులు, పలుస శ్రీకాంత్ గౌడ్, రాజు గౌడ్, రామకృష్ణ, రమేష్, అల్లుడు కృష్ణ, రాము గౌడ్, శరత్, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన చైర్మన్ బీరం మాధవరెడ్డి



**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి ప్రతినిధి) :** హైదారాబాద్ చంపాపేట లో విజయ కన్వెన్షన్ హాల్ లో మద్దిమడుగు దేవస్థాన డైరెక్టర్ జూలకంటి నాగిరెడ్డి కూతురి వివాహానికి ఆదివారం ఉమామహేశ్వర ఆలయ చైర్మన్ బీరం మాధవరెడ్డి హాజరై, నూతన వధూవరులను అక్షింతలు వేసి నూతన ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకల్లో శ్రీ ఉమామహేశ్వర దేవస్థాన చైర్మన్ బీరం మాధవరెడ్డి , దేవేందర్ రెడ్డి ,డైరెక్టర్ పవన్, నరసింహ మద్దిమడుగు ఆలయ డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## కేసీఆర్ జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం 17 వ తేదీన విజయవంతం చేయాలి



**బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు రామకృష్ణ ముదిరాజ్**

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 16:** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణంలో అపర భగీరథుడు తెలంగాణ కారణజన్ముడు రైతు బాంధవుడు తెలంగాణ ప్రదాత ప్రజల అభిమానాన్ని చురకొన్న ప్రజా నాయకుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ యొక్క జన్మదినం సందర్భంగా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి,అలంపూర్ శాసనసభ్యుడు విజయుడు,స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ ల యొక్క ఆదేశానుసారం స్థానిక నేతలు సంకాపురం రాములు,ఆర్ఎస్ కిషోర్ మాజీ కౌన్సిలర్ సీ.ఎం సురేష్,సహకారంతో బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు రామకృష్ణ ముదిరాజ్ బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగంవిభాగం నాయకుల ఆధ్వర్యంలో ఐజ పట్టణములో గద్వాల జిల్లా గవర్నమెంట్ ఆసుపత్రి వారి సౌజన్యంతో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగినది ఇట్టి కార్యక్రమయానికి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,కెసిఆర్ అభిమానులు,ప్రజలు యువకులు,మహిళలు, విద్యార్థులు,విద్యార్థినిలు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని బిఆర్ఎస్ పార్టీయువజన విభాగ నాయకుడు రామకృష్ణ ముదిరాజ్ తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వారితోపాటు వాల్మీకి బోయ సత్యం, మల్లికార్జున్, అనిల్,వీరేష్,అంజి, చిన్న తదితరలు పాల్గొన్నారు.

# సొంత జిల్లా రైతులను సీఎం రేవంత్ విస్మరిస్తున్నారు





**-ఉదండాపూర్ బాధితులకు పరిహారం వన్ టైం సెటిల్మెంట్ చేశాకే ప్రాజెక్ట్ పనులు మొదలుపెట్టాలి**

**-మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ**

**జడ్చర్ల : ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి) :** సీఎం రేవంత్ రెడ్డి పాలమూరు బిడ్డనే అయితే ఉదండాపూర్ ప్రాజెక్టు ముంపు బాధితుల సమస్యలను పరిష్కరించాలని ఎంపీ డీకే అరుణ డిమాండ్ చేశారు..భూములు ఇళ్ల స్థలాలు కోల్పోయిన తమకు ప్రభుత్వం పూర్తిస్థాయి పరిహారం చెల్లించాలంటూ మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల మండలం ఉదండాపూర్ ప్రాజెక్టు ముంపు బాధితులు ప్రాజెక్టు నిర్మాణ పనులను నిలిపివేసి గత ఐదు రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ దీక్షా శిబిరానికి చేరుకొని ముంపు బాధితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వం ముంపు బాధితులకు న్యాయం చేస్తామని సరైన పరిహారం చెల్లించకుండా వారికి అన్యాయం చేసిందని తాము అధికారంలోకి వస్తే 25 లక్షల రూపాయల ప్యాకేజీ ఇస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముంపు బాధితుల సమస్యలను గాలికి వదిలేసిందని సీఎం రేవంత్ రెడ్డి నిజంగా పాలమూరు బిడ్డనే అయితే ఉదండాపూర్ ముంపు బాధితుల సమస్యలను పరిష్కరించాలని ఏకకాలంలో వారికి పూర్తిస్థాయి పరిహారం చెల్లించాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రాజెక్టు కాంట్రాక్టర్ల ఎస్టిమేషన్ పెంచి కమిషన్ల కోసం ప్రభుత్వం పని చేస్తుందని కానీ బాధితుల పరిహారం మాత్రం పెంచడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే ఉదండాపూర్ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం పరిహారం ఇవ్వాలని ఒక్కొక్కరికి 26 లక్షల ప్యాకేజీని అని ఇస్తామన్న మాట నిలుపుకోవాలని అన్నారు రైతులు పరిహారం ఇవ్వాలని నిలదీస్తే బెదిరిస్తారని ప్రశ్నించారు ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి ఉంటే వారి ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి మాట్లాడి ఉదండాపూర్ రైతులకు న్యాయం చేయాలని సూచించారు. ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్వాసితుల సంఘీభావ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పద్మజా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ రెడ్డి, బీజేపీ నాయకులు మాదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ఎడ్ల బాల వర్ధన్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ముచ్చర్ల కృష్ణయ్య,కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి బుక్క నవీన్, సీనియర్ నాయకులు సామల నరసింహులు, పట్టణ అధ్యక్షులు అమర్నాథ్ గౌడ్, మండల అధ్యక్షులు రమేష్ జి, శివశంకర్ రెడ్డి, మోహన్ నాయక్, శ్రీనివాస్ గౌడ్ రామకృష్ణ, వల్లూర మహేష్, మహేందర్ నాయక్, మహేష్ పాల్గొన్నారు.

## నూతన ఆదాబ్ రెస్టారెంట్ ను సందర్శించిన స్పీకర్




**చేవెళ్ల ఫిబ్రవరి 16(ప్రజా జ్యోతి):** చేవెళ్లలో నూతనంగా ఏర్పాటుచేసిన ఆదాబ్ రెస్టారెంట్ ను ఆదివారం తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కస్టమర్లకు నాణ్యమైన ఆహారం అందించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. రెస్టారెంట్ నిర్వాహకులు ఎండి హాజార్ ముస్తఫాలు స్పీకర్ ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, న్యాయవాది రామకృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఫయాజ్, ఆనంద్, ఖాదర్, సాయి కిరణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# కొంపల్లిలో గౌతమ్ నీరోకేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ని ప్రారంభించిన ఎం.పి.ఈటేల రాజేందర్.

**(ప్రజా జ్యోతి దినపత్రిక కొంపల్లి ఫిబ్రవరి-16) :** కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో పోచ్చమ్మ గడ్డలోని గౌతమ్ నీరో కేర్ నీరో మరియు మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ని ఆదివారం నాడు సి.ఈ.ఓ శశిధర్ గౌడ్ తో కలిసి స్థానిక పార్లమెంటు సభ్యుడు ఈటేల రాజేందర్ పాల్గోని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వల చేసి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం డాక్టర్లు మాట్లాడుతూ కొంపల్లి లోని ఇది రెండవ బ్రాంచ్ అని మొదటి బ్రాంచ్ కే.పి.హెచ్.బి.లో ఉందని తమ హాస్పిటల్లో అధునాతనమైన పరికరాలతో వైద్యం అందిస్తున్నామని సుమారు 40 మంది సిబ్బంది మరియు వైద్యులచే హాస్పిటల్ ప్రారంభోత్సవం చెయ్యడం జరుగుతుందని తెలిపారు.బయట హాస్పిటల్ లతో పోల్చితే తమ హాస్పిటల్ లో తక్కువ ధరకై వైద్యం అందుబాటులో ఉందిని ఎలాంటి అత్యవసర సమయంలో వచ్చిన



ఎమర్జెన్సీ సేవలు అందుబాటులో ఉన్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు ఉదయ్ గౌతమ్.డా:శ్రీనీఖీల్ కుమార్ లతో పాటు వివిధ పార్టీల నాయకులు స్థానిక కాలనీ ప్రజలు.వైద్యులు.సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మల్లన్న స్వామి కళ్యాణం..!

**షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి**



**నందిగామ, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):** మల్లన్న మల్లన్న నీకు కోటి కోటి దండాలు మల్లన్న దయగల దేవుడవు మల్లన్న అంటూ భక్తులు మల్లన్న స్వామిని ఆరాధించారు. నందిగామ మండల పరిధిలోని బండోనిగూడ గ్రామంలో మల్లన్న స్వామి ఆలయ నాలుగో వార్షికోత్సవం సందర్భంగా స్వామివారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, నందిగామ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు, జంగ నరసింహ, మాజీ ఎంపీపి శివశంకర్ గౌడ్, కొమ్ము కృష్ణ, కావాలి కృష్ణ, శివ శంకర్ శ్రీశైలం కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి చెందిన అమ్మాయికి వివాహము ఆర్థిక సహాయం.



ఎస్.అర్ ఆర్. ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి.

**రాయపర్తి, ఫిబ్రవరి 16, ప్రజా జ్యోతి. :** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆదివారంనిరుపేద కుటుంబనికి చెందిన అమ్మాయి వివాహానికి 10,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.రాయపర్తి మండలం మైలారం గ్రామంలోఎస్సి కాలనీ లో నిరుపేద కుటుంబనికి చెందిన లింగాల కొమురయ్య కుమార్తె వివాహం త్వరలో జరుగనున్న సందర్భంగా వారికీ 10,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసి, ముందస్తుగా శుభాకాంక్షలు తెలిపి ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డిఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి గుడి అభివృద్ధి పనులకు 30 వేల విరాళం.



ఎస్. ఆర్ .ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి.

**రాయపర్తి, ఫిబ్రవరి 16, ప్రజా జ్యోతి. :** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు అది వారంరాయపర్తి మండలం గణేష్ కుంట తండా లో త్వరలో జరుగనున్న దుర్గమ్మ తల్లి పండుగ ఉత్సవాలలో భాగంగాస్థానిక నాయకులు, గ్రామస్తులు వినతి మేరకు ఆంజనేయ స్వామి గుడి అభివృద్ధి పనులకు 30,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసినఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు.పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమం లో బి.ఆర్.ఎస్ మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, లేతకుల రంగా రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, లేతకుల మహేందర్ రెడ్డి, కోలా సంపత్ గణేష్ కుంట గ్రామం నాయకులు మునవత్ రవి నాయక్, మూన్య, లచ్చిరాం, నర్సింహ, వెంకటేష్, వెంకన్న, ప్రకాష్, కాలు నాయక్, నరేష్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం.



ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి.

**రాయపర్తి, ఫిబ్రవరి 16, ప్రజా జ్యోతి. :** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆదివారం రాయపర్తి మండలం మైలారంలి గ్రామంలో బైరు సుధాకర్ ఇటీవల అనారోగ్యంతో చికిత్స తీసుకోని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని ఇంటి వద్ద పరామర్శించి, ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి ,ఈ కార్యక్రమం లో రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, బైరు యాకన్న, గుడెల్లి వెంకటయ్య, సంధి దేవేందర్ రెడ్డి, లేతకుల మహేందర్ రెడ్డి, కోలా సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



**చిట్యాల( ప్రజా జ్యోతి ) ఫిబ్రవరి16,** మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ హైస్కూల్ లో 2010-2011పదవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు.కుటుంబ భాద్యతలను మోస్తూ ఎక్కడెక్కడో వివిధ రంగాలలో స్థిరపడిన వారంతా ఒకే చోటుకు చేరుకొని ఆప్యాయ్యంగా పలకరించుకున్నారు.ఒకరినొకరు అలింగనం చేసుకొని తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.విద్యాబుద్ధులు నేర్పిన నాటి గురువులను మెమొంటో శాలువాలతో ఘనంగా సత్కరించారు.14 ఏళ్ల నాటి విద్యార్థులను చూసిన ఉపాధ్యాయులు తన్మయత్వంతో మునిగిపోయారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సారంగపాణి, వెంకటేశ్వర్లు, రఘు, కుమార్ పూర్వ విద్యార్థులు మైదం శ్రీకాంత్, గుండా సురేష్, గడ్డం వెంకటేష్, నయీమ్ పాష, నాగరాణి, మండ సంధ్య, కాంపెల్లి శిరీష,ఆమనీ,కొప్పుల మౌనికలు పాల్గొన్నారు

# ఇప్పటికైనా ఎమ్మెల్యే రాజకీయాలు పక్కన పెట్టి అభివృద్ధి పనులపై దృష్టి పెట్టాలి. బి.ఆర్.ఎస్ నాయకులు



**రాయపర్తి, ఫిబ్రవరి 16 ,ప్రజా జ్యోతి. :** పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి రాజకీయాలు పక్కన పెట్టి నియోజకవర్గ అభివృద్ధి కోసం పనిచేయాలని మండలం టిఆర్ఎస్ నాయకులు అన్నారు.. ఆదివారంరాయపర్తి బి.ఆర్.ఎస్ మండల పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్ అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం లో వారు పాల్గొని మాట్లాడుతూఇటీవల మైలారం లో జరిగిన దుర్గమ్మ పండుగ ఉత్సవాల సందర్భంగా బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు ప్రశాంతంగా ర్యాలీగా వస్తున్నా సందర్భంలో కాంగ్రెస్ పార్టీ వాళ్ళు ఎమ్మెల్యే వస్తుంది అని మీరు పక్కకు జరుగండీ అని వాళ్ళు మా ర్యాలీని అపి మా మీద దాడి కి దిగింది వాళ్ళుఅయిన ఎమ్మెల్యే కావాలని మా బి.ఆర్ .ఎస్ పార్టీ కార్యకర్తల మీద అక్రమంగా కేసులు పెట్టించారు.అయినప్పటికి చివరకు న్యాయం గెలిచి, కోర్ట్ లో బెయిల్ మంజూరు అయి కార్యకర్తలు బయటకు వచ్చారు.ఇప్పటికి అయినా ఎమ్మెల్యే రాజకీయాలు పక్కకు పెట్టి అభివృద్ధి పనుల మీద దృష్టి పెట్టండి అని అన్నారు. ఎస్.అర్.అర్ .ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ సీనియర్ నాయకులు బందెల బాలరాజ్లి, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, లేతకుల రంగా రెడ్డి, గారే నర్సయ్య, గజవెల్లి ప్రసాద్, ఐత రామ్ చందర్, ముద్రబోయిన సుధాకర్, చందు రామ్, ఎండీ అక్బర్, కొమ్ము రాజు, చెడుపాక కుమార్, ఉబ్బని సింహాద్రి, జగన్, మైస వెంకటేశం, ఐత రవి, పిరని రాజు, చేడుపాక ఎల్లయ్య, జంగిలి నరేష్ తదిత

# జర్నలిస్టుల రైల్వే రాయితీ పాసులను పునరుద్ధరించాలి

– తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ (టీఎస్ జెయు)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు కందికొండ మోహన్



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 16(ప్రజాజ్యోతి):** కోవిడ్ మహమ్మారి వ్యాప్తి చెందిన సమయంలో జర్నలిస్టులకు రద్దు చేసిన రైల్వే రాయితీ పాసులను వెంటనే పునరుద్ధరించాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్(టీఎస్ జెయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు కందికొండ మోహన్ తోపాటు యూనియన్ సభ్యులతో కలిసి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డిని కోరారు. ఆదివారం నల్గొండ, ఖమ్మం, వరంగల్, ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికల ప్రచారంలో భాగంగా నగరానికి వచ్చిన కిషన్ రెడ్డిని టీఎస్ జెయు ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు పొందిన జర్నలిస్టులందరికీ రైల్వే శాఖ రాయితీ పాసులను పునః ప్రారంభించాలని వినతి పత్రంలో కోరారు. కోవిడ్ మహమ్మారి వ్యాప్తి చెందిన సమయంలో రైల్వే మంత్రిత్వ శాఖ జర్నలిస్టులకు రాయితీ పాసులను రద్దు చేసినప్పటి నుంచి అక్రిడిటేషన్ జర్నలిస్టులందరూ వార్తలు, కథనాలు, తదితర ప్రెస్ సంబంధిత పనుల కోసం సొంత ఖర్చులతో ప్రయాణాలు చేస్తున్నారని స్పష్టం చేశారు. అంతే కాకుండా రైలులో ప్రయాణం చేసేటప్పుడు అదనపు మద్దతు అవసరమయ్యే కొన్ని వర్గాల ప్రయాణికులకు సౌకర్యాలు మెరుగుపరచవలసిన అవసరం ఉందని ఆ లేఖలో మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధులుగా పనిచేసే జర్నలిస్టులకు తక్షణమే రైల్వే శాఖ రాయితీ పాసులను పునర్ ప్రారంభించేలా ప్రత్యేక దృష్టి సాధించాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ జెయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు కందికొండ మోహన్, ప్రధాన కార్యదర్శి ఆవునూరి కుమారస్వామి, ఉపాధ్యక్షులు బత్తుల సత్యం, కందికొండ గంగరాజు, నీరుటి శ్రీహరి, మంచోజు హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచాలి

– ఏబిసిడి వర్గీకరణ చేయాలి

– సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అల్వాల వీరయ్య



**మరిపెడ,ఫిబ్రవరి16(ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన విధంగా స్థానిక సంస్థ ల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని విద్యా ఉద్యోగాల్లో ఉన్న విధంగా రిజర్వేషన్లు ఏ బి సి డి వర్గీకరణ చేసి అన్ని తగుతుల వారికి అవకాశం కల్పించాలని సిపిఎం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అల్వాల వీరయ్య మరిపెడ మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మరిపెడ మండలం గుండెపూడి గ్రామంలో సిపిఎం శాఖ సమావేశం అల్లి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షుడు జరిగింది.ఈ సమావేశంలో వీరయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో 50 శాతం పైగా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని శాసనసభ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల ప్రణాళికలు ప్రకటించింది రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల సమగ్ర కుల గణన చేపట్టింది దీని ఆధారంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని సేవా సంచార అల్ప సంఖ్యాక వృత్తిదారులు 100కు పైగా ఆయా తరగతుల ప్రజలు వార్డు మెంబర్ సర్పంచ్ కార్పొరేటర్ కౌన్సిలర్ ఎంపీటీసీ ఎంపీపీ జడ్పిటిసి జిల్లా పరిషత్ చైర్మన్ ప్రయోజనం పొందలేకపోతున్నారు అనేక సంవత్సరాలుగా స్థానిక బీసీ రిజర్వేషన్లు వర్గీకరణ చేయాలని తరగతుల ప్రజలు డిమాండ్ చేసిన పరిష్కరించకుండానే ఎన్నికలు జరుగుతున్నాయి.ఈసారి ఎన్నికల లోనైనా వర్గీకరణ చేసి అందరికీ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఎం మరిపెడ మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్,మండల నాయకులు బాణాల రాజన్న,కందాల రమేష్, బోడపట్ల రాజశేఖర్,శాఖ కార్యదర్శి షేక్ షరీఫ్,గ్రామ నాయకులు యామిని నారాయణ,వడ్డకొండ ఉప్పలయ్య, బయ్య సురేష్,బింగి మహేష్,గంధసిరి మహేష్,బయ్య ప్రమీల,కందాల విజయ గంధసిరి,ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ సభ్యులు రాచర్ల బాలరాజు



**వర్ధన్నపేట ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి ):** ఈనెల 20వ తేదీన న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో జరుగు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ వరంగల్ ఉమ్మడి జిల్లా కమిటీ సభ్యులు రాచర్ల బాలరాజు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు తెలంగాణలో ప్రజాసామిక వాతావరణం ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో, ఈనెల 20వ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ వరంగల్ ఉమ్మడి జిల్లా కమిటీ సభ్యుడు రాచర్ల బాలరాజు ఒక ప్రకటనలో తెలిపారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే 100 రోజుల్లో, అమలు చేస్తామని ప్రకటించి 14 నెలలు దాటినా అమలులోకి రాలేదని ఆయన అన్నారు.రైతు భరోసా ఎకరానికి 15000 రూపాయలు ఇస్తామని చెప్పి 12,000 కి కుదించిందని అర్హులైన అందరికీ ఇల్లు కట్టిస్తామని చెప్పి ఇప్పుడు అధికార పార్టీ పార్లమెంటు సభ్యులు శాసనసభ్యులు అధికార పార్టీ నాయకులతో కూడిన కమిటీ ఇండ్ల మంజూరు ఖరారు చేస్తుందని చెప్పడం హాస్యాస్పదమని వారన్నారు.ఇప్పటికే గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇల్లు ఇస్తామని డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. చేయూత పెన్షన్ పథకం 4000 గా ప్రకటించి అమలు చేయడం లేదన్నారు.మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు 2500 మరియు 500 కే వంటగ్యాస్ సిలిండర్ అందించాలని అన్ని రకాల ధాన్యానికి క్వింటాల్కు 500 బోనస్ ఇవ్వాలని గత 40 సంవత్సరాలుగా ఫారెస్ట్ ప్రాంతాల్లో గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలివ్వాలని ఇవే కాక రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏడవ గ్యారెంటీగా ప్రజా పాలన అందిస్తామని వాగ్దానం చేసింది కానీ రాష్ట్రంలో ప్రశ్నించే గొంతులను మేధావుల విప్లవ సంస్థల నాయకులు కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించడం ప్రజాస్వామ్య వ్యతిరేక చర్య అని బూటకపు ఎన్కౌంటర్లు ఆపివేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఉదయం 11 గంటలకు సుందరయ్య పార్కు నుండి ఇందిరా పార్క్ వరకు ప్రజా ప్రదర్శన ఉంటుందని అనంతరం ధర్నా చౌక్ లో బహిరంగ సభ జరుగుతుందని కావున ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వివిధ వర్గాల ప్రజలను ఆయన కోరారు...

## రాజుపేటలో ఘనంగా పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**మంగపేట, ఫిబ్రవరి16(ప్రజా జ్యోతి ):**రాజుపేట జిల్లాపరిషత్ సెకండరీ పాఠశాలలో 2006-2007 సంవత్సరం లో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు ఈ సందర్భంగా 18 సంవత్సరాల తర్వాత కలుసుకొని స్నేహితులు తమ జ్ఞాపకాలు పంచుకున్నారు.ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ మాట్లాడుతు భావోద్వేగాలకు లోనయ్యారు.తదనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఉపేందర్, జ్యోతి, లక్ష్మణ్, మైప. శంకర్, భద్రయ్య, రవీందర్, నారాయణ్, రాజ మల్లయ్య, ప్రభాకర్, అశోక్, అంజి రెడ్డి, రంగ నాథ స్వామీ పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు.

## పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి ఎస్.ఆర్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ భూమి పూజ.



**రాయపర్తి ,ఫిబ్రవరి 16, ప్రజా జ్యోతి.:** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు అది వారం రాయపర్తి మండలం మైలారం గ్రామంలో ముదిరాజ్ కులస్తుల వినతి మేరకు వారి ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి ఇటీవల హామీ ఇచ్చిన మేరకు అది వారం ఎస్.అర్.అర్. ఫౌండేషన్ ఆధ్వర్యంలో భూమి పూజ చేసి ముగ్గు పోసి నిర్మాణ పనులను ప్రారంభించినఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమం లో రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, బైరు యాకన్న, సంధి దేవేందర్ రెడ్డి, లేతకుల మహేందర్ రెడ్డి, గబ్బేట కొమురయ్య, కోలా సంపత్ ముదిరాజ్ సంఘము పెద్ద మనిషి బోయిని కొమురయ్య, సర్పంచ్ బోయిని కుమార్, ఉప సర్పంచ్ ఈర్ల మల్లయ్య,నాయకులు కనుకుట్ల సోమయ్య, బోయిని చిన్న కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.



**రాయపర్తి, ఫిబ్రవరి 16, ప్రజా జ్యోతి. :** రాయపర్తి మండల కేంద్రంలో బి.ఆర్.ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కాంతుల మల్లయ్య కుమారుడు రాజ శేఖర్ - పల్లవి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు మరియు ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి .ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి మధుకర్ రెడ్డి, రంగారెడ్డి మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.



**రాయపర్తి, ఫిబ్రవరి 16, ప్రజా జ్యోతి.:** రాయపర్తి మండలం వెంకటేశ్వరపల్లి గ్రామానికి చెందిన మంద పద్మ ఇటీవల మరణించగా ఆదివారం వారి ఇంటికి వెల్లి వారి చిత్ర పటానికి పూల మాల వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు .ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు ఉన్నారు.

# పేరుకే కిరాణం....ఆమ్మేది జోరుగా మద్యం

నిడమనూరు, ఫిబ్రవరి 16(ప్రజాజ్యోతి):నల్గొండ జిల్లాలోని పట్టణ ప్రాంతాలతో పాటుగా గ్రామాల్లో కూడా బెల్ట్ షాపుల మద్యం దందా జోరుగా "మూడు పువ్వుల ఆరు కాయలుగా" కొనసాగుతుంది. అక్రమ మద్యం వ్యాపారం బెల్ట్ షాపుల పై నిఘా పెట్టవలసిన అధికారులు, సిబ్బందితో లోపాయికారిగా బెల్టు షాపులు నిర్వహిస్తున్నారు. అంతేనా నిర్వాహకులతో సంబంధాలు పెట్టుకున్నారు. దీంతో బెల్టుషాపుల నిర్వహణ వ్యవహారం మూడు పుల్లులు, ఆరు క్వాటర్లుగా మారింది. ఫలితం బెల్టుషాపులు విచ్చలవిడిగా పెరిగిపోయాయి, బెల్టు షాపుల నిర్వాహకుల నుంచి అధికారులు, సిబ్బంది నెలవారీ మామూల్లు తీసుకుంటున్నారన్న విమర్శలు వస్తున్నాయి.పల్లెల్లో ఎక్కడ చూసినా బెల్టు షాపుల కిక్కు ఫుల్ గా కనిపిస్తుంది. ఏ గ్రామంలో చూసినా,ఏ తండాలో చూసినా బెల్టు షాపులు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. అనుమతులు లేకుండా విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారు. తనిఖీలు చేయాల్సిన ఎక్సైజ్ అధికారులు ముడుపులు తీసుకొని మౌనంగా ఉంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. నిడమనూరు మండలంలోని ప్రతి గ్రామంలో సుమారు 5-10 బెల్టు షాపులు



ఉన్నాయి. వాటి ద్వారా కిరాణా దుకాణాల్లో మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. దీంతో వయసుతో సంబంధం లేకుండా యువత మద్యానికి బానిస అవుతూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. యువత మద్యానికి బానిసై నేరస్తులుగా మారి పలు కేసుల్లో చిక్కుకుంటున్నారు. అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా బెల్టుషాపుల్లో నిర్వహిస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు కన్నెత్తి చూడకపోవడంలో అంతర్యమేమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. బెల్ట్ షాపుల్లో అంబారి శాఖ అధికారులకు భారీగా ముడుపులు ముడుతున్నట్లు సమాచారం. గ్రామంలో బెల్ట్ షాపు నిర్వహిస్తున్నారని సమాచారం తెలిసిన తూతూ మంత్రంగా తనిఖీలు చేపడుతూ అధికారులు చేతులు దులుపుకుంటున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. పల్లె ప్రాంతంలో ఎక్కడ చూసినా పుట్టగొడుగుల్లా బెల్ట్ షాపుల నిర్వహణ చేపడుతూ ధనార్జనే ధ్యేయంగా నిర్వాహకులు నిర్వహిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. అంతేకాకుండా ఒక్క బెల్టు షాపు నుంచి కొంతమంది అధికారులు భారీగా ముడుపులు ఇస్తున్నట్లు పలు ప్రాంతాల్లో బెల్ట్ షాపుల నిర్వాహకులే స్వయంగా ఆరోపించడం కొస మెరుపు. మద్యానికి బానిసై యువకులు చిన్నకూలి చేసుకుని జీవించే కుటుంబ జీవితాలు నాశనం అవుతున్నాయని ప్రభుత్వం బెల్టు షాపుల పై కఠినంగా చర్యలు తీసుకొని ఒక్క బెల్టు షాపు లేకుండా చేయాలని పలువురు మహిళలు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

## కేంద్ర బడ్జెట్ కు నిరసనగా 18,19 తేదీలలో సిపిఎం నిరసనలు



మిర్యాలగూడ, ఫిబ్రవరి 16,( ప్రజాజ్యోతి): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కు నిరసనగా ఈనెల 18, 19 తేదీలలో మండల కేంద్రాలలో ధర్నాలు నిర్వహించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు అన్నారు . ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో నియోజవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన బడ్జెట్లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని ఆరోపించారు. ఈ విషయంపై ప్రజలను చైతన్యపరిచేందుకు ధర్నాలు నిర్వహించాలని కోరారు. తెలంగాణకు బడ్జెట్ కేటాయింపులు అన్ని రంగాలలో కేంద్ర ప్రభుత్వం విస్మరించిందన్నారు . కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ఇచ్చిన ఆంధ్రప్రదేశ్ బీహార్ రాష్ట్రాలకు మాత్రమే బడ్జెట్లో వరాలు కురిపించారని, దేశంలో అనేక రాష్ట్రాలు ఉన్నాయని వాటి సంక్షేమం కోసం బడ్జెట్లో కేటాయింపులు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పై ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగట్టేందుకు ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఈనెల 18 మండల కేంద్రాలలో, 19న నియోజవర్గ కేంద్రాలలో ధర్నాలు నిర్వహించాలని కోరారు. 19వ తేదీన మిర్యాలగూడ నియోజకవర్గ కేంద్రంలో జరిగే ధర్నాకు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, వన్ టౌన్ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు పాదురీ శశిధర్ రెడ్డి, వినోద్ నాయక్, రేమిడాల పరశురాములు, రౌండి శ్రీనివాస్, ఆయూబ్, తిరుపతి రామ్మూర్తి, దయానంద్, కరిమున్నిసా, కోడి రెక్క మల్లయ్య, పల్లా బిక్షం, గోవర్ధనా, లక్ష్మీనారాయణ, వెంకట్ రెడ్డి, సైదా నాయక్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## నాంపల్లి మండలంలో 36,300 మంది ఓటర్లు




### 11 ఎంపీటీసీ,1 జడ్పిటీసీ స్థానాలు

నాంపల్లి, ఫిబ్రవరి,16(ప్రజా జ్యోతి):మండలంలోని 32 గ్రామ పంచాయతీల పరిధిలో 11 ఎంపీటీసీ, 1 జడ్పిటీసీ స్థానాలు ఉన్నాయని మండల పరిషత్ అభివృద్ధి అధికారి మేరీ స్వర్ణ కుమారి తెలిపారు. ఓటర్ల వివరాలు..ఇలా ఉన్నాయి. నాంపల్లి-3400, బండ తిమ్మాపురం - 3916, దామెర - 3084, దేవత్పల్లి- 1772, మెళ్లవాయి- 3432, మందాపురం -2134, ముష్టిపల్లి-2489, పస్నూరు- 3695, పెద్దాపురం- 4127, లింగోటం -4163, టీ పి గౌరరం- 4088 ఉన్నారని మండలం వ్యాప్తంగా మొత్తం 36,300 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు.

## షబ్బీర్ అలీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎండీ మజహర్



భువనగిరి,ఫిబ్రవరి 16(ప్రజాజ్యోతి) : తెలంగాణ ఎస్సీ ఎస్టీ ఓబీసీ మైనారిటీ అడ్వైజర్ మహమ్మద్,షబ్బీర్ అలీ గారిని సన్మానించిన,డిసిసి ప్రధాన కార్యదర్శి ఎండి మజాహర్ షబ్బీర్అలీ నివాసంలో కలిసి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. మంత్రివర్గ విస్తరణలో భాగంగా రాష్ట్ర మైనార్టీ మంత్రిగా అవకాశం,రావాలని అలాగే మైనార్టీ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసు కువెళ్లి పరిష్కరించాలని కోరడం జరిగింది.ఈ కార్య క్రమంలో ఎండి బషీర్ ఎండి ఇసాక్ ఎండి దిలావర్ ఎజాజ్ సాయి పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కుంభం కీర్తి రెడ్డి యువసేన అధ్యక్షులు వస్తుపుల సాయి కిరణ్



భువనగిరి,ఫిబ్రవరి 16(ప్రజాజ్యోతి) : భువనగిరి పట్టణంలోని అర్బన్ కాలనీ 15,వ వార్డుకు చెందిన నిరు పేద పెళ్లి కి తన సొంత నిధులు 5,000ఆర్థిక సహాయం అందజేసిన కేకే ఆర్ యువసేన అధ్యక్షులు, వస్తుపులసాయి కిరణ్,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్బన్ కాలనీ లో నివసించే గడ్డం,ధనమ్మ ఆర్థిక పరిస్థితి బాగ లేదని వారి కూతురి పెళ్ళికి,డబ్బులు అవసరం, ఉన్నాయని తెలిసి వెంటనే మానవతా దృక్పధంతో ఆర్థిక సహాయం అందజే యడం జరిగిందని అన్నారు. అలాగే భవిష్యత్ లో వారి కుటుం బానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని వారి కుటుంబానికి భరోసా కల్పించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమం మత్స్య కృష్ణ ,కమలాకర్ రెడ్డి,రాజ శేఖర్,వెంకటేష్ పాల్గొన్నారు

## అరుణోదయ యువజన సంఘం అధ్యక్షులుగా కొండమడుగు స్వామి

### సంఘం అభివృద్ధికి కృషి చేస్తా – అధ్యక్షుడు కొండమడుగు స్వామి



భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి) : మున్సిపాలిటీలోని ముక్తపూర్ గ్రామంలో అరుణోదయ యువజన సంఘం మాజీ అధ్యక్షుడు మీసాల శ్రీను ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అరుణోదయ యువజన సంఘం అధ్యక్షులుగా కొండమడుగు స్వామి ఉపాధ్యక్షులు కొండమడుగు శ్రీకాంత్ ప్రధాన కార్యదర్శి కొండమడుగు బాలకృష్ణ సహాయ కార్యదర్శి కొండమడుగు నరసింహ కోశాధికారి కొండమడుగు రమేష్ సాంస్కృతి కార్యదర్శి కొండమడుగు ప్రవీణ్ క్రీడల కార్యదర్శి పోతగాళ్ల కిషన్ కార్యవర్గ సభ్యులు పోతగళ్ళ మహేష్ కొండమడుగు నవీన్ కొండమడుగు శేఖర్ కొండమడుగు లింగస్వామి కొండమడుగు చైతన్య ఎన్నికయ్యారు. అనంతరం నూతన అధ్యక్షుడు స్వామి మాట్లాడుతూ యువజన సంఘం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని



తెలిపారు. అలాగే నూతన కమిటీకి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ యువజన సంఘం మాజీ అధ్యక్షులు కొండమడుగు రాజు పోతగాళ్ల ధనుంజయ దేవిగారి బాలయ్య కొండమడుగు రోషన్ యాదగిరి పోతగాళ్ల తరుణ్ కొండమడుగు ఆనంద్ ప్రభాకర్ ప్రసాద్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఆత్మరక్షణకు కరాటే ఎంతో దోహద పడుతుంది



### ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి,ఫిబ్రవరి 16(ప్రజాజ్యోతి) : భువనగిరి పట్టణం లోని గౌరీ మనోహర్ ఫంక్షన్ హాల్ లో కారటే పోటీలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తు శరీర ధారుఢ్యం, క్రమ శిక్షణతో పాటు ఆత్మరక్షణకు కరాటే ఎంతో దోహద పడుతుందని భువనగిరిలో జరిగిన,స్టాండర్డ్ సిటోరియా కరాటే క్లబ్ ఆవిర్భవించి 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇంటర్నేషనల్ ఆల్ స్టల్స్ కరాటే పోటీలను వారు ప్రారంభించారు. సర్టిఫికేట్స్,కరాటే పోటీలలో విజేతలకు మెడల్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రం థాలయ చైర్మన్ అవేస్ చిస్తీ మాజీ మున్సిపల్ చైర్మన్ లు పోతమ్ శెట్టి వెంకటేశ్వర్ల,బర్రె జహంగీర్,కరాటే మాస్టర్ బాలరాజుతో పాటు సీనియర్ కరాటే మాస్టర్స్ వెంకట్,ఎర్ర జాన్సన్,ముత్యాలు, పవన్,గీత యా దగిరి,అంజనేయులు, జంగయ్య,శ్రీను,సైదులు,రమేష్ పాల్గొన్నారు.



## చిన్న గట్టు లింగమంతుల జాతర సందర్భంగా రాష్ట్ర స్థాయి రెండు పాల పండ్ల ఎడ్ల పందెలు ప్రారంభం







### ప్రారంభించిన టిపిసిసి డెలిగేట్స్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి

కోదాడ టౌన్ ,ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి): చిన్నగట్టు లింగమంతుల జాతర సందర్భంగా మండల పరిధిలోని నల్లబండ గూడెం గ్రామంలో రాష్ట్రస్థాయి రెండు పాల పండ్ల ఎడ్ల పందెలను టిపిసిసి డెలిగేట్స్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కనగాల నాగేశ్వరరావు, కొనుగుంట్ల రవికుమార్, మల్లెల బ్రహ్మయ్య, తక్కెళ్ళపాడు సర్పంచ్ కసుకుర్తి శ్రీనివాసరావులు పాల్గొన్నారు. ముఖ్య అతిధులను నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమాన్ని తిలకించడానికి పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో యరమాల బెంజిమాన్, మాజీ ఎంపీటీసీ ఎర్రమల క్రాంతి కుమార్, మాగంటి ముత్తయ్య, శరభయ్య, రంగారావు, మేకల ప్రతాప్, శ్రీను, గోపీనాథ్, కోళ్లూరి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



### కోదాడలో ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్ ప్రచారం

### మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

### మాజీ ఎమ్మెల్సీ, ప్రస్తుత ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్

కోదాడ టౌన్ ,ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి): ఉపాధ్యాయులు అధ్యాపకులు ఎదుర్కొంటున్న సమస్యలు అన్నింటినీ పరిష్కరించేందుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్సీ, ప్రస్తుత ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్ అన్నారు. ఫిబ్రవరి 27న జరిగే వరంగల్ నల్గొండ ఖమ్మం ఉపాధ్యాయ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం కోదాడ పట్టణంలో పలువురు ఉపాధ్యాయులను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా జాక్టో సంఘ





నాయకులతో కలిసి మాట్లాడుతూ తనను గెలిపిస్తే ఉపాధ్యాయులు కోరుకుంటున్న సిపిఎస్ రద్దు, హెల్త్ కార్డులు, మెరుగైన పి ఆర్ సి



ఇప్పించడంతోపాటు మోడల్ స్కూల్స్, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు.ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి భర్తీ చేయిస్తానన్నారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమి చెందినప్పటికీ ఆరేళ్లుగా ఉపాధ్యాయ ఉద్యోగులతో ఉంటూ వారికి మద్దతుగా నిలిచాను అన్నారు. ఈ సమావేశంలో ఎస్ టి యు అధ్యక్షా కార్యదర్శులు ఓరుగంటి నాగేశ్వరరావు, బంధం వెంకటేశ్వర్లు, కెవి సత్యనారాయణ, ఆర్ శ్రీనివాసరావు, ఆర్సి రెడ్డి, వెంకటేశ్వర్లు, చందులాల్, భాస్కర్, రూప్లా, ఆదినారాయణ, అంకిరెడ్డి, కాశీం, చంద్రశేఖర్,నరసింహారావు, రామాంజనేయులు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ ,ఉద్యోగ సమస్యలపై ప్రశ్నించే గొంతుకులను శాసన మండలికి పంపించండి

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: విద్యా సమస్యలు,నిరుద్యోగ సమస్యలు తెలిసిన వ్యక్తి,విద్యావేత్త,సామాజిక ఉద్యమకారుడు,తన 19 సంవత్సరాల ఉద్యోగానికి రాజీనామా చేసి సమస్యల పరిష్కారానికి ముందుకు వచ్చిన ప్రసన్న హరికృష్ణను గెలిపించి,శాసనమండలికి పంపాలని నిరుద్యోగ హక్కుల నేత,అశోక అకాడమీ డైరెక్టర్ అశోక్ కుమార్ ను పిలుపునిచ్చారు. మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ నిరుద్యోగులు ఉద్యోగులు పట్టభద్రులు బిఎస్పి బలపరిచిన అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ కు 3వ నెంబర్ పై మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు తెలంగాణ రాష్ట్రం వచ్చిన నిరుద్యోగ సమస్యలు ఎట్లా ఉన్నాయో అట్లనే ఉన్నాయి. గత టీఆర్ఎస్ ప్రభుత్వం,ప్రస్తుత ప్రభుత్వం నిరుద్యోగులకు తీవ్రమైనటువంటి అన్యాయ చేస్తున్నాయి. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పేసి కేవలం 12 వేల ఉద్యోగాలే ఇప్పటివరకు నింపడం జరిగింది. అలాగే ఉద్యోగులకు సంబంధించి 317 జీవో తీసుకొచ్చి



ఇబ్బందుల గురి చేశారన్నారు. అలాగే ఉద్యోగులు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కూడా ఇవ్వలేని పరిస్థితులలో ఇవాళ్ళ రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగుతున్నాయన్నారు. ఈ విద్యార్థుల గురించి,నిరుద్యోగుల గురించి మాట్లాడే నాథుడే కరవయ్యారని, 19 సంవత్సరాలుగా ఉద్యోగ జీవితాన్ని కొనసాగించిన,అలాగే ఒక లెక్చరర్ గా పనిచేసినటువంటి ప్రసన్న హరి కృష్ణకి నిరుద్యోగ సమస్యలు,విద్యార్థుల సమస్యలు,ఉద్యోగుల సమస్యలు తెలిసిన వ్యక్తి,మేధావి యూనివర్సిటీలలో చదువుకున్నటువంటి వ్యక్తి అయినటువంటి ప్రసన్నను గెలిపిస్తే చట్టసభల్లో వాళ్ళ తరఫున తమ వానిని వినిపించి వాళ్ళ గలాన్ని వినిపించి,వాళ్ళ సమస్యల పరిష్కారానికి ఆయన ముందుండి పోరాడుతారని స్పష్టం చేశారు. డబ్బుల సంచులతో వస్తున్న బీజేపీ,కాంగ్రెస్ వ్యక్తులను గెలిపిస్తే వాళ్ల ఆస్తులు పెరుగుతాయి తప్ప సమస్యలు పరిష్కారం కావన్నారు.ప్రభుత్వ బడి మూత పడుతుంది,కార్పొరేట్ రాజ్యమేలుతుందని జీవో 46, జీవో 29, జీవో 317లతో నిరుద్యోగులను,ఉద్యోగులను రోడ్డున పడేశారన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఓయూ విద్యార్థి నేత సుకేశ్,బంజారా శక్తి మూవ్ మెంట్ రాష్ట్ర యువజన అధ్యక్షులు దేవేందర్ జాదవ్,రవినాయక్,వినోద్ నాయక్ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గంగాధర్,ప్రవీణ్ రాజ్,నాగరాజు ప్రణీత్,రంజీత్ పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న వారినే గెలిపించండి

. . . ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి తిరుమల రెడ్డి ఇన్నారెడ్డి



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అభ్యర్థిని ఎమ్మెల్సీగా ఎన్నుకోవాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి తిరుమలరెడ్డి ఇన్నారెడ్డి కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ముందుగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఆశలతో కలలతో ఉద్యోగ ఉపాధ్యాయులుగా భవితను ప్రారంభించిన ఉపాధ్యాయులకు పిఎఫ్ ఆర్ డి ఏ అనే నూతన చట్టం ద్వారా పెన్షన్ విధానం అంధకారమయం చేసి ఆశలను ఆవిరి చేసిందని,ఇందుకోసం ఒక్కరైతే ఒంటరే...ఒక్కటైతే ఉప్పెనే అనే నినాదంతో సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయుల భద్రత భరోసాని తన బాధ్యతగా మొదలెట్టిన ఈ సిపిఎస్ వ్యతిరేక మహోద్యమ ప్రయాణం అంచెలంచెలుగా ఎదిగి ఐదు రాష్ట్రాలలో పాత పెన్షన్ పునరుద్ధరణకు నాంది పలికిందని, అదేవిధంగా తెలంగాణలో కూడా తాను ఎమ్మెల్సీగా భరిలో ఉన్నానని,తనను గెలిపిస్తే తప్పకుండా సిపిఎస్ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరణకు పాటుపడతానని, ఉపాధ్యాయ ,ఉద్యోగులకు హామీ ఇచ్చారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో నల్లగొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయ నియోజకవర్గ లలో తనను ఓటు ద్వారా గెలిపించుకుని సిపిఎస్ మహమ్మారిని అంతం చేసే మరో అడుగు దూరంలో ఉన్నామని ప్రతి ఒక్కరూ నూటను తమ బాధ్యతగా భావించి తనను గెలిపించాలని తప్పకుండా నిరుద్యోగ,ఉద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని తెలిపారు.

## కులగణన జరిగితే వాటాల గురించి ప్రశ్నిస్తారని ఎంపి అర్వింద్ భయపడుతున్నారు



. . . జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:కులగణన చేయడం ద్వారా ఎవరి వాటా ఎంత అని తెలిస్తే తమ ఉనికికే ప్రమాదం అవుతుందని,ప్రతి ఒక్కరు తమ వాటా అడుగుతారని అరవింద్ భయపడుతున్నాడని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి అన్నారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో అదివారం మానాల మోహన్ రెడ్డి విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కుల గణన చెయ్యలా వద్దా అని బండి సంజయ్,అరవింద్ చెప్పాలని,బీసీ లో మైనారిటీలు ఎలా ఉంటారని బీజేపీ ప్రశ్నిస్తుందని,మరి మోదీ ప్రవేశ పెట్టిన ఈడబ్ల్యుఎస్ కోటాలో మైనారిటీలు లేరా అని ప్రశ్నించారు. అరవింద్ వారి స్థాయిని మరిచి మాట్లాడుతున్నారని,కాంగ్రెస్ పార్టీ పని అయిపోయిందని,కాంగ్రెస్ పార్టీపై వ్యతిరేకత వచ్చిందని,కుల గణన విషయంలో బీజేపీ పాత్ర ముఖ్యంగా ఎంపి యొక్క అభిప్రాయం ఏంటి అని ఆయన ప్రశ్నించారు. జిల్లాకు అప్పుడప్పుడు వస్తూ ప్రభుత్వంపై మాట్లాడితే ఉరుకునేది లేదు అన్నారు. కాంగ్రెస్ పార్టీకి,ఎమ్మెల్సీ అభ్యర్థి లేడా అని మాట్లాడుతున్నాడని ఇది అరవింద్ కు బుద్ధిలేని తనానికి నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ, అభ్యర్థి నరేందర్ రెడ్డి అని జిల్లా పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని,ఉపాధ్యాయ ఏమ్మెల్సీకి సంబంధించి ఉపాధ్యాయులకే వదిలేశామన్నారు. ప్రతి నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నామని ఆయన అన్నారు. బీజేపీ అనేది ఒక జుటా బద్మాష్ పార్టీ అని,బీసీలుగా ఉన్న బీజేపీ నాయకులు బీసీ కులగణనను వ్యతిరేకిస్తున్నారని అది వాళ్ల పిచ్చితనానికి నిదర్శనం అని ఆయన అన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో కాంగ్రెస్ నేతలు కేశవేణు,నరాల రత్నాకర్,రామార్తి గోపి,ఎన్ఎస్ యూఐ అధ్యక్షులు వేణు రాజ్, రాజ నరేంధర్ గౌడ్,జావీద్ ఆక్రం,గడుగు రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ జన్మదినం సందర్భంగా వృక్షార్చన పోస్టల్ ఆవిష్కరణ



రామారెడ్డి ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి) : కేసిఆర్ జన్మదినం సందర్భంగా వృక్షార్చన పోస్టర్ ఆవిష్కరించిన ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జజాల సురేందర్ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినం ఈ నెల 17న పురస్కరించుకొని గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా ప్రతి ఒక్కరూ మూడు మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతలు చేపట్టాలని ఎల్లారెడ్డి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జజాల సురేందర్ కోరారు.రాష్ట్రం, దేశంతో పాటు సమస్త భూగోళాన్ని నివాసయోగంగా మార్చాలని సంకల్పంతో గ్రీన్ ఇండియా చాలెంజ్ నిర్వహిస్తున్న ఈ మహత్తర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ మూడు మొక్కలు నాటి,నాటి మొక్కతో సెల్ఫీ దిగి 9000365000 నెంబర్ కు వాట్సప్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ బోజ నారాయణ, ఎల్లారెడ్డి అసెంబ్లీ ఇంచార్జి సంతోష్ రావు, రామారెడ్డి మండల ఇంచార్జి జీర్ల పాల మల్లేశ్, కపిల్ రెడ్డి, మార్కంటి బుచ్చన్న, నగర్ మాజీ సర్పంచ్ శ్రీనువాస్,వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీలు పార్టీ నాయకులు గొల్లపల్లి మాజీ అధ్యక్షుడు జీర్ల సత్యనారాయణ, మాజీ యూత్ అధ్యక్షుడు జీర్ల సాయి, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డిది టైం పాస్ పాలన



. . . బీ ఆర్ ఎస్ పార్టీకి నూకలు చెల్లాయి

. . . ఉద్యోగాలు ఇవ్వని కాంగ్రెస్ సర్కార్ కు నిరుద్యో గులు ఎందుకు ఓటేయ్యాలి

. . . రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: కాంగ్రెస్ సర్కార్ నిర్వహించిన కులగణన పై రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. జిల్లా కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లడారు. ముస్లింల కోసమే కులగణన చేశారని ఆరోపించారు. కులాల మధ్య చిచ్చు పెడుతు కుల రాజకీయాలు చేస్తున్నారన్నారు. బీసీల జాబితాలోకి ముస్లింలను చేర్చి వారి పొట్టగొడుతున్నారని విమర్శించారు. బీసీల హక్కులను హరింపజేయడం రాహుల్ గాంధీ రోల్ మోడల్ లా అని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలకు అభ్యర్థులు కరువ య్యారన్నారు. బీ ఆర్ ఎస్ పార్టీకి రాష్ట్రంలో రాజకీయంగా నూకలు చెల్లాయన్నారు. దేశమంతా బీజేపీ గాలి వీస్తోందని, ఎమ్మెల్సీ ఎన్నిక రాష్ట్ర రాజకీయాల్లో మలుపు కాబోతోందన్నారు. ఉద్యోగాలు ఇవ్వని కాంగ్రెస్ సర్కార్ కు నిరుద్యో గులు ఎందుకు ఓట్లెయాలన్నారు. టీచర్లకు డీఏ లు, పీఆర్సీ లు ఇవ్వకుండా ఓట్లు ఎలా అడుగుతారని నిలదీశారు. కుల గణన పై చిత్త శుద్ధి లేకనే రేవంత్ రీ సర్వే చేపడతున్నారన్నారు. ఏడాది గడిచిన రూ.8000 కోట్ల ఫీజు రీయింబర్స్ బకాయిలు చెల్లించకుండా ఎందుకు జాప్యం చేస్తున్నారన్నారు. నిరుద్యోగ యువతను కేసీ ఆర్ మోసం చేశాడన్నారు. రేవంత్ రెడ్డి టైం పాస్ పాలన చేస్తున్నారని విమర్శించారు. కార్య క్రమంలో ఎంపీ ధర్మపురి అర్వింద్, అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా, బీజేపీ జిల్లా అధ్యక్షు డు దినేశ్, ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి, పట్టభద్రుల బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి, టీ చర్ బీజేపీ అభ్యర్థి మల్క కొమురయ్య , కార్యకర్తలు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ శిక్షణ తరగతుల్లో జిల్లా అధ్యక్షులు విపుల్ గౌడ్



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:కొత్తగా ఎన్నుకోబడిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గసభ్యులు,జిల్లా అధ్యక్షులు ,నియోజకవర్గ అధ్యక్షులకు మూడు రోజులపాటు శంషాబాద్ లో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు.ఢిల్లీ నుండి వచ్చిన ప్రత్యేక బృందం నాయకులకు శిక్షణ ఇస్తున్నారు. ఈ నెల 16 నుండి 18వ తేది వరకు శిక్షణ తరగతులు జరుగుతాయన్నారు. ఈ శిక్షణలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్ తో పాటు రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరాల నీహార్,నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ అధ్యక్షులు ఆశల మహీందర్ ఉన్నారు.

# తెలంగాణ బాపు కేసిఆర్ పుట్టిన రోజు...!

- తెలంగాణ మలి ఉద్యమ దశ రూపశిల్పి..!
- ప్రత్యేక తెలంగాణ కోసం ఉద్యమించిన ఉద్యమ సింహం..!
- ప్రజా జ్యోతి ప్రత్యేకం..!







రామారెడ్డి ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి) :తెలంగాణలోని అన్ని వర్గాలను ఉద్యమ బాటపట్టించడంలో కేసీఆర్ తనదైన శైలిలో తెలంగాణ మలి దశ ఉద్యమాన్ని ఎంతో కసరత్తు చేశారు. అన్ని రంగాల అవసరాలను, దుస్థితిని అధ్యయనం చేశారు. అందుకు అనుగుణంగానే పోరాటాలలో పాల్గొంటూ వచ్చారు. 2003 లో జగ్జీవన్ రామ్ విగ్రహం దగ్గర జీవో 610 కోసం చేపట్టిన ధర్నాలో కేసీఆర్ కు ఉద్యమకారులు మద్దతుగా నేను సైతం అంటూ ప్లకార్డులు పట్టుకుని అన్ని రకాల ఉద్యమ లతో ఉద్యమానికి ఊపిరి పోశారు.

**కేసిఆర్ ఉద్యమ బాట...!** కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు 14 ఏండ్ల పాటు ఉద్యమాన్ని అత్యంత శాంతియుత మార్గంలో విజయవంతంగా నడిపించిన యోధుడు తెలంగాణ ఉద్యమం కోసం సమాజంలోని అన్ని వర్గాలనూ ఒక్కతాటిపైకి తెచ్చిన అరుదైన ప్రతిభాశాలి, అనూహ్య పోరాట పంథాల రూపశిల్పి కల్వకుంట్ల తారక రామారావు,బహుముక ప్రజ్ఞ, నిరంతర అధ్యయనం,విస్తృత రాజకీయ ల పై అనుభవం కలబోసుకున్న అరుదైన జననేత కేసిఆర్, ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించింన దశ ఉద్యమంలో మరుపురాని ఘట్టానికి ఊపిరి పోశారు.

**ఉద్యమానికి విస్తృత ప్రచారం..!** ఉద్యమంలోకి జన ప్రవాహం ఈ రెండింటిని ఒకేసారి సాధించే లక్ష్యంతో చేపట్టినదే రాజీవ్ రహదారి దిగ్బంధనం. ఉత్తర తెలంగాణకు గుండెకాయలాంటి రాష్ట్ర రహదారిని పోరాట వేదికగా ఎంచుకోవటంలోనే కేసీఆర్ తో పాటు తెలంగాణ ఉద్యమకారుల చాణక్యం దాగుంది. అంతర్రాష్ట్ర రహదారిని దిగ్బంధిస్తే తెలంగాణ ఉద్యమం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారుతుంది. అంతేగాక ఆ రహదారి వెంట ఉన్న గ్రామాల, పట్టణాల ప్రజలందరూ ఉద్యమంలోకి వస్తారు. 2006 డిసెంబర్ 29న చేపట్టిన ఈ పోరుబాట అటు ప్రజలకు, ఇటు ఉద్యమానికి నూతనోత్తేజాన్ని ఇచ్చింది.

**రాజకీయ వ్యూహాలు హైదరాబాద్ కేంద్రంగా...!**రాజకీయ వ్యూహాలు పన్నటంలో కేసీఆర్ తో పాటు తర్వాతే ఎవరైనా..! ఆలోచనలను అంచనా వేయటం ఎవరివల్లా సాధ్యం కాదు. వేసే ప్రతి అడుగూ విజయ తీరానికి బాటలు వేసింది. ఎన్నో పోరాట రూపాల ద్వారా తెలంగాణ ఉద్యమాన్ని ఉరుకులు,
పరుగులు పెట్టించిన కేసీఆర్ ఇందిరాపార్క్ దగ్గర 2008 జులై 2న ధర్నాకు యావత్ తెలంగాణ ప్రజలకు పిలుపునిచ్చారు. 610 జీవో అమలు కోసం కేసీఆర్ నేతృత్వంలో చేపట్టిన ధర్నా ఇది. ఉద్యోగుల సమస్యల పట్ల ఎంతో అవగాహన ఉన్న కేసిఆర్ ఉద్యమంలోకి వారందరినీ భాగస్వాములను చేసిన సందర్భం చాలా గొప్పది.ఇది ఎంత విజయవంతమైందంటే కేంద్ర ప్రభుత్వంతో పాటు సమైక్య పాలకులకు వణుకు పుట్టించింది.

**ధర్నా అంటే ప్రభుత్వాలు దర్నా అనే స్థితికి..!** కేసీఆర్ తో పాటు ఉద్యమాన్ని ఉరుకులు పరుగులతో తీసుకెళ్లగలిగారు.సమైక్య పాలనలో అనాథగా మారిన తెలంగాణకు అమ్మప్రేమ అందించాలన్న
మానవీయ ఆలోచనల్లోంచి ఆకృతిదాల్చినదే తెలంగాణ తల్లి. ఉమ్మడి పాలనలో ఉనికిని గుర్తించని తెలంగాణకు స్పష్టమైన రూపురేఖలను ఇచ్చి జనం మనస్సుల్లో ఉన్నత స్థానం కల్పించారు కేసిఆర్. ఆత్మగౌరవ నినాదంతో చేపట్టిన తెలంగాణ ఉద్యమం ఉధృతం చేయటానికి ఎంచుకున్న ఎత్తుగడే అని చెప్పవచ్చు.

**శాంతి భద్రతలకు విఘాతం కాకుండా....!**ఉద్యమమంటే చేపట్టిన చోటే వండుకుంటాం, వండు కుంటం వంట వార్పు అన్న రీతిలో 2006లో రాజీవ్ రహదారి దిగ్బందం చేశారు. ఎక్కడా శాంతిభద్రతలకు విఘాతం కల్పించకుండా, ఉద్యమం పట్ల ఎవరికైనా సానుభూతి పుట్టేలా పోరాటాలు నడిపించడంలో ఎక్కడికక్కడ ఉద్యమకారు లంతా వంటలు వండుకుని తింటూ రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలకు జలక్ ఇచ్చారు. స్థాయీబేధం లేకుండా నాటి రాజకీయ ప్రముఖులంతా కేసిఆర్ తో సహా రోడ్లపైనే భోజనాలు చేశారు.

**ప్రత్యేక రాష్ట్ర ఉద్యమమే ఎజెండాగా....!**తెలంగాణ రాష్ట్ర సమితిని 2001 ఏప్రిల్ 27న చంద్రశేఖర రావు హైదరాబాద్‌లో ప్రారంభించారు. ప్రథమ వార్షికోత్సవాలను నల్లగొండలో 2002 ఏప్రిల్ 26న నిర్వహించినరు.

**ఉద్యమంలో నే జన్మదిన వేడుకలు..!** అహర్నిశలు పోరాడి తొలిసారి 2007 జూలై 24 న తన పుట్టిన రోజు వేడుకలను అందరి సమక్షంలో జరుపుకున్నారు. కేక్ కట్ చేసి పుట్టిన రోజు సంబురం జరుపుకున్న సందర్భం,తెలంగాణ సాధనకు కేసిఆర్ చేయని పోరాటం లేదు. ఏ పోరాట రూపం చూసినా సుదీర్ఘ అనుభవం కండ్లకు కడుతుంది. సిద్దిపేట నుంచి వరంగల్ వరకు ఉద్యమ పోరు లో చురుకైన పాత్ర
వహించారు.తెలంగాణ రాష్ట్ర సమితి ప్రారంభించిన రెండేండ్ల తర్వాత కేసీఆర్ తో పాటు సైకిల్ యాత్రకు పిలుపు
నిచ్చారు. దారి పొడవు
నా ప్రజలతో తెలంగాణ అవసరాన్ని చెప్తూ యాత్ర విజయవంతంగా సాగింది.

**ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లటం కోసం...!**
అంత ఆషామాషీ వ్యవహారం కాదు. ఈ విషయం బాగా తెలిసిన కేసిఆర్ అందుకే ఉద్యమకారులకు నిరంతరం ఏదో ఒక యాక్టివిటీ కల్పిస్తూ వచ్చారు. ఓ వైపు సమైక్య పాలకుల ఎత్తుగడలతో, ధనబలం, అధికారంతో, రాజకీయ పలుకుబడితో తెలంగాణను అడ్డుకుంటుంటే,ఉద్యమకారుల్లో భయాన్ని పోగొట్టి, వారిలో చైతన్యాన్ని నింపేందుకు జాగరణ సేనను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా అవసరమైతే దేనికైనా సిద్ధమన్న సంకేతాన్ని పాలకులకు పిలుపునిచారు.
అనడంలో అతిశయోక్తి లేదు 2005లో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

**అధికారంలోకి వచ్చాక..!**ఎన్నో సంక్షేమ పథకాలను
ప్రవేశపెట్టారు. అయితే అవన్నీ ఓట్ల కోసం ఆలోచించి చేసినవి కావు. ఓ వైపు ఉద్యమాన్ని నడిపిస్తూనే అణగారిన వర్గాల గురించి విస్తృత అధ్యయనం చేశారు. 2003 అక్టోబర్ 17న ఉద్యమంలో భాగంగానే దళిత్ ఎంపవర్‌మెంట్‌పై వర్క్‌షాప్ నిర్వహించారు. పేదరిక నిర్మూలనకు ఏం చేయాలో నాడే ఓ నిర్ణయానికొచ్చారు అణగారిన వర్గాల స్వావలంబనకు అంకురార్పణ అప్పుడే జరిగింది. దళితబంధు ఆలోచన ఆనాటిదే..!

**యావత్తు తెలంగాణ కోసం..!** ఉద్యమిస్తున్న కాలం.తో పాటు తన వంతు సహాయం చేపట్టిన మహోత్తర పోరాటంలో సమస్త వర్గాలకు పలికిన ఆహ్వానం. ఈ సందర్భంగా గుండె గుండెన గులాబీ జెండా నిండాలన్న నినాదన్ని ఇచ్చిన కేసిఆర్ పిలుపుకు సంకేతం అని విశ్లేషకులు మేధావులు, అభిప్రాయపడుతున్నారు. కాంగ్రెస్ నాయకులు చెప్పే విషయం తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ అయితే, తెలంగాణ ప్రాణం పోసింది కేసీఆర్ అని మేధావి

## ప్రసన్న ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్న పద్మదేవేందర్ రెడ్డి



**మెదక్ (ప్రజాజ్యోతి )**పాపన్నపేట మండల కేంద్రంలోని ప్రసన్నఆంజనేయ స్వామి ఆలయ పునః ప్రతిష్ట మహోత్సవాలలో పాల్గొన్న మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే గారిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తాజా మాజీ సర్పంచ్ గురుమూర్తి గౌడ్, ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి,నాయకులు సుభాష్ చంద్ర గౌడ్, పండరి గౌడ్, భూమా గౌడ్,బద్రి మల్లేశం అంతోని, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## భాజాపా ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపే లక్ష్యం





ఇంటింటా ముమ్మర ప్రచారం
మండల అధ్యక్షులు పంతులు హరీష్

**కొల్చారం( ప్రజాజ్యోతి )**కొల్చారం మండల కేంద్రంలో మెదక్, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, టీచర్ ఏమ్మెల్సీ మరియు పట్టభద్రుల ఏమ్మెల్సీ ప్రచారంలో భాగంగా ఇంటింటాప్రచారం చెశారు.ఈ కార్యక్రమంలో కొల్చారం మండల అధ్యక్షులు పంతులు హరీష్ ,ఏమ్మెల్సీ టీచర్స్ ఇంచార్జ్ గిరి. గ్రాడ్యుయేట్స్ ఇంచార్జ్ ఎంచర్ల శేఖర్ యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్, గుండు నాని , బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు పల్లె రవి కాంత్. కొల్చారం బూతు అధ్యక్షులు తమ్మలి సంతోష్, సంగాయిపేట బూత్ అధ్యక్షులుఆకుల ఆంజనేయులు, రంగంపేట బూతు అధ్యక్షులు పోచందర్ , సీతారాం తాండ బూత్ అధ్యక్షులు,మలవత్ అంజి. వరిగుంతం బూత్ అధ్యక్షులు అరుణ్, అంశానిపల్లి బూత్ అధ్యక్షులు వడపల్లి రామకృష్ణ , రాంపూర్ భూత అధ్యక్షులు ఆకుల కృష్ణ , సీనియర్ నాయకులు రవి గౌడ్,ఏగొండ, తదితరులుపాల్గొన్నారు.

## 53 ఏళ్ల తర్వాత... స్నేహితుల కలయిక!



చదువులమ్మ సేవలో

**మెదక్ (ప్రజాజ్యోతి )** ఎక్కడో పుట్టారు.. ఎక్కడో పెరిగారు.. కానీ చదువులమ్మ చెట్టు నీడ లో చేరి వారంతా ఆదివారం ఒక్కటయ్యారు. మెదక్ పట్టణంలో, ఇంటర్మీడియట్ మొదటి బ్యాచ్ 1972, చదువుకున్న క్లాస్మేట్స్ అందరూ హైదరాబాదులో కలుసుకున్నారు. చాలా ఉన్నత స్థానంలో ఉన్నారు.సరోజిని దేవి విద్యాసంస్థల చైర్మన్ ఆర్. జనార్ధన్ రెడ్డి,రిటైర్డ్ టిఎస్.పి.సి.డి.ఎల్. డైరెక్టర్ తౌట శ్రీనివాస్, వివి సిల్క్స్ వనపర్తి వెంకటేశం, అల్లెంకి సుదర్శనం, వెంకటేశం, మేడిశెట్టి కుమార్, ఎస్.టి.ఓ. జగన్నాథం, డా. రామరాజు, నిజామాబాద్ విద్యాసంస్థల అధినేత క్రిష్ణయ్య, రిటైర్డ్ సబ్ ట్రెజరరీ అధికారి కోలిగడ్డ నర్సింలు, కో ఆపరేటివ్ బ్యాంక్ రిటైర్డ్ మేనేజర్ ఆకుల బిక్షపతి తదితరులు పాల్గోన్నారు.

## పలు వివాహ వేడుకల్లో పాల్గొన ఎమ్మెల్యే మాణిక్ రావు



**జహీరాబాద్, ఫిబ్రవరి 16( ప్రజా జ్యోతి న్యూస్ )** నియోజకవర్గ పరిధిలోని పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించిన జహీరాబాద్ శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావు, ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, మాజి మార్కెట్ చైర్మన్ గుండప్ప, డిఆర్ యూసీసీ మెంబర్ షేక్ ఫరీద్, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, పాక్స్ చైర్మన్ మచ్చేందర్ సీనియర్ నాయకులు నామ రవికిరణ్, మాజి కేతకీ సంగమేశ్వర స్వామి వారి ఆలయ చైర్మన్ నర్సింహ గౌడ్, హాజరైన మాజి సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మెనూ పగడ్బందీగా అమలు చేయడం హర్షనీయం

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**మెదక్ (ప్రజాజ్యోతి )16 ఫిబ్రవరి,2025,:** జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలో మెనూ పగడ్బందీగా అమలు చేయడం హర్షనీయమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.ఆదివారం మెదక్ మండలంలో రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్నతెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల మరియు జూనియర్ కళాశాల ను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా కలెక్టర్ వంట కొరకు వినియోగిస్తున్న కూరగాయలను, పప్పు దినుసులను పరిశీలించినఅనంతరం . విద్యార్థినీలతో మాట్లాడారు. భోజనం రుచికరంగా ఉంటున్నదా, మెనూ ప్రకారం పెడుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని సంక్షేమ పాఠశాలలు వసతి గృహాల్లో మెనూ సమర్ధవంతంగా అమలవుతుందని తెలిపారు. అన్నారు.విద్యార్థుల పట్ల తమ స్వంత పిల్లల్లా శ్రద్ధ వహిస్తూ, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం, మెరుగైన విద్యాబోధన, సరైన వసతి సదుపాయాలను కల్పించాలన్నారు. క్షేత్రస్థాయిలో పాఠశాలలను తనిఖీ చేసినప్పుడు విద్యార్థినీ విద్యార్థుల సామర్థ్యాలు ప్రశ్నలతో సమాధానాలు రాబట్టగా విద్యా నైపుణ్యాలు మెరుగుపడుతున్నాయని కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.సమయానికి ఆహారం, నిద్ర అవసరమని అప్పుడే ఆరోగ్యంగా ఉంటామన్నారు. తద్వారా విద్యపై ఆసక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు సంబంధించి సిబ్బంది పాల్గొన్నారు

# కెసిఆర్ తోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యం..


మండుటెండల్లో హల్దీ వాగులో గోదావరి జలాలను పరిచిన ఘనత కేసీఆర్ ది కదా..!!
తెలంగాణలో పాడి పంటలతో సస్యశ్యామలం చేసిన ఘనత కేసిఆర్ ది కదా..!!
స్థానిక ఎన్నికలలో ప్రజలు ఆలోచించి ఓట్లు వేయాలి.
బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కోదండ కృష్ణ గౌడ్.



**మెదక్ జిల్లావెల్దుర్తి (ప్రజా జ్యోతి) ప్రతినిధి. ఫిబ్రవరి 16. :** కెసిఆర్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కోదండ కృష్ణ గౌడ్ అన్నారు. ఆదివారం వెల్దుర్తి లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు... ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మోసపురిత వాగ్దానాలు ఇచ్చారని, ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో మోసపోయి అనేక కష్టాలు పడుతునామన్నారు.. 50 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో, 15 సంవత్సరాల టీడీపీ పాలనలో వేలాది మంది రైతులను పొట్టన పెట్టుకున్నారని, వ్యవసాయకరెంట్ బిల్లు కట్టకపోతే ట్రాన్స్ఫార్మర్లు బిల్ కట్టేవరకు బందు పెట్టిందని, రైతు మరణిస్తే ఆకుటుంబం వీధిలో పడ్డది నిజమే కదా ఆయన ప్రభుత్వం నుప్రశ్నించారు.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడగానే కెసిఆర్ హయాంలో హల్ది వాగుపైన 14 చెక్ డ్యాములు నిర్మించి రైతులు సాగుచేసిన పంట పొలాలకు నీరు అందించిన ఘనత కేసిఆర్ కే దక్కిందన్నారు. 10 సంవత్సరాల క్రితం వెల్దుర్తి లో ఒకే ఒక సబ్ స్టేషన్ ఉండేదని, బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రామాయిపల్లి, ఉప్పులింగపూర్, దామరంచ, అందుగులపల్లి గ్రామాలలో విద్యుత్ సబ్స్టేషన్లను నిర్మించారని ఆయనకు చేశారు, రైతుల పంట పెట్టుబడి సహాయం, అందుబాటులో ఎరువులు, రుణమాఫీ, రైతు మరణిస్తే తక్షణమే రైతుభీమా పథకం కింద రూ. 5 లక్షలు, వృద్ధులకు రూ. 2016, వికలాంగులకు రూ. 3016, నిరుపేద ఆడబిడ్డల పెళ్లిలు చేయాలంటే భారం కావద్దని ఉద్దేశంతో కేసిఆర్ కల్యాణలక్ష్మి పథకం ఏర్పాటుచేసి రూ. 1లక్ష 16వేల రూపాయలు, 13000వేల రూపాయలతో కెసిఆర్ కిట్టు వంటి పథకాలను అమలుచేసి నిరుపేద ప్రజలకు ఎంత అండగా నిలిచారని ఆయన కొనియాడారు .10 జిల్లాల తో తెలంగాణ ఏర్పడిన కెసిఆర్ నేతృత్వంలో 33 జిల్లాల ను ఏర్పాటుచేసి ప్రజలకు పరిపాలన, సేవలు అందుబాటులో కీ తెచ్చిన ఘనత కెసిఆర్ కి దక్కుతుందన్నారు. 50 సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను, ప్రజలను మోసం చేసిందని, స్థానిక ఎన్నికలలో ప్రజలు రైతులు ఆలోచించి ఓట్లు వేయాలని ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రం మిగులులో ఉండేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మిగులుగా ఉన్న రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. తప్పుడు హామీలతో ప్రజలను మోసం చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆయన అన్నారు. రైతుల పండిస్తున్న పంటలకు సాగు నీరు అందించాలనే ఉద్దేశంతో కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ను నిర్మించారని లక్షల ఎకరాలకు నీరు అందించి తెలంగాణ ను పాడి పంటలతో సస్యశ్యామలం చేసిన ఘనత కేసిఆర్ దే అన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాళేశ్వరం కూలిపోతుందని విష ప్రచారం చేసి రైతుల కన్నా తండ్రీ అయిన కేసీఆర్ ను దూరం చేసి రైతుల పాలిట రాక్షస ఆనందం పొందుతున్నారని ఆయన మండిపడ్డారు.రైతులు సాగు చేసిన పంటలకు నీరు అందించేందుకు మారో సరి హల్ది వాగులోకి గోదావరి జలాలు వస్తున్నాయని, కాళేశ్వరం ప్రాజెక్ట్ పైన చేసిన విమర్శలు తప్పు అని, రైతులకి వెంటనే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. మరోసారి కాలేశ్వరం ప్రాజెక్టు పై విమర్శ చేస్తే సరైన పద్ధతిలో తగిన బుద్ధి చెప్తామని ఆయన హెచ్చరించారు.ప్రభుత్వం ఏర్పడి నెలలు గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని అలాంటి వారికి స్థానిక ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని ఆయన తెలిపారు.

## శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవ వేడుకలు

108 కలశాలుతో స్వామి వారికి ప్రత్యేక అభిషేకం
సంతానార్తులకు గరుడ ప్రసాదం అందజేత





**జహీరాబాద్, ఫిబ్రవరి 16( ప్రజా జ్యోతి న్యూస్ )**పట్టణ పరిధిలోని మహేంద్ర కాలనీలో ఉన్నటు వంటి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారంవేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛా రణలమధ్య108 కలశాలుతో స్వామి వారికి ప్రత్యేక అభిషేకంచి, భక్తులు బహుకరించిన కిరీటము, కంటాభరణము ,నాగాభరణలను స్వామి వారిని అలంకరించారు. తిరుమల తిరుపతి దేవస్థాన అర్చకులు రాఘవా చార్యులు, ఆలయ ప్రధాన అర్చకులు నరసింహ చారి ఆధ్వర్యంలో ధ్వజారోహణ పూజ జరిపించి సంతానార్తులకి గరుడ ప్రసాదాన్ని అందజేశారు. కమిటీ వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిపించారు. ఈ కార్యక్రమంలో ఎంజీ ఆటో ప్రవీణ్, జేసీ బ్రదర్స్ శ్రీనివాస్ రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు నరసింహారెడ్డి సెక్రటరీ నచం రాజేష్ సంగారెడ్డి, వీర స్వామి, ఉమామహేశ్వరరావు జీ ఎస్ నాయుడు,చంద్రకాంత్ రెడ్డి, భాగ్యేశ్వర్, ట్రెజరర్ నరసింహారెడ్డి మహిళలు,బిజెపి మహిళా మోర్చా శోభరాణి, జయ, పట్లోల రాజేశ్వరి, హేమశ్రీ విశాలాక్షి, సురేఖ, ప్రభావతి, పద్మ, శశికళ, జగదేవి, సుజాత, నిర్మల వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## కొండపోచమ్మను దర్శించుకున్న ఎంపి



**జగదేవపూర్: ఫిబ్రవరి16(ప్రజాజ్యోతి) :** తెలంగాణ ప్రాంతంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ కొండపోచమ్మ అమ్మవారిని ఆదివారం రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ కుటుంబ సమేతంగా కొండపోచమ్మ ను దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో వారికి ఘన స్వాగతం పలికారు. గర్భగుడిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అర్చన చేయించారు. ఆలయ అర్చకులు రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ దంపతులకు, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ దంపతులకు అమ్మవారి సారే, ప్రసాదం అందించి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఏటా కొండపోచమ్మ అమ్మ వారిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. కొమురెల్లి మల్లన్న దర్శించుకున్న అనంతరం కొండపోచమ్మ తల్లికి నైవేద్యం సమర్పించి మొక్కలు తీర్చుకోవడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పాడిపంటలు ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారి మొక్కుకున్నట్టు తెలిపారు. కొండపోచమ్మ వారోత్సవాలు ఐదో వారం కావడంతో భక్తులు వేల సంఖ్యలో అమ్మవారిని దర్శించుకొని నైవేద్యం సమర్పించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ సిబ్బంది జాగ్రత్తలు తీసుకున్నారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది మహేందర్ రెడ్డి, కనకయ్య, హరి, చిన్నా, సుధాకర్, లక్ష్మణ్, చందు తదితరులు పాల్గొన్నారు.

## తునికి నల్ల పోచమ్మ ఆలయం భక్తుల రద్దీ



**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 16:** మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో వెలిసిన శ్రీ నల్ల పోచమ్మ ఆలయానికి ఆదివారం వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు ఆలయంలో ఆలయ పూజారులు శివప్ప, రాజేష్ శర్మ లు అందంగా అలంకరించిన అమ్మవారికి అమృతాభిషేకం కుంకుమార్చన, ప్రత్యేక అలంకరణ చేసి పూజ కార్యక్రమలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. మహిళా భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం పోసి నైవేద్యం సమర్పించారు భక్తులు తమ వద్ద అందంగా అలంకరించిన బోనాలు నెత్తిన పెట్టుకొని డప్పు దరువులతో పోతరాజుల నృత్యాలు శివశక్తుల పూనకాలు శ్రీ నల్ల పోచమ్మకు జై అంటూ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనం సమర్పించారు ఆలయ ప్రాంగణంలో తమ కోరికలు నెరవేరాలని మహిల భక్తులు ముడుపులు కట్టారు ఆలయ ప్రాంగణంలో భక్తులు విందు భోజనాలు చేసి సేద తీరారు భక్తుల సౌకర్యార్థం ఆలయ ఈ ఓ రంగా రావు ఏర్పాట్లు కల్పించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ వెంకటరెడ్డి ,ఆలయ సిబ్బంది రాజు ,అశోక్ గ్రామ పెద్దలు భారీగా తరలివచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన రేగోడు ప్రీమియర్ లీగ్



**ప్రజా జ్యోతి**రేగోడు మండలంలోని క్రికెట్ ఆటలు మేలిమి వజ్రాలను వెలికి తీసే లక్ష్యంగా నిర్వహించినటువంటి రేగోడు ప్రీమియర్ లీగ్ ఆదివారం అట్టహాసంగా ముగిసింది. ఈ రెండు రోజులు నిర్వహించిన పోటీలకు 6 ఫ్రాంచైజీలు రాగా రెండు రోజులు లీక్స్ నీ నిర్వాహకులు నిర్వహించారు. వరల్డ్ వైడ్ ప్రీమియర్ లీగ్ స్థాయిలో ఆటగాళ్లను ముందుగా రిజిస్ట్రేషన్ చేయించి వారిని పద్ధతిగా వేలంపాటలు సైతం కొనుగోలు ప్రక్రియను నిర్వహించి ఫ్రాంచైజీలు ఆటగాలను తీసుకున్నారు. ఈ రేగోడు ప్రీమియర్ లీగ్ సీజన్ వన్ లో ఫైనల్ కీ ఇమేజ్ ఫోటోగ్రఫీ మరియు పవర్ డీజే 97 ప్లస్ టీమ్స్ రాగా ఇమేజ్ ఫోటోగ్రఫీ ఫైనల్ కప్ కైవసం చేసుకుంది. ట్రోఫీ బహుకరణ కార్యక్రమానికి మండలంలోని రాజకీయ ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరైనారు మరియు విన్నర్లకి ట్రోఫీని బహుకరరించి నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పిసిసి మున్నూరు కిషన్, మాజీ జెడ్పిటిసి రాజేందర్ పాటిల్, కోఆప్షన్ చోటు మియా, మాజీ ఎంపీటీసీ మన్నె నరేందర్ మరియు అనిత రామా గౌడ్, మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ నాగేందర్రావుకులకర్ణి, వట్పల్లి ఏఎంసీ డైరెక్టర్ లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ప్రదీప్ పాటిల్, అలిగే ఆనంద్, ఫ్రాంచైజీ ఓనర్స్ అఖిల్ మియా, పూర్ణచందర్, లడ్డు లక్ష్మణ్, నరేష్, దిగంబర్, సంతోష్ రావు, నిర్వాకులు కర్ణకోటి మహేష్, కొండాపురం మధు, పాల్గొన్నారు.

## తైక్వాండోతో శారీరక దృఢత్వం

తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ ట్రెజరర్ సతీశ్ గౌడ్

**సిద్దిపేట ప్రజాజ్యోతి :**తైక్వాండో నేర్చుకోవడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆరోగ్యంగా ఉంటారని తెలంగాణ తైక్వాండో అసోసియేషన్, తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ ట్రెజరర్ సతీశ్ గౌడ్ అన్నారు. సిద్దిపేట ఐఎంఏ హాల్ లో జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం తైక్వాండో కలర్ బెల్ట్ ప్రమోషన్ టెస్ట్ నిర్వహించారు. పాటిల్లో 120 మంది విద్యార్థులు పాల్గొన్నారు. తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ ట్రెజరర్ సతీశ్ గౌడ్, సిద్దిపేట రూరల్ సీఐ శ్రీనివాసులు, వంగ దేవేందర్ రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం సతీశ్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని కోరారు. ఆత్మరక్షణకు తైక్వాండో దోహదపడుతుందని అన్నారు. తైక్వాండో నేర్చుకోవడం వల్ల విద్య, ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటాలో రిజర్వేషన్లు ఉంటాయని తెలిపారు. వంగ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి సిద్దిపేటకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బెల్ట్ ఎగ్జామినర్ గా మాస్టర్ శ్రీకాంత్ వ్యవహరించారు. తైక్వాండో జిల్లా కార్యదర్శి రాచకొండ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో అపోలో మొదటి సమగ్ర ఆరోగ్య కేంద్రం

**మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతారెడ్డి**

**- రిటైల్ హెల్త్‌కి సరికొత్త రూపం**

**- వచ్చే రెండేళ్లలో వెయ్యి ఫార్మసీలు, క్లినిక్ లు, డయాగ్నోస్టిక్స్ లక్ష్యం**



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):** ఆరోగ్య సేవలను ప్రజలకు చేరువ చేయడంలో భాగంగా అపోలో కీలక ముందడుగు వేసింది. హైదరాబాద్‌లోని నార్సింగిలో 6500వ అపోలో ఫార్మసీని ప్రారంభించింది. ఇదే చోట అపోలో క్లినిక్ సేవలు కూడా అందుబాటులోకి తీసుకొచ్చింది. వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలలో నార్సింగి ఒకటి. ఈ సమగ్ర ఆరోగ్య కేంద్రం స్థానికులకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించనుంది.అపోలో క్లినిక్, డయాగ్నస్టిక్స్ సేవలు అపోలో హెల్త్, లైఫ్ స్టైల్ లిమిటెడ్ ఏహెచ్ఎల్ఎల్ విభాగంలో ఉంటుంది.ఇది 3200 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది.ఈ హెల్త్ హబ్లో మందులు,పరీక్షలు, వైద్య సంప్రదింపులు కలవు.ఇది వన్ అపోలో' మోడల్‌ను మరింత బలోపేతం చేస్తుంది. రిటైల్ హెల్త్‌కి ఇది సరికొత్త రూపం.వచ్చే రెండేళ్లలో వెయ్యి ఫార్మసీలు, క్లినిక్ లు, డయాగ్నోస్టిక్స్ లక్ష్యంగా పెట్టుకుంది.ఇప్పటికే అపోలో 24/7 ఆన్‌లైన్ సేవల ద్వారా 3.5 కోట్ల మందికి వైద్య సేవలు అందిస్తూఉంది.ఇప్పుడు ఈ కొత్త హబ్ ద్వారా అపోలో సేవలు మరింత చేరువ కానున్నాయి.ఈ సందర్భంగా అపోలో హెల్త్ కో. లిమిటెడ్ ప్రమోటర్ డైరెక్టర్, ఎగ్జిక్యూటివ్ చైర్‌పర్సన్ శోభనా కామినేని మాట్లాడుతూ...వన్ అపోలో' అనేది ప్రజలకు నమ్మకమైన,ఉత్తమ వైద్య సేవలను సులభంగా తక్షణమే అందించేలా రూపొందించామన్నారు.అపోలో హెల్త్ ని వినియోగదారులకు ఉపయోగపడేలా చేయడానికి ఇది మంచి మార్గం అన్నారు.మన పెద్ద ఫార్మసీలలో కొన్నింటిని మార్చి కొత్త కేంద్రాలు తెరవచ్చన్నారు.ఈ సందర్భంగా అపోలో హాస్పిటల్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతా రెడ్డి మాట్లాడుతూ.. అపోలో హాస్పిటల్స్ అత్యాధునిక ఆరోగ్య సంరక్షణ విధానాలలో అగ్రగామిగా ఉందన్నారు. ఇప్పుడు క్లినిక్-ఇన్-ఫార్మసీ మోడల్‌ను ప్రారంభించడం ద్వారా తన పరిధిని మరింత విస్తరిస్తుందన్నారు.ఈ కొత్త విధానం రోగులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.ఈ సమగ్ర విధానం ఫార్మసీ కస్టమర్లకు త్వరగా వైద్య సంప్రదింపులు, ఆరోగ్య పరీక్షలు,రక్తపరీక్షలు అందుబాటులో ఉండేలా రూపొందించామని తెలిపారు.

# మానవత్వం మరచిన మనుషులు

**దీన పరిస్థితిలో ఒంటరి మహిళా**

**-ఏడ్వాలో నవ్వాలో తెలియని అమాయక చిన్నారి**

**-అధికారులు ఉన్నారా?పాలకుల కళ్ళకు గంతలు కట్టారా**

**-కన్నీళ్లు తెప్పిస్తున్న అనాధ ఒంటరి మహిళా అర్ధనాధం**

**-అధికారులారా,పాలకులారా ఇలాంటి వారిని కాస్త కనికరించండి**

**-కోద్దో గొప్పో పుణ్యం లభిస్తుంది విన్నాపాలు**



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):** మన నాయకులు, పాలకులు సందు దొరికితే చాలు ప్రసంగాలలో,సభలలో పేదల కోసం ఉన్నాం,అనాధలకు మేమున్నాం,సేవలు సేస్తూన్నాం అంటూ ఓ తెగ గప్పాలు నరుకుతుంటారు,,, మరి ఏమైంది ఈ ఒంటరిగా ఉన్నా అనాధ మహిళకు సహాయం చేయడానికి ముందుకు ఏ నాయకులు,కార్యకర్త,పాలకులు రారా?? ఈ దృశ్యాన్ని చూస్తుంటే గుండెలు అవిసిపోయేలా ఉంది... కేవలం కార్డు ఉంటేనే ఏదైనా చేస్తారా అధికారులు,ప్రభుత్వం,,ఇదెక్కడి న్యాయం అంటూ ప్రశ్నిస్తున్నారు...వివరాల్లోకి వెళితే

హృదయ విషాద ఘటన..!

మహబూబ్ నగర్ జిల్లా మారేడుపల్లికి చెందిన ప్రమీల భర్త సురేష్ ఆరు నెలల క్రితం అనారోగ్యంతో మరణించాడు..భర్త మృతి చెందిన నెల రోజులకే కొడుకు రోడ్డు ప్రమాదంలో మరణించాడు..అయితే తన ఆరేళ్ల కూతురితో హైదరాబాద్ వచ్చిన ప్రమీలకు అనారోగ్యంతో కదలలేని స్థితికి రావడంతో ఉస్మానియా ఆసుపత్రికి వెళ్తే ఆధార్ కార్డు లేదని వైద్యం చేయడానికి నిరాకరించిన సిబ్బంది...ఎక్కడికి వెళ్ళాలో తెలియక ఆసుపత్రి బయట దయనీయ స్థితిలో పడుకొని ఉన్న మహిళ.. ఏం చేయాలో తెలియని చిన్నారి అనూష తల్లిని వడిలో పడుకోపెట్టుకుని సహాయం చేసే వారికోసం ఎదురు చూస్తున్న మహిళ...ఆధార్ కార్డు లేదని ఆసుపత్రి నుండి మహిళకు వైద్యం చేయకుండా గెంటేసిన ఉస్మానియా ఆసుపత్రి సిబ్బంది...స్వాతంత్ర్యం వచ్చి 76 ఏండ్లకు పైగా అయినా నేటికి చాలామంది మారుమూల గ్రామాల్లో ప్రజలు అటు అభివృద్ధికి, ఇటు సరైన వైద్యానికి నోచుకోలేక ఇలాంటి దీన స్థితిలో ఉండటం చూస్తుంటే,వింటుంటే అభివృద్ధిలో మనం ఎక్కడ ఉన్నామో అర్థం అవుతుంది..అనాధలకు వైద్యం చేయడానికి ఆధార్ లు పాన్ కార్డులు అవసరం లేదని నేనైతే గట్టిగా చెప్పగలను..మంచి వైద్యం చేస్తే బ్రతికి వైద్యులను,ప్రభుత్వాలను గుర్తుంచుకుంటుంది కదా.. మహా అయితే జీవించి ఉన్నన్ని రోజులు చిట్టి తల్లిని బాగా చదివించుకుంటుంది.. లేదంటే పాప అనాధలా మారుతుంది... ఉన్నతాధికారులారా,నాయకులారా కాస్త ఈ ఆధార్ కార్డు ముఖ్యం అనేది పక్కన పెట్టి ఇలాంటి వారికి సేవలు,సహాయం చేయాలని అధికారులారా,పాలకులారా ఇలాంటి వారిని కాస్త కనికరించండి.

# రాహుల్ గాంధీయే దేశానికి భరోసా యువత రాజకీయాల్లోకి రావాలి


**దేశ భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లపుడు ముందుంటుంది**

**నేషనల్ ఎన్.ఎస్.యు.ఐ జనరల్ సెక్రెటరీ శశి బాబు జి**

**శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్**

**సమాజ సేవలో శ్రీ కృష్ణా యూత్ ఎల్లపుడు ముందడుగు వేస్తూ ముందుకు సాగుతోంది**

**అభిషేక్ గౌడ్,శ్రీ కృష్ణ యూత్ రాష్ట్ర అధ్యక్షులు**







**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):** శ్రీ కృష్ణ యూత్ అధ్యక్షులు అభిషేక్ గౌడ్ ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఏఐసీసీ కిసాన్ వింగ్ కార్డినేటర్,పంజాబ్ రాష్ట్ర మాజీ సీఎం రాజేందర్ కార్ కుమారుడు రాహుల్ సింగ్ సిద్ధు,నేషనల్ ఎన్.ఎస్.యు.ఐ జనరల్ సెక్రెటరీ శశి బాబుజి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్,తెలంగాణ రాష్ట్ర ఎన్.ఎస్.యు.ఐ అధ్యక్షులు స్వామి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాహుల్ గాంధీ,సోనియా గాంధీ,.ప్రియాంక గాంధీ ,మల్లికార్జున్ ఖర్గే, కేసి వేణుగోపాల్ ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,చేవెళ్ల మాజీ పార్లమెంట్ సభ్యులు రంజిత్ రెడ్డి, మంత్రుల నాయకత్వంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.. శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడమే తమ అంతిమ లక్ష్యం అని,శ్రీ కృష్ణ యూత్ సభ్యులు ఎల్లవుడు సేవ కార్యక్రమాలతో ముందుకు సాగాలని కోరారు.గెలుపునకు పొంగిపోయి, ఓటమికి కృంగిపోయే మనస్తత్వం తనది కాదని,తన వద్దకు వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారమే తన మొదటి కర్తవ్యం అని తెలిపారు. జగదీశ్వర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం ప్రోత్భలం తో ఎన్నికలకు కేవలం నెల రోజుల ముందే టికెట్ వచ్చినప్పటికీ,ప్రజల మద్దతుతో లక్ష కు పైగా ఓట్లు రావడం శేరిలింగంపల్లి లో మాత్రమే సాధ్యం అయిందని పేర్కొన్నారు,ఇలాంటి నాయకుడి ఆధ్వర్యంలో మీరు మరింత ముందుకు వచ్చి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని ఏఐసీసీ కిసాన్ వింగ్ కార్డినెటర్,పంజాబ్ రాష్ట్ర మాజీ సీఎం రాజేందర్ కార్ కుమారుడు రాహుల్ సింగ్ సిద్దు సూచించారు.పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు అండగా ఎల్లప్పుడు తాను ఉంటానని,రాష్ట్రంలో మన కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరిన నేపథ్యంలో శేరిలింగంపల్లి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకునే బాధ్యత తనదేనని తెలిపారు.దీర్ఘకాలిక లక్ష్యాలతో యువత రాజకీయాల్లోకి రావాలని సూచించారు. విద్యావంతులు సైతం రాజకీయాల్లో వస్తున్నారని, ఇది స్వాగతించాల్సిన విషయమని అన్నారు.విద్యావంతులు సైతం రాజకీయాల్లో వస్తున్నారని,ఇది స్వాగతించాల్సిన విషయమని అన్నారు,ఎన్నికలప్పుడే కష్టపడితే రాజకీయాల్లో రాణించలేమని ,ప్రజాప్రతినిధులకు హాలీడేస్ ఉండవని,నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటేనే ప్రజలు ఆదరిస్తారని అన్నారు.దేశానికి కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు మరువలేనివి అని,బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని,ఇందిరమ్మ రాజ్యం వల్లే తెలంగాణలోని మారుమూల పల్లెల్లో పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి నిలువ నీడనిచ్చిన పార్టీ కాంగ్రెస్? అని చెప్పారు.గిరిజనులు,దళితులు,పేదలకు 25 లక్షల ఎకరాల అసైన్డ్ భూములను పంచి ఆత్మగౌరవంతో తలెత్తుకునేలా కాంగ్రెస్ చేసిందన్నారు. నాగర్జునసాగర్?,శ్రీశైలం వంటి భారీ సాగునీటి ప్రాజెక్టులు కట్టి లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించిన పార్టీ కాంగ్రెస్సేనని చెప్పుకొచ్చారు.స్థానిక సంస్థల్లో ఆడబిడ్డలకు రిజర్వేషన్లు కల్పించింది కాంగ్రెస్ అని,హైదరాబాద్ ?లో ఓఆర్ఆర్?,ఫ్లై ఓవర్లు,మెట్రో రైలు సౌకర్యం,ఐటీ,ఫార్మా కంపెనీలు ఏర్పాటు చేసిన పార్టీ కాంగ్రెస్ అని వివరించారు.ఈ కార్యక్రమంలో శ్రీ కృష్ణ యూత్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,అడ్వైజర్ రాజు,సునీల్,భారతి నగర్ డివిజన్ అధ్యక్షులు గిరి బాబు,యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సౌందర్య రాజన్,శ్రీ కృష్ణ యూత్ గౌరవ అధ్యక్షులు యాదగిరి,బాలకృష్ణ,నాయకులు,జవీద్,కృష్ణ గౌడ్, హేమంత్, భరత్, లక్ష్మణ్, మనోజ్, భాస్కర్,జయసాయి,ఆదిత్య తదితరులు పాల్గొన్నారు..

# ఆటో డ్రైవర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తి చేయాలి

**ఆటో యూనియన్ గౌరవాధ్యక్షులు ఉమా మహేష్.**



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 16(ప్రజా జ్యోతి):** క్రాంతి ఆటో యూనియన్ ఐడిపిఎల్ అడ్డ ఆటో డ్రైవర్ల సమావేశం నేడు గాంధీనగర్ ఏఐటీయూసీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆటో యూనియన్ గౌరవాధ్యక్షులు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ విచ్చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు 12000 ఇస్తామని అదేవిధంగా మీటర్ చార్జీలు పెంచుతామని అనేక వాగ్దానాలు చేసి నేడు వాటిని అమలు చేయడంలో విఫలమైందని వెంటనే ఆటో డ్రైవర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని కార్మిక సంఘాల్లో ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు గతంలో సమ్మె నోటీసులు ఇస్తే రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆటో డ్రైవర్ల సమస్యలను నెరవేరుస్తామని చెప్పి నేటికీ రెండు నెలలు గడిచినప్పటికీ ఎటువంటి స్పందన లేకపోవడం సిగ్గుచేటు కరమని, రాష్ట్ర ఏఐటీయూసీ ఆటో డ్రైవర్ యూనియన్ ఇచ్చిన పిలుపుమేరకు రానున్న రోజుల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కూడా అన్ని ఆటో కార్మిక సంఘాలను కూడగట్టుకుని పెద్ద ఎత్తున ఆందోళనను నిర్వహిస్తామని, కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం రెండు బూర్జువా పార్టీలే కాబట్టి అవి రెండు కూడా వ్యాపారవర్గ దృష్టితోటే పరిపాలన సాగిస్తాయని కార్మిక వర్గ దృక్పథంతో పనిచేయవని కార్మిక వర్గ దృష్టితోటి పనిచేసే ఏకైక పార్టీలు కమ్యూనిస్టు పార్టీలేనని కాబట్టి కార్మిక వర్గ లోకమంతా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో ఉంటే కార్మికులే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి కార్మికుల సమస్యలను పరిష్కరించుకోవచ్చని ఈ విషయాన్ని కార్మిక నాయకులందరూ ప్రజలకు తెలియజేసేలా పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షుడు హరినాథ్, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు కుమార్, ఆటో యూనియన్ నాయకులు విజయ్,చందు, పూర్ణ, యాదన్న, నగేష్, తోపాటు సుమారు 40 మంది ఆటో యూనియన్ కార్మికులు పాల్గొన్నారు.

## హెచ్-సిటీ పనులకు స్థల పరిశీలన చేసిన కమిషనర్ ఇలంబర్తి



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి16 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి జోన్ లో పలు అభివృద్ధి పనులకు ఆదివారం జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి స్థల పరిశీలన చేశారు.ఇంటర్ డిపార్ట్మెంట్ కన్వర్జెన్సీ పర్యటనలో భాగంగా హెచ్ఎండిఎ, వాటర్ వర్క్స్, టియస్ఐఐసి పోలిస్,విద్యుత్ శాఖ అధికారులతో కలిసి పరిశీలన చేసారు.వారితో పాటుగా జోనల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్, ప్రాజెక్టు మెయింటెనెన్స్ ఇంజనీరింగ్ అధికారులతో పలు ప్రాంతాల్లో ప్రతిపాదించిన పనుల స్థల పరిశీలన చేసారు.హెచ్-సిటి ద్వారా ప్రతిపాదించిన ఫ్లై ఓవర్లు,రోడ్డు విస్తరణతో పాటుగా జంక్షన్ ఇంప్రూవ్మెంట్ పనుల ప్రతిపాదన పనులను ఈ సందర్భంగా పరిశీలించారు.జంక్షన్ వద్ద హెచ్-సిటి ప్రతిపాదన పనుల వద్ద యుటిలిటీ తొలగింపుతో పాటు స్థల సేకరణకు చర్యలు తొందరగా తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సంబంధిత విభాగాల అధికారులతో కలిసి కమిషనర్ బస్సులో ప్రయాణించి ప్రతిపాదిత పనుల వద్ద ఆయా శాఖలకు సంభందించిన యుటిలిటీ విద్యుత్, వాటర్ వర్క్స్, టెలిఫోన్ వైర్లు వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులను కోరారు.హెచ్-సిటి పనుల టెండర్ ప్రక్రియ తుది దశలో ఉన్న నేపథ్యంలో పనులను కొనసాగించేందుకు యూటిలిటీలు తొలగింపు చర్యలు ముమ్మరంగా తీసుకోవాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆయా హెచ్ ఓడి లను కోరారు.రాష్ట్ర ప్రభుత్వం హెచ్-సిటి పనులను ప్రతిష్టాత్మకంగా అమలు చేసే అవకాశం ఉన్న నేపథ్యంలో ఆయా శాఖలు సమన్వయంతో కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని కమిషనర్ అన్నారు.ఈ సందర్భంగా హెచ్-సిటి ద్వారా ప్రతిపాదించిన పనులైన ఖాజాగూడ జంక్షన్, సీపీ ఆఫీస్ గచ్చిబౌలి జంక్షన్, త్రిపుల్ ఐటీ జంక్షన్, విప్రో జంక్షన్, కాంటినెంటల్ జంక్షన్, డిఎల్ఎఫ్ రోడ్డు మజీద్ బండ (బొటానికల్ గార్డెన్), చందానగర్ రైల్వే స్టేషన్, లింగంపల్లి ఫ్లైఓవర్, శ్రీదేవి టాకీస్ గంగారం రోడ్డు, ఆల్విన్ ఎక్స్ రోడ్ తదితర ప్రతిపాదించిన పనుల స్థల పరిశీలన చేసిన జిహెచ్ఎంసి పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఎ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, రాష్ట్ర పురపాలక శాఖ డిప్యూటీ సెక్రటరీ ప్రియాంక, వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డి, జాయింట్ సి పీ డెవిస్ చీఫ్ ఇంజనీర్ భాస్కర్ రెడ్డి, టియస్ పి డి సి ఎల్ అధికారులు శేఖర్, పాండ్యన్, జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, అడిషనల్ కమిషనర్ రఘు ప్రసాద్, వేణు గోపాల్ రెడ్డి, టి యస్ ఐ ఐ సి ఎం డి విష్ణువర్ధన్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్లు, టౌన్ ప్లానింగ్, జోనల్ సి పి, ఏ సి పి, ప్రాజెక్టు ఈ ఈ లు, డిప్యూటీ ఈ ఈ లు తదితరులు పాల్గొన్నారు.

## గాజులరామారం భవాని నగర్ నూతనంగా ఎన్నికైన వెల్ఫేర్ అసోసియేషన్



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 16(ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారం పరిధిలోని భవానినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులుగా అధ్యక్షులు గోపాల కృష్ణ, జనరల్ సెక్రటరీ ప్రతాప్ రెడ్డి , ట్రెజరర్ వెంకటేష్ , శివరాం, చంద్రశేఖర్, జగన్ గార్లు నూతనంగా ఎన్నికైన సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యుల కి శాల్వాతో సత్కరించారు. ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి ఎల్లప్పుడు తోడుగా ఉంటానని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి పాల్గొన్నారు.

## మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా రిజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ గా నియమితులైన భీమిడి జైపాల్ రెడ్డి ని అభినందించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 16(ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్ద తన రోజువారి కార్యాచరణ లో భాగంగా ప్రజలను వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు..అనంతరం పలు ఆహ్వానాలు స్వీకరించి, జైపాల్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ...నియోజకవర్గం ప్రజల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు..ప్రజా పాలనలో సకల సంక్షేమం ప్రజాహితంగా ముందుకెళ్తుంది అన్నారు..ఈ కార్యక్రమంలో ప్రజలు,నాయకులు, కార్యకర్తలు,అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు

# రాగం పేటలో పరిశ్రమలు, మిల్లులు వ్యాపార సంస్థలు స్థాపించండి



రాగంపేట తాజా మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి కృష్ణారెడ్డి పిలుపు

**చొప్పదండి ,ఫిబ్రవరి 16 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం రాగంపేట పరిశ్రమలు, వ్యాపార సంస్థలు స్థాపించడానికి అత్యంత అనువైన ప్రదేశం అని వ్యాపారవేత్తలు తమ సంస్థలు రాగంపేట గ్రామంలో స్థాపించినట్లయితే రాగంపేట గ్రామపంచాయతీ, గ్రామస్తులు అన్ని విధాలుగా సహకరించడానికి సిద్ధంగా ఉన్నారని చొప్పదండి ఎంపీటీసీ పోరం మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.రాగంపేట గ్రామంలో భారత్ పెట్రోలియం పెట్రోల్ పంపు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొని పంపు యజమాని భాగవతుల నరేష్ కుమార్ ను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రహదారి ఆర్నకొండ నుంచి రాగంపేట మీదుగా మల్యాల వరకు నరేంద్ర మోడీ ప్రభుత్వం నిధులతో కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ చొరవతో త్వరలో డబుల్ రోడ్డు నిర్మాణం కానున్నదని తెలిపారు.విద్యుత్తు, పరిశ్రమలకు కావాల్సిన నీరుతో పాటు రాగంపేట గ్రామంలో వివిధ రంగాల్లో నైపుణ్యం ఉన్న కార్మికులు పుష్కలంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బొమ్మరవేని భూమయ్య, యామ మునిందర్, దీటి వెంకటేష్, అడిగొప్పుల సాయి కుమార్, గుండె వెంకటేష్, తీగల రమేష్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో పల్లెలు అభివృద్ధి



**సుల్తానాబాద్ ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి)** సుల్తానాబాద్ మండలం లోని నారాయణపూర్ అంబేద్కర్ కాలనీలో సుమారు 3లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణానికి ఆదివారం శంకుస్థాపన చేసిన మాజీ ఎంపీటీసీ మండల రమేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామాన్ని అభివృద్ధి బాటలో తీసుకువెళ్లాలని ఉద్దేశంతోనే అంబేద్కర్ కాలనీలో సుమారు మూడు లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని దశలవారీగా అంబేద్కర్ కాలనీలో మిగిలి ఉన్న పనులు కూడా త్వరలోనే పూర్తి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే విజయ రమణారావు కృషితో నారాయణపూర్ గ్రామాన్ని మరింత అభివృద్ధి బాటలో తీసుకెళ్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షుడు కల్లెపెల్లి శంకర్ వడ్లూరి లవయ్య శ్రవణ్ కుమార్ తిరుపతి రోహిత్ శంకర్ అంజయ్య తోపాటు అంబేద్కర్ కాలనీ పెద్దలు పలువురు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా ఇంటింటి ప్రచారం



**చొప్పదండి, ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి):** కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరచిన ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి మద్దతుగా చొప్పదండి పట్టణ కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు మహేష్, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, మాజీ కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, నాయకులు గుర్రం రమేష్ గౌడ్, కడారి శంకర్, మావురపు రాములు, దూస కైలాసపతి, గుంటి స్వరూప, యామ తిరుపతి, పాలూరు ప్రసాద్, ఎం డి రజాక్, కొట్టె చందు, మహ్మద్ చాంద్ పాషా, చీకట్ల గంగ రాజు, కళ్యాణపు శ్రీనివాస్, గుండేటి విజయ్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## చిగురుమామిడి మండలంలోనే అత్యధిక పట్టభద్రుల ఓట్లు...

హుస్నాబాద్ నియోజకవర్గంలోని చిగురుమామిడిలో 2179ఓట్లు...

మరోసారి కీలకంగా మారిన మండలంలోని ఓట్లు..



**చిగురుమామిడి ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి) :** హుస్నాబాద్ నియోజకవర్గంలోని 7మండలాల్లో 11790పట్టభద్రుల ఓట్లు ఉన్నాయి. మండలాల వారిగా అక్కన్నపేటలో 1471ఓట్లు రెండు పోలింగ్ స్టేషన్ లు,భీమదేవరపల్లి లో 1319 ఓట్లు ఒక పోలింగ్ స్టేషన్ లు,చిగురుమామిడి మండలంలో 2179ఓట్లు మూడు పోలింగ్ స్టేషన్ లు,ఎలుకతుర్తి మండలంలో 874ఓట్లు ఒక పోలింగ్ బూత్,హుస్నాబాద్ మండలం పట్టణం కలిపి 2561ఓట్లు మూడు పోలింగ్ స్టేషన్ లు,కోహెడ 1501ఓట్లు రెండు పోలింగ్ స్టేషన్ లు,సైదాపూర్ మండలంలో 1872ఓట్లు రెండు పోలింగ్ స్టేషన్ లు ఉన్నాయి.హుస్నాబాద్ నియోజకవర్గంలో చిగురుమామిడి మండలంలోనే అత్యధిక పట్టభద్రుల ఓట్లు ఉన్నాయి.దీంతో అందర్ దృష్టి చిగురుమామిడి మండలం పైనే ఉన్నట్టు తెలుస్తుంది.

# జన జాతరను తలపించిన స్వదేశీ మేళా...

ముగింపు రోజున భారీ ఎత్తున ప్రజల రాకతో కిటకిటలాడిన స్వదేశీ మేళా స్టాళ్లు....

స్వదేశీ ఉత్పత్తుల ప్రోత్సాహం కోసం ఆరు రోజులు కొనసాగిన స్వదేశీ మేళా గ్రాండ్ సక్సెస్....

ఆకట్టుకున్న సెమినార్లు, సంగీత విభావరి, సాంప్రదాయ వస్త్ర ప్రదర్శన....





**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 16, (ప్రజాజ్యోతి) :** స్వదేశీ సంస్థలు , వస్తు ఉత్పత్తులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో స్వదేశీ జాగరణ్ మంచ్ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణం అంబేద్కర్ స్టేడియంలో గత ఆరు రోజులుగా నిర్వహించిన స్వదేశీ మేళా గ్రాండ్ సక్సెస్ అయింది. ఈ నెల 11 వ తేదిన ఉద్యోగ మహోత్సవ్ జాబ్ మేళాతో , దాదాపు 210 స్వదేశీ వస్తు ప్రదర్శన స్టాల్స్ తో స్వదేశీ మేళా వైభవంగా ప్రారంభమైంది. ప్రతి రోజు ప్రముఖుల తో వివిధ అంశాలతో సెమినార్ ప్రోగ్రాం లు , సాయంత్రం వేళ సంగీత సాంస్కృతిక కార్యక్రమాలు అలరించి అందర్నీ అకట్టుకున్నాయి. ఆదివారం ముగింపు రోజున జరిగిన సెమినార్ ప్రోగ్రాం కు కాలమ్నిస్ట్, ప్రోమినెంట్ అథార్ భాస్కర్ యోగి , ఉస్మానియా యూనివర్శిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ కసిరెడ్డి వేంకట్ రెడ్డి ముఖ్య వక్తలుగా హాజరై మాట్లాడారు..1991 లో నాగపూర్ కేంద్రంగా ప్రారంభమై స్వదేశీ జాగ రన్ మంచ్ దేశ సామాజిక , సాంస్కృతిక , ఆర్థిక రంగాల వికాసం కోసం స్వదేశీ పరిజ్ఞానంతో , స్వదేశీ ఉత్పత్తుల ప్రోత్స హం కోసం పనిచేస్తున్న ఏకైక స్వచ్ఛంద సంస్థ అని కొనియాడారు. స్వదేశీ బావజాలవ్యాప్తి కోసం దాదాపు మూడు దశాబ్దాలుగా స్వదేశీ జగరన్ మంచ్ ఎనలేని కృషి చేస్తుందన్నారు. మన సాంస్కృతిక, సామాజిక , ఆర్థిక రంగాల పునర్ వైభవం కోసం స్వదేశీ జాగరణ మంచ్ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు .

## ఖని లో సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక సమావేశం



**గోదావరిఖని , ఫిబ్రవరి 16(ప్రజాజ్యోతి) :** సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక సమావేశం గోదావరిఖని తిలక్ నగర్ లోని హెచ్ఎంఎస్ ఆఫీసులో కార్మిక సంఘాల ఐక్య వేదిక సమావేశం ఆధ్వర్యంలో నిర్వహించారు. హెచ్ఎంఎస్,ఐఎఫ్టియు,టి ఎస్ యు ఎస్,ఏఐఎఫ్టియు,టిఎన్టియుసి నాయకులు హాజరయ్యారు .కార్మికులు ఎదుర్కొంటున్న దగ్గర సమస్యలపై చర్చించారు.అనంతరం పలు తీర్మానాలు చేశారు.గెలిసిన సంఘాల వైఫల్యం వల్ల సంవత్సరం మూడు నెలలైనా ఒక్క సమస్య పరిష్కారం కూడా కాలేదని,డిస్మిస్ లకు వేధింపులు మొదలయ్యాయని,జనరల్ షిఫ్ట్ లో ఫ్రీ మాస్టర్ తీసుకుంటూ ఇంఫార్మర్ గా కొందరు నాయకులు వివరిస్తున్నారని,ఇతర సంఘాల కార్యకర్తలను వేధింపులకు గురి చేస్తూ బెదిరిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు.సమస్యల పరిష్కారం కోసం ఉద్యమం చేపట్టాలని,కొత్త బ్లాకులు సింగరేణి కే కేటాయించాలని,కొత్త బావులు ప్రారంభించాలని,పరుగు పందెం ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వాలని,ఇన్కమ్ టాక్స్ రియంబర్స్మెంట్,డిస్మిస్ అయిన కార్మికులకు భేషరతుగా ఉద్యోగాలు ఇవ్వాలని,మారుపేర్ల పై పెండింగ్ లో ఉన్న సమస్యలు పరిష్కారం చేయాలని,రెండు సంవత్సరాలకు తక్కువ సర్వీస్ కారణంగా అన్ఫిట్ చేసి అప్పటి యూనియన్లతో తప్పుడు ఒప్పందం చేసుకొని ఐదు లక్షలన్న నిబంధన తొలగించి ఉద్యోగం ఇవ్వాలని,లేకుంటే రూ.25 లక్షలు ఇవ్వాలని,సర్ఫేస్ ఖాళీలను భర్తీ చేయాలని,సీనియార్టీ ప్రకారంగా సీనియర్ కార్మికులకు అవకాశం ఇవ్వాలని,డిప్యూటేషన్ల దందా బంద్ చెయ్యాలని తదితర సమస్యలపై గోలేటి నుండి సత్తుపల్లి వరకు బాయి బాట పట్టాలని,ఈ నెల 25న సి అండ్ ఎండికి డిమాండ్ నోటీసు ఇవ్వాలని,సమస్య పరిష్కారం కాకపోతే సమ్మె నోటీస్ ఇవ్వాలని,రీజన్ వైజ్ గా బహిరంగ సభలు పెట్టి కార్మికులకు వివరించాలని తదితర తీర్మానాలు చేశారు.

## మృతుడి కుటుంబానికి 51వేలు అందజేసిన మిత్రబృందం...



గతంలోని వైద్య ఖర్చులకోసం 50వేలు అందజేత..

**చిగురుమామిడి ఫిబ్రవరి 16(ప్రజా జ్యోతి) :** :కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన దుడ్డెల శ్రీనివాస్ కుటుంబాన్నీ అతని మిత్రబృందం మిలీనియం ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు పరామర్శించి,వారి అసోసియేషన్ తరపున 51వేల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు ఆదివారం అందజేశారు. అంతకుముందు అతని వైద్యఖర్చుల నిమిత్తం 50వేలు అందజేసినట్లు పేర్కొన్నారు. స్నేహితుని కుటుంబానికి ఒక్క లక్ష ఒక్క వెయ్యి రూపాయల ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబానికి అండగా నిలిచారు.ఈ కార్యక్రమంలో మిలీనియం ప్రెసిడెంట్ తిప్పారపు సురేష్ , జనరల్ సెక్రటరీ చిప్ప తిరుపతి, ఉపాధ్యక్షుడు పరుపాటి మహిపాల్ రెడ్డి, కోశాధికారి లంకసిరి శ్రీనివాస్ , జాయింట్ సెక్రటరీ అప్పాల రమేష్ ఇంకా సభ్యులు పరకాల రమేష్ , దుడ్డెల రాజు , కోరండ్ల సంపత్ రెడ్డి , బండారి రవికుమార్, కొత్తపల్లి సునీల్ , నూకల వెంకన్న,బాషబత్తిని శ్రీనివాస్ , కట్టుకోజ్వల ప్రశాంత్ చారీ , గోపగోని గంగాధర్ మరియు రజకసంఘం అధ్యక్షుడు దుడ్డెల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలపై జర్నలిస్ట్ రఘునాథ్ రెడ్డి గురి..


ఇందుర్తి రెవెన్యూ గ్రామాలే టార్గెట్...

లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు..

సమస్యలపై ఎప్పటికప్పుడు తన కలం ద్వారా పరిష్కారానికి కృషి...

యువతను,గ్రామస్తులను ఆకట్టుకునే విధంగా కార్యక్రమాలు..





**చిగురుమామిడి ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి) :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా ప్రతినిధి పీఠంపై లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,సీనియర్ జర్నలిస్ట్ గాదె రఘునాథ్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తుంది.రఘునాథ్ రెడ్డి ఇప్పటికే పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మధ్యలో దూసుకెళ్తున్నారు.గత 20సంవత్సరాలుగా ప్రజా సమస్యలపై,అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యంపై తనదైన శైలిలో తన కలంతో రాస్తూ అధికారులను కదిలించే జర్నలిస్ట్ గా హుస్నాబాద్ నియోజకవర్గంలో మంచి పేరును సంపాదించుకున్నారు.జర్నలిస్ట్ గా పనిచేస్తూన్న రఘునాథరెడ్డి ప్రజా ప్రతినిధిగా ప్రజలకు సేవలు అందించేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తుంది.ఇందుర్తి రెవిన్యూ గ్రామ పరిధిలో మీసేవను నిర్వహిస్తున్న రఘునాథ్ రెడ్డి ప్రజాసేవ చేసేందుకు అవకాశం కోసం ఎదురుచూస్తున్నట్లు రఘునాథరెడ్డి సన్నిహితులు చెబుతున్నారు.అన్ని పార్టీల నాయకులతో సన్నిహితంగా ఉండే రఘునాథ్ రెడ్డి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏ పార్టీ నుండైనా పోటీ చేసే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ నుండి ఎంపీటీసీ,ఎంపీపీ,జడ్పిటిసితోపాటు ఇందుర్తిలో నూతనంగా ఏర్పాటు కాబోయే సింగిల్ విండో చైర్మన్ వరకు ఏ రిజర్వేషన్ అనుకూలంగా ఉంటే ఆ పదవి కోసం పోటీ చేసే విధంగా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తుంది. లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటుచేసి తనదైన శైలిలో యువతను ఏకం చేసి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించిన ఘనత రఘునాథరెడ్డికి ఉందంటున్నారు .ఇందుర్తి,ఓగులా పూర్,గాగిరెడ్డిపల్లి, గునుకులపల్లి గ్రామాల ప్రజలకు రఘునాథ్ రెడ్డి అంటే తెలియని వారు ఉండరు. మీసేవ నిర్వహిస్తూ అటు జర్నలిస్టుగా,ఇటు సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తూ అందరితో కలివిడిగా ఉంటారు. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన రఘునాథ్ రెడ్డి తమకు అనుకూలంగా ఏ రిజర్వేషన్ వచ్చిన పోటీ చేస్తామని స్పష్టం చేస్తున్నట్లు తెలుస్తుంది.ప్రజా ప్రతినిధిగా గ్రామాల అభివృద్ధితో పాటు పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి సేవ చేయాలనే మహోన్నత లక్ష్యంతోనే ప్రజాసేవలోకి రావాలని రఘునాథరెడ్డి యోచిస్తున్నట్లు తెలుస్తుంది.

## ప్రెస్ క్లబ్ మండల ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ రఫీ



**కొడిమ్యాల,ఫిబ్రవరి 16,(ప్రజాజ్యోతి):** టీయూడబ్ల్యూజే హెచ్ 143 కొడిమ్యాల మండల ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ రఫీ ఎన్నికయ్యారు.జిల్లా కమిటీ ఆదేశాల మేరకు మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బూర్ల రమేష్,గౌరవ అధ్యక్షుడు పైడిపల్లి సతీష్ రావు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన జిల్లా ప్రధాన కార్యదర్శి అడ్లగట్ట గంగాధర్,మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీని మండల ప్రెస్ క్లబ్ సభ్యులు శాలువతో సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనియన్ బలోపేతానికి,జర్నలిస్టుల హక్కుల సాధనకు కృషి చేస్తామని తెలిపారు. ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు బర్ల నరేష్,కోశాధికారి కల్లెపెల్లి రమేష్, సభ్యులు గుండు శేఖర్,కొల్లూరి రవీందర్,చొక్కాల మహిపాల్,దీకొండ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## అట్టహాసంగా సన్రైజ్ ఆసుపత్రి నూతన భవనం ప్రారంభం

అత్యాధునిక పరికరాలతో 150పడకల సామర్థ్యం

ఉత్తర తెలంగాణలో మొట్టమొదటి ఆధునిక వైద్యశాల



**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 16, (ప్రజాజ్యోతి) :** కరీంనగర్ నగరంలో సన్రైజ్ ప్రైవేట్ ఆసుపత్రి నూతన భవనాన్ని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి నంజయ్ కుమార్, మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, సన్రైజ్ ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ సురేష్, ఆసుపత్రి యజమాన్యంతో కలిసి ఆదివారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్న బండి నంజయ్కుమార్ మాట్లాడుతూ ఆధునిక పరికరాలతో ప్రజల ఆరోగ్యాన్ని మెరుగు పర్చడం సులభతరం %×% అవుతుందని, ప్రైవేట్ వైద్యశాలలో పేద ప్రజలకు కూడా వైద్యం అందుబాటులో ఉంచాలన్నారు. 10మంది యువ డాక్టర్స్ కలిసి కరీంనగర్లో అత్యాధునిక వైద్యశాలగా సన్రైజ్ ఆసుపత్రిని ప్రారంభించడం సంతోషదాయకమన్నారు. చుట్టు పక్కల జిల్లాల నుండి కరీంనగర్ కేంద్రంగా ఎమర్జెన్సీ వైద్యానికి అందుబాటులో సన్రైజ్ ఆసుపత్రి ఉండడం శ్రేయస్కరమన్నారు. ఎమర్జెన్సీ వైద్యానికి హైదరాబాద్ లాంటి దూరపు పట్టణాలకు వెళ్లడం కంటే కరీంనగర్లోనే సమీప ప్రజలు ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవడానికి ఈ ఆసుపత్రి ఉపయోగపడుతుందన్నారు. ఎమర్జెన్సీ వైద్యాన్ని అందించి ప్రత్యేకతతో ప్రజల ప్రాణాలను కాపాడడానికి యువ వైద్యులు కృషి చేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఇది కరీంనగర్ ప్రజలకు సమీ జిల్లాలైనా ఆదిలాబాద్, మంచిర్యాల, జగిత్యాల, సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాల ప్రజలకు ఎంతో ఉపయోగకరమన్నారు. ఈ ఆసుపత్రిని ప్రారంభిస్తున్న వైద్యులకు, యాజమాన్యానికి కేంద్రమంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ సురేష్మాట్లాడుతూ వైద్యానికి అందుబాటులో సన్రైజ్ ఆసుపత్రి ఉండడం శ్రేయస్కరమన్నారు. ఎమర్జెన్సీ వైద్యానికి హైదరాబాద్ లాంటి దూరపు కు వెళ్లడం కంటే కరీంనగర్లోనే సమీప ప్రజలు ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవడానికి ఈ ఆసుపత్రి ఉపయోగపడుతుందన్నారు.ఎమర్జెన్సీ వైద్యాన్ని అందించి ప్రత్యేకతతో ప్రజల ప్రాణాలను కాపాడడానికి యువ వైద్యులు కృషి చేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఇది కరీంనగర్ ప్రజలకు సమీప జిల్లాలైనా ఆదిలాబాద్, మంచిర్యాల, జగిత్యాల, సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాల ప్రజలకు ఎంతో ఉపయోగకరమన్నారు.ఆసుపత్రిని ప్రారంభిస్తున్న వైద్యులకు, యాజమాన్యానికి కేంద్రమంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ ష్ మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం సన్రైజ్ హాస్పిటల్స్ ప్రతిష్టాత్మకంగా ముందుకు సాగుతుందని, అద్వితీయ సేవలకు కేరాఫ్ గా నిలిస్తుందన్నారు. ప్రజా ఆరోగ్య సేవలకు కొత్త ఒరవడి సృష్టించి అత్యాధునిక సౌకర్యాలతో ప్రపంచ స్థాయి ఆరోగ్య రక్షణను అందించేందుకు కరీంనగర్ కేంద్రంగా వైద్యశాలను ప్రారంభించినట్లు తెలిపారు. ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందించడమే క్ష్యమన్నారు. కరీంనగర్ పట్టణంలో ఆదర్శనగర్ బోర్డు వద్ద నూతనంగా నిర్మించిన ఈ ఆసుపత్రిని 150పడకలతో వైద్యసేవలు అందించడానికి 1గంటలు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మన్కుమార్, కరీంనగర్ ఎమ్మెల్యే రంగుల కమలాకర్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు హాజరైనందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జె సురేష్, ఎన్ ప్రవీన్సింగ్, డాక్టర్ కొండపాక కిరణ్, డాక్టర్ వెంకట్రెడ్డి, డాక్టర్ దామోదర్, డాక్టర్ కృష్ణచైతన్య, డాక్టర్ వంశీధర్, డాక్టర్ రాము, డాక్టర్ శ్రావణ్, డాక్టర్ భువనేశ్వర్రావు, డాక్టర్ బీటి కార్తీక్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# పదవీ కాలం పెంపుతో మంత్రి తుమ్మలను కలిసి సొసైటీ చైర్మన్లు

## మండల సొసైటీ చైర్మన్ లు మంత్రి తుమ్మలకు శాలువాలతో ఘన సన్మానం



**కల్లూరు ఫిబ్రవరి 16(ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సొసైటీ చైర్మన్ ల పదవీ కాలం 6 నెలల వరకు పొడిగించారని,వాస్తవానికి చైర్మన్ ల పదవీ కాలం నేటితో ముగియనున్న సందర్భంలో తెలంగాణ రాష్ట్ర సర్కార్ మరలా తిరిగి చైర్మన్ లకు ఆరు నెలలపాటు పగ్గాలు అప్పగించినట్లు మంత్రి తుమ్మల తన స్వగ్రామం గండుగులపల్లిలో తెలిపారు.ఈ శుభ సందర్భంలో కల్లూరు,తల్లాడ మండలాల సొసైటీ చైర్మన్లు మంత్రి స్వగ్రామానికి ఆదివారం వెళ్లి మంత్రి తుమ్మలకు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు.తెలంగాణ రాష్ట్ర సర్కారుకు మంత్రి తుమ్మలకు మండలాల చైర్మన్లు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల సొసైటీ చైర్మన్లు పాలెపు రామారావు,బోబోలు లక్ష్మణరావు,నర్వనేని పెద్ద అంజయ్య,చావా వెంకటేశ్వరరావు, దిరిశాల నరసింహారావు,తుమ్మల అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే





**ఇల్లందు, ఫిబ్రవరి 16, ప్రజాజ్యోతి:**ఇల్లందు పట్టణం, టేకులపల్లి మండలాలలో పలు కుటుంబాలను ఆదివారం ఎమ్మెల్యే కోరం కనకయ్య వారి స్వగృహాలకు వెళ్లి పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఘన్ శ్యామ్ కుటుంబాన్ని, హరిహర క్షేత్ర ఆలయ డైరెక్టర్ బొందిలి విజయ వదిన మృతి చెందడంతో వారి కుటుంబాలను పరామర్శించి, సానుభూతిని వ్యక్తం చేశారు. మున్సిపల్ పరిధిలోని 6వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకుడు గౌస్ మోకాలుకు శస్త్ర చికిత్స చేసుకొని ఇంటికి రావడంతో వారిని పరామర్శించి ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. ప్రముఖ వ్యాపారవేత్త జూగుల్ కిషోర్ ఖండేల్ వాల్ సోదరుడు దినదాయల్ ఖండేల్ వాల్ అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని పరామర్శించారు. అదేవిదంగా కూరగాయల వ్యాపారి వేత్త భాస్కర్ కుమారుడు ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. టేకులపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకుడు వసంత్ మేనత్త ఆవునూరి ఈశ్వరమ్మ చనిపోవడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు బోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాసరావు, పింగళి నరే ష్, సిహెచ్. శంకర్, కనతాల వసంత్ కుమార్, పెండ్యాల రాజు పాల్గొన్నారు.

# వీరభద్ర స్వామి మహోత్సవ పోస్టర్ ఆవిష్కరించిన - కోరం సురేంధర్



**టేకులపల్లి,ఫిబ్రవరి 16,ప్రజాజ్యోతి :** మండలంలోని కొండంగల బోడు గ్రామంలో మహాశివరాత్రికి నిర్వహించే వీరభద్ర స్వామి మహోత్సవం పోస్టర్ను జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లచ్చు, దాస్రు, వీరన్న, శంకర్, బాలాజీ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో కారు డ్రైవర్ బీభత్సం



-రోడ్డు వెంట ఉన్న దుకాణాలోకి దూసుకెళ్లిన కారు
-బాలుడికి తీవ్ర గాయాలు
-డ్రైవర్ తో సహా ఇద్దరు పరారి

**ఇల్లందు,, ఫిబ్రవరి 16, ప్రజాజ్యోతి:** ఫుల్ గా మద్యం సేవించి మితిమిరిన వేగంతో కారు నడుపుతూ రోడ్డు వెంట ఉన్న దుకాణాలకు దూసుకెళ్లి విధ్వంసం సృష్టించిన సంఘటన ఆదివారం మండలంలోని ఒడ్డుగూడె పంచాయతీ పరిధిలో చోటుచేసుకుంది. క్షణాల్లో జరిగిన ఈ సంఘటన చూసి స్థానికులు తీవ్ర భయాందోళనకు కళ్ళు మూసుకొని తెరిచేలోగా విధ్వంసం జరగడంతో ఒకసారి ఉలిక్కిపడ్డారు. సంఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబాద్ నుంచి ఇల్లందు వైపుకు వస్తున్న కారు నెహ్రూ నగర్ సమీపంలోని ఒడ్డుగూడెం పంచాయతీ రోడ్డు వెంట గల శ్రీ వైష్ణవి చికెన్ సెంటర్ కిరాణా దుకాణంతో పాటు మరో రెండు డబ్బా కిరాణా దుకాణాల పైకి దూసుకెళ్లిందన్నారు. ఈ సమయంలో ద్విచక్ర వాహనంపై సైతం దూసుకెళ్లడంతో ద్విచక్ర వాహనం సైతం ధ్వంసం అయిందని తెలిపారు. అదే సమయంలో వస్తువులు కొనుగోలు చేసుకునేందుకు దుకాణానికి వచ్చిన బుర్సు రుత్విక్ పైకి దూసుకొని వెళ్లడంతో తీవ్ర గాయాలై కాలు విరిగిందని తెలిపారు. తీవ్ర మద్యం మత్తులో ఉన్న డ్రైవర్ తో పాటు మరో ఇద్దరు యువకులు హుటాహుటిన కారు దిగి వాహనాన్ని అక్కడే వదిలేసి పారిపోయారని పేర్కొన్నారు. గాయపడిన బాలుడిని వైద్యశాలకు తరలించి, కారు నెంబర్ తో సదరు కారులో ప్రయాణించిన డ్రైవర్ తో పాటు మరో ఇద్దరు యువకులపై పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు.

# కోలా సైదులు అనుమానాస్పదంగా దుర్మరణం

## తన భర్త అనుమానస్పద మరణం పై ఫిర్యాదు చేసిన కోలా ఉష ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న తిరుమలాయ పాలెం ఎస్సై కూచిపూడి జగదీష్



**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 16, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండలం దమ్మాయిగూడెం గ్రామం మేడిద పల్లి మధ్యలో ఉన్న కాల్వ కట్ట వద్ద అనుమానస్పదంగా మృతిచెందిన సంఘటన ఆదివారం వెలుగు చూసింది. కోలా సైదులు భార్య కోలా ఉష తెలిపిన వివరాల ప్రకారం తన భర్త కోలా సైదులు తండ్రి నర్సయ్య, పాతర్ల పాడు గ్రామం. తన భర్త బ్యాండ్ మేళ్ళం వాయిస్తూ మా కుటుంబాన్ని పోషించేవాడని 14 వ తారీఖున బ్యాండు మేళ్ళం వాయించడానికి ఇంట్లో నుండి వెళ్ళాడని, 15వ తారీఖున ఉదయం తనతో ఫోన్లో మాట్లాడాడని, సాయంత్రం నేను తిరిగి ఫోన్ చేయగా ఫోన్ స్విచ్ ఆఫ్ అయినదని తెలిపింది. ఈరోజు ఉదయం 10 గంటల సమయంలో ఏలువారి గూడెం నుండి మేడిద పల్లి మధ్యలో ఉన్న ఎస్సారెస్పీ కాలువపై తన భర్త చనిపోయి ఉన్నాడని తెలియగా నేను నా కుటుంబ సభ్యులతో అక్కడికి వెళ్లి చూడగా నా భర్త చనిపోయి ఉన్నాడు. నా భర్త అనుమానస్పద మరణం పై అనుమానం ఉన్నందున మరణానికి గల కారణం తెలియజేస్తూ నాకు న్యాయం చేయగలరని ఫిర్యాదు చేయనైనది. ఇట్టి ఫిర్యాదుపై తిరుమలయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ కేసు నమోదు చేసి పోస్టు మార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు ప్రారంభించామని తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ తెలియజేశారు.

# పలు కుటుంబాలకు మట్టా,మధుబాబు నివాళులు.




**సత్తుపల్లి ఫిబ్రవరి16 ప్రజా జ్యోతి.:** మండల పరిధిలోని గంగారం గ్రామంలో రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, గంగారం గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) వారి తనయుడు దాసరి మధుమోహన్ రెడ్డి గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బత్తుల నాగేశ్వరరావు అనారోగ్యంతో మరణించగా, మాజీ సర్పంచ్, రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాచమల్ల కృష్ణమూర్తి కొద్ది రోజుల క్రితం మరణించగా, అదేవిధంగా తూర్పు బజారులో గల నాగం వెంకటేశ్వర్లు కొద్దిరోజుల క్రితం మృతి చెందగా, ప్రకాష్ నగర్ కాలనీకి చెందిన నడ్డి పున్నమ్మ మృతిచెందగా వారి కుటుంబాలను పరామర్శించి, వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతి కి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు. అదేవిధంగా గట్టు బజార్లో ఊకే సత్యనారాయణ నాగలక్ష్మి దంపతుల కుమార్తె లిల్లీ గ్రేసి ఓణీల ఫంక్షన్ హాజరైచిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లోకోలగట్ల చెన్నకేశవరావు, కావేటి అప్పారావు, బండారు మారేష్, జల్లిపల్లి వాసుదేవరావు, బండారు జగదీష్, ఎస్ కె సుభాని, కోటమర్తి జవహర్లాల్, వలపర్తి మోహనరావు, కొండపల్లి మహేష్, బెజవాడ మనోజ్, తగరం పోలయ్య, సత్యం, బండారు చిన్నమారిష్ , రాచమల్ల నాగేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ పాఠశాలలో ఘనంగా గోపాల్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**పాల్వంచ, ఫిబ్రవరి 16(ప్రజా జ్యోతి ):** పాల్వంచ నారాయణ పాఠశాలలో ఆదివారం నారాయణ పాఠశాలల తెలంగాణ జి.ఎం ఏ. గోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు,ఈ రోజు పాఠశాలలో ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు కలసి కేక్ కట్ చేశారు,ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు పూరేటి నరసింహరావు మాట్లాడుతూ మా అందరికి ఆదర్శంగా ఉంటూ, మార్గదర్శిగా ముందుకు నడిపిస్తున్న జి.ఎం గోపాల్ రెడ్డి పుట్టినరోజు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు,నారాయణ విద్యాసంస్థల ఖమ్మం జోన్ ఏ.జి.ఎం రాంకీ ఆధ్వర్యంలో మానవ సేవే మాధవ సేవగా రోగులు,వృద్దులు పిల్లలకు ఈ రోజు పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పళ్ళు,బ్రేడ్ పంపిణి చేశామని,కొత్తగూడెం సత్య సాయి అనాధ మరియు వృద్ధాశ్రమంలో వారికి వృద్దులు, అనాధ పిల్లకు భోజనాలు ఏర్పాటుచేసి బ్రెడ్డు,పళ్ళు పంపిణి చేశామని తెలిపారు,ఈ సందర్భంగా ఎజిఎం రాంకీ మాట్లాడుతూ మా అందరి ఆత్మబంధువు,అజాత శత్రువు, విద్యార్థుల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తున్న జి.ఎం గోపాల్ రెడ్డి మరెన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని, భగవంతుడు ఆయనకు మంచి ఆరోగ్యం,నిండు నూరేళ్లు దీర్ఘాయుస్సు కోసం ప్రార్దిస్తున్నామని తెలిపారు,ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పూరేటి నరసింహారావు,ఈ చాంప్స్ వైస్ ప్రిన్సిపాల్ రుచిత 10వ తరగతి ఇంచార్జి మల్లేష్, అనూష, రహీమా, కళ్యాణి, శైలజ,శ్రీలత,ఉషా,అఫ్రీన్, నాగరాణి,నిఖిల,కావ్య,దుర్గ తదితరులు పాల్గొన్నారు.





# నేడు వేమన శతక పద్య గళార్చన.

## వేదిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల



**సత్తుపల్లి ఫిబ్రవరి16 ప్రజా జ్యోతి. :** అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులతో వేమన శతక పద్య గళార్చన సోమవారంషుమారు 200 మంది విద్యార్థులు వేమన శతకం లోని 100పద్యాలను అందరూ కలసి, ఒకే సారి ఏక గళంతో చూడకుండా పఠించడం ఈ కార్యక్రమ ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు విశ్రాంతి ఉపాధ్యాయులు మధుసూదన్ రాజు, రామకృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. సోమవారం, ఉదయం 10:00 గంట లకు ఈ కార్యక్రమం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ ఎన్.గోపి .ప్రిన్సిపాల్,జేవిఆర్.డిగ్రీ కళాశాల, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి,డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆషా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు,ప్రత్యేక అతిధియన్ రాజేశ్వరరావు మండల విద్యాధికారి హాజరవుతున్నారు . కనుక ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# మెర్క్యూరీ రెస్టారెంట్ ను ప్రారంభించిన డాక్టర్ మట్టా.



**సత్తుపల్లి ఫిబ్రవరి16 ప్రజా జ్యోతి. :** పట్టణంలో ని సిద్దారం రోడ్ లో గల రాజీవ్ కాలనీవాసి పొదిలి నరేష్ నూతన రెస్టారెంట్ ను ఏర్పాటు చేసుకున్నాను. ఈ రెస్టారెంట్ ను రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రెస్టారెంట్ మొత్తం కలియతిరికి అతనిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాల పైన ఆధారపడకుండా,ఎవరి నైపుణ్యానికి తగ్గట్టు వారు బిజినెస్ లోను,ఇంకేదైనా ఇతర రంగాలలో అభివృద్ధి చెందాలని, వారి యొక్క తెలివితేటలు వ్యాపార అభివృద్ధికి ఉపయోగించుకొని, వినియోగదారులకు క్వాలిటీ ఆహారం అందించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,మట్టా చెన్నారావు, కమల్ పాషా, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి,కొప్పుల నరేందర్ రెడ్డి, ఆంగోత్ రామారావు,కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# గిరిజన గురుకుల విద్యాలయాల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరానికి ప్రశాంతంగా ముగిసిన ప్రవేశ పరీక్ష:





**రఘునాథ పాలెం :** రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహింపబడుతున్న గిరిజన గురుకుల విద్యాలయాలలో నీట్ జేఈఈ శిక్షణ కొరకు కేటాయించిన కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్ లలో 2025-2026 విద్యా సంవత్సరానికి మొదటి సంవత్సరంలో ఎంపీసీ బైపీసీ కోర్సులలో ప్రవేశానికి స్క్రీనింగ్ పరీక్ష ఆదివారం గిరిజన గురుకుల ప్రతిభా పాఠశాలలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రశాంతంగా జరిగింది. సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకున్న విద్యార్థులకు తల్లిదండ్రులుకు తగిన ఏర్పాట్లు చేసారు, రఘునాథపాలెం సిఐ ఉస్మాన్ షరీఫ్ హాజరై బందోబస్తును, సెంటర్ ఏర్పాట్లను పరిశీలించారు. మొత్తం 430 మంది విద్యార్థిని,విద్యార్థులును కేటాయించగా 412 మంది హాజరయ్యారని 96% హాజరు నమోదైందని గిరిజన ప్రతిభా కళాశాల ప్రిన్సిపాల్ మల్లెల బాలస్వామి తెలిపారు. పరీక్షా కేంద్రానికి పరిశీలకుడుగా సింగరేణి గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ హరికృష్ణ హాజరయ్యారు. ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఇన్విజిలేటర్లుగా పాల్గొన్నారు.

# ప్రేమతో ఏది పెట్టినా పరమాన్నమే...!



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** జొన్న రొట్టె కొరివి పచ్చడి అంటే నాకు ఎంతో ఇష్టం ప్రేమతో ఏది పెట్టినా అది పరమాన్నమే మీ ఆతిధ్యం నాకు సంతోషాన్నిచ్చిందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. రఘునాథపాలెం మండలం పుటానితండాలో ఆదివారం జరిగిన మూడ్ బాలాజీ కుమార్తె వివాహా రిసెప్షన్ వేడుకకు హాజరైన ఆయన వారి ఆతిథ్యాన్ని స్వీకరించారు. జొన్నరొట్టెలు తింటూ కాసేపు అక్కడి నాయకులతో సరదాగా ముచ్చటించారు.



## మరో ఓటీటీకి మోస్ట్ వయొలెంట్ సినిమా

మాలీవుడ్ స్టార్ ఉన్ని ముకుందన్ హీరోగా నటించిన చిత్రం మార్కో మలయాళంలో విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించింది. కేవలం రూ. 30 కోట్ల బడ్జెట్ ఈ చిత్రాన్ని తెరకెక్కించగా.. కేవలం మలయాళంలోనే రూ. 100 కోట్లకు పైగా వసూళ్లను సాధించింది. అంతేకాకుండా తెలుగు, తమిళం, హిందీ భాషల్లో అంచనాలకు మించి వసూళ్లు రాబట్టింది. ప్రస్తుతం ఈ మూవీ ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోంది. సోనీ లివ్ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. తాజాగా ఈ మూవీ మరో ఓటీటీకి వచ్చేందుకు సిద్ధమైంది. ఈ నెల 21 నుంచి ఆహాలో స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని ఓటీటీ సంస్థ ఆహా వెల్లడించింది. ఈ మేరకు ట్విటర్ వేదికగా పోస్టర్‌ను షేర్ చేసింది. అయితే ఆహాలో కేవలం తెలుగులో మాత్రమే అందుబాటులో ఉండనుంది. అయితే ఓవర్‌సీస్ అభిమానులకు మాత్రం ఈనెల 18 నుంచే స్ట్రీమింగ్ కానుంది. కాగా.. మార్కో చిత్రానికి హనీఫ్ అదేని దర్శకత్వం వహించారు. ఈ సినిమాకు షరీఫ్ మహ్మద్ నిర్మాతగా వ్యవహరించారు. రవి బస్రూరు సంగీతం సమకూర్చారు. యుక్తి తరేజా, కబీర్ దుహన్ సింగ్ ఇతర కీలక పాత్రలు పోషించారు. జార్జ్ (సిద్దిఖీ) గోల్డ్ బిజినెస్ చేస్తుంటాడు. ఈ వ్యాపారంలో తనకు మించినవాళ్లు ఉండరు. సిండికేట్ ఏర్పాటు చేసి.. దాని లీడర్‌గా ?వ్యవహరిస్తుంటారు. అతని తమ్ముడు విక్టర్(ఇషాన్ షౌకాత్) అంధుడు. కానీ చాలా టాలెంటెడ్. విక్టర్ స్నేహితుడు వసీమ్‌ను ఓ ముఠా చంపేస్తుంది. దానికి సాక్షి ఉన్నాడని విక్టర్‌ను కూడా ఆ ముఠా దారుణంగా హత్య చేస్తుంది. విదేశాలకు వెళ్లిన జార్జ్ మరో తమ్ముడు(జార్జ్ వాళ్ల నాన్న పెంచిన వ్యక్తి) మార్కో(ఉన్ని ముకుందన్)కు ఈ హత్య విషయం తెలిసి వెంటనే వచ్చేస్తాడు.



## వేసవిలో ధనుష్ 'ఇడ్లీ కొట్టు'

ధనుష్ హీరోగా నటిస్తూ, దర్శకత్వం వహిస్తున్న తమిళ చిత్రం 'ఇడ్లీ కడై' (ఇడ్లీ కొట్టు). ఈ మూవీలో నిత్యా మీనన్ హీరోయిన్‌గా నటిస్తుండగా, రాజ్ కిరణ్, అరుణ్ విజయ్, షాలినీ పాండే కీలక పాత్రలు పోషిస్తున్నారు. వండర్‌బార్ ఫిలిమ్స్, డాన్ పిక్చర్స్ బ్యానర్స్‌పై ధనుష్, ఆకాశ్ భాస్కరన్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. కాగా 'ఇడ్లీ కడై' తెలుగు విడుదల హక్కులను శ్రీ వేధాక్షర మూవీస్ అధినేత, నిర్మాత చింతపల్లి రామారావు సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా చింతపల్లి రామారావు మాట్లాడుతూ%-% "రాయన్' మూవీ తర్వాత ధనుష్ నటిస్తూ, దర్శకత్వం వహిస్తున్న 'ఇడ్లీ కడై'పై మంచి అంచనాలున్నాయి. ఇటీవల విడుదలైన ఈ చిత్రం ఫస్ట్ లుక్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. ధనుష్‌కి ఇది నటుడిగా యాభై రెండో చిత్రం, అలాగే ఆయన దర్శకత్వం వహిస్తున్న నాలుగో సినిమా. ఈ మూవీకి జీవీ ప్రకాశ్‌కుమార్ సంగీతం, కిరణ్ కౌశిక్ సినిమాటోగ్రఫీ ప్రత్యేక ఆకర్షణ. ఈ చిత్రాన్ని ఈ ఏడాది వేసవిలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం. విజయ్ సేతుపతి లీడ్ రోల్‌లో నటించిన 'విడుదల 2' చిత్రాన్ని ఇటీవల మా బ్యానర్‌లో తెలుగులో రిలీజ్ చేయగా మంచి స్పందన వచ్చింది" అని తెలిపారు.



## ఆ చీర ధరించే వరకూ నాకు ఒత్తిడే.. ఆ కథేంటంటే..

"ప్రేమమ్'లో 'మలార్' పాత్రతో ఒక్కసారిగా పాపులర్ అయింది సాయిపల్లవి 'మలర్' నుంచి 'సత్య' వరకూ ఏ పాత్ర చేసినా ప్రాణం పెట్టి నటించారు. అందం, అభినయంతో ప్రేక్షకుల్ని అలరించి లేడీ పవర్‌స్టార్‌గా గుర్తింపు పొందింది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె జాతీయ అవార్డు కోసం తాను ఎదురుచూస్తున్నానని చెప్పారు. అందుకు బలమైన కారణం ఉందన్నారు.ల "ఉత్తమ నటిగా నేషనల్ అవార్డు అందుకోవాలని నాకెంతో ఆశగా ఉంది. ఎందుకంటే, నాకు 21 ఏళ్ల వయసు ఉన్నప్పుడు మా మామ్మ ఓ చీర ఇచ్చింది. పెళ్లి చేసుకున్నప్పుడు దానిని కట్టుకోమని చెప్పింది. అప్పటికి నేను సినిమాల్లోకి రాలేదు. కాబట్టి పెళ్లి చేసుకున్నప్పుడు దానిని కట్టుకుందామనుకున్నా. ఆ తర్వాత మూడేళ్లకు సినిమాల్లోకి అడుగుపెట్టా. నా తొలి చిత్రం 'ప్రేమమ్' కోసం వర్క్ చేశా. పరిశ్రమలోకి వచ్చిన తొలినాళ్ళలో ఏదో ఒక రోజు తప్పకుండా ఒక ప్రతిష్ఠాత్మక అవార్డు అందుకుంటానని నమ్మాను. జాతీయ అవార్డు అంటే ఆ రోజుల్లో ఎంతో గొప్ప. కాబట్టి, దానిని అందుకున్న రోజు ఈ చీర కట్టుకుని అవార్డు ప్రదానోత్సవానికి హాజరు కావాలని నిర్ణయించుకున్నా. దానిని అందుకున్నా, అందుకోకపోయినా.. ఈ చీర ధరించే వరకూ నాపై ఒత్తిడి ఉంటూనే ఉంటుంది" అని సాయి పల్లవి చెప్పారు. 'గార్గి' చిత్రానికి గాను సాయిపల్లవికి జాతీయ అవార్డు వరిస్తుందని అభిమానులు ఎంతో ఆశపడ్డారు. కాకపోతే, చివరకు నిరాశ ఎదురైంది. ఆ ఏడాది నిత్యామేనన్‌ను నేషనల్ అవార్డు వరించింది. తాజాగా తండేల్ చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చింది సాయి పల్లవి. నాగచైతన్య హీరోగా నటించిన ఈ చిత్రానికి చందూ మొండేటి దర్శకత్వం వహించారు. ఇటీవల విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద విజయాన్ని అందుకుంది. అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాస్ దీనిని నిర్మించారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967